# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జూన్ 4, 2025 | సంపుటి - 20 | సంచిక 245 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## మిస్ వరల్డ్ పోటీలపై దుష్ప్రచారం



### హరీష్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్ : మిస్ వరల్డ్ పోటీలకు చాలా దేశాలతో పోటీపడి హైదరాబాద్ అవకాశం దక్కించుకుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దీనిపై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఈ పోటీలతో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, హస్తకళల గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జూపల్లి మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలపై మంత్రి స్పందించారు. 2లో

## అధికారంలో లేకుంటే ఆవిర్భావంలో పాల్గొనరా

**బిజెపి-బిఆర్ఎస్ కుట్ర రాజకీయాలపై జవాబివ్వండి**

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

హైదరాబాద్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పండగలా నిర్వహించినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జూన్ 2న భారాస మాత్రమే ఈ వేడుకలను నిర్వహించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గుర్తుంటుందా అని ప్రశ్నించారు. 2లో



## రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

2

హైదరాబాద్ : తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.



## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

**వారికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుంది**

**అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం**

**అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే**

**మంచి మార్పు దిశగా విద్యార్థులు కృషి చేయాలి**

**డాలస్ పర్యటనలో విద్యార్థులతో కెటిఆర్**

హైదరాబాద్ : అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు.

మిగతా 2లో

## కొత్త పరిశ్రమలు తీసుకొస్తాం

## యువతకు ఉపాధి కల్పిస్తాం

**అదే మా ప్రభుత్వ ధ్యేయం**

**ఏడాదిన్నరలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు**

**ఎమర్జింగ్ టెక్నాలజీస్ గ్లోబల్ హబ్‌గా తెలంగాణ**

**'ఎవర్జెంట్ టెక్నాలజీస్" గ్లోబల్ వాల్యూ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**




హైదరాబాద్ : రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ధ్యేయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నానక్ రామ్ గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో యూఎస్ కు చెందిన "ఎవర్జెంట్ టెక్నాలజీస్" గ్లోబల్ వాల్యూ సెంటర్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏడాదిన్నర వ్యవధిలో రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్ గా తెలంగాణ ను మార్చేందుకు ప్రభుత్వం తరపున తీసుకుం టున్న చర్యలను వివరించారు. ఏఐ రాజధానిగా హైదరాబాద్ ను మార్చాలనే సంకల్పంతోనే ఫ్యూచర్ సిటీలో ప్రత్యేకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతునామన్నారు. 2లో



## రైతులకు రక్షణగా భూభారతి చట్టం

**రైతులను దగా చేసిన ధరణి పోర్టల్**

**అత్యతం పారదర్శకంగా భూభారతి**

**కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి**

**రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ-సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలు రూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు.**

ఖమ్మం : ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిసు న్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు



రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. 2లో

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

**వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు**

**వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష**

హైదరాబాద్ : అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో 2లో





## ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్

**భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వెల్లడి**

**సర్వేయర్లను నియమించి భూముల సర్వే**

**గత పదేళ్లపాటురైతులు నాని ఇబ్బందులుపడ్డారు**

**ఎర్రుపాలెం రెవెన్యూ సదస్సులో మంత్రి తుమ్మల**

ఖమ్మం : మనుషులకు ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం సదస్సుకు మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల సదస్సులో మాట్లాడుతూ.. కంప్యూటర్ లో భూధార్ నంబర్ కొట్టగానే అన్ని వివరాలు వస్తాయని, లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల 2లో

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతం కాదు

**దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం**

**తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం**

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హైదరాబాద్ : గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించ బోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. 2లో

## మిస్ వరల్డ్ పోటీలపై దుష్ప్రచారం

భారాస చేసిన ప్రతి ఆరోపణపై బహిరంగ చర్చకు నేను సిద్ధం అని ప్రకటించారు. నిజాలు తెలుసుకోకుండా విమర్శలుచేయడం సరికాదన్నారు.. మిస్ వరల్డ్ పోటీల ఖర్చుపై హరీశ్‌రావు తప్పుడు ఆరోపణలు చేశారు. రూ.31కోట్ల ఖర్చులో 21 కోట్లు- స్పాన్సర్ల ద్వారానే వచ్చింది. మరో 12 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయి. రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. ఆ ఆరోపణలను ఆయన నిరూపిస్తారా? అని సవాల్ విసురుతున్నా. మిస్ వరల్డ్ కంటె-స్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది అబద్ధం. 30 తులాలు కాదు.. 3 గ్రాములు కూడా ఇవ్వలేదని జూపల్లి అన్నారు.

## అధికారంలో లేకుంటే ఆవిర్భావంలో పాల్గొనరా

హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జూన్ 2న కేసీఆర్ బయటికి రాలేదు. కనీసం అమరవీరులకు నివాళులర్పించలేదు. కేటీఆర్ అమెరికాకు వెళ్లారు.. ఆయనా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనలేదు. అధికారం లేకపోతే ఈ వేడుకల్లో పాల్గొనరా,అధికారం ఇవ్వకుంటే ప్రజల్లోకి వచ్చేది లేదని భారాస నేతలు ఒక సంకేతం ఇచ్చారు. రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది. గతంలో భారాస ప్రభుత్వం రుణమాఫీని సక్రమంగా ఎప్పుడూ పూర్తి చేయలేదని ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందని ఎమ్మెల్సీ కవిత లేఖలో పేర్కొందని ఆది శ్రీనివాస్ తెలిపారు. పొత్తు పెట్టుకోకుండా ఉండటానికి బీఆర్ఎస్ ఉండాలి కదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కేడర్‌ను మభ్య పెట్టేందుకే మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలిసి కాంగ్రెస్‌ని దొంగదెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. కవిత చెప్పిన దెయ్యాలు ఎవరో హరీష్‌రావు సమాధానం చెప్పాలని అన్నారు. పార్టీ ఇంటర్నల్ విషయాలు బయటకి చెప్పిన కవితపై చర్యలు తీసుకుంటారా అని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్‌కి అధికారం లేకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కూడా చేయరా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకపోతే వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీ-వల కోడెలు మృతిచెందాయి. ఈ సంఘటన తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. భక్తులు ఇచ్చిన కోడెలు మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ సంఘటనపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కోడెలు మృతిచెందిన సంఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. రాజన్న ఆలయంలో కోడెల మృతిపై సమీక్ష చేశామని ఆది శ్రీనివాస్ తెలిపారు. వర్షాకాలం వ్యాధుల వల్ల కోడెలు చనిపోవడం బాధాకరమని తెలిపారు. కొందరు భక్తులు పాలు కూడా మరువని కోడెలను తీసుకువస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. పాత ఆలయం, పాత మండపాలు యధావిధిగా ఉంటాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్



పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని, రెవెన్యూ అధికారులు గ్రామాల్లోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. భూమి సమస్యలకు పరిష్కారాలు లభించక పదేళ్లపాటు రైతులు ఇబ్బంది పడ్డారని తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రైతుబంధు రూ. 7600 కోట్లు- చెల్లించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ ఇచ్చే స్థితిలో కూడా లేని పరిస్థితి నుంచి, ఇప్పుడు రైతులకు అన్ని వనరులు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని, అధికారులను అక్కడికే వెళ్లొద్దని ఆదేశించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నష్టపోయిన రైతులకు నేరుగా పరిహారాలు అందించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రికీకరణ, పంటల భీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్రం 2,500 కోట్లు- ఆపేయడాన్ని విమర్శించారు. గతంలో రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలుగా 2014లో ప్రకటించి 2018లో సగం మందికే చెల్లించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం రూ. 40,683 కోట్ల వ్యయం చేసి, మద్దతు ధరలు కల్పించిందన్నారు. సన్న రకాలకు ఎకరాకు రూ. 500 బోనస్ ప్రకటించి, పీడీఎస్ ద్వారా పంపిణీ ద్వారా పేద రైతులకు మేలు చేసినట్లు వివరించారు. కందులు, సోయాబీన్, జొన్న వంటి పంటల దిగుబడుల పరిమితిని పెంచి ప్రభుత్వమే కొనుగోలు చేసిందని తెలిపారు. రైతు భీమా కొనసాగిస్తూ, 2023 కంటే ఎక్కువ మంది రైతులను భీమా పరిధిలోకి తీసుకురాగలిగామని చెప్పారు. రైతుల ప్రీమియంలను కూడా ప్రభుత్వం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మట్టి పరీక్షలు, శిక్షణ కార్యక్రమాలు, డ్రిప్ పరికరాల పంపిణీ వంటి అన్ని పథకాలు పునరుద్ధరించామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి రైతు పేరుతో విషప్రచారం చేస్తున్నారని, ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. గత పదేళ్లలో రైతు సంక్షేమానికి తిలోదకాలు ఇచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వాన్ని నిందించడం సిగ్గుచేటన్నారు. ఇది పవిత్ర మైన కార్యక్రమమని, ఇది శుభసూచకమని, ఇదొక విప్లవాత్మకమైన కార్యక్రమమని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే భూ భారతిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. దొంగ పాస్ బుక్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని, చెరువులు రహదారులు డొంకలు అన్నీ ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు భూ భారతి తెచ్చామని మంత్రి చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దేశ చరిత్రలో నిలచిపోతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చారని, తమకు రాజకీయం, అధికారం శాశ్వతం కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే తమకు ముఖ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతాంగానికి రూ. 36 వేల కోట్లు వారి అకౌంట్లలో వేశామన్నారు. అనవసరమైన ఖర్చులు తగ్గించి క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనేది తమ అందరి కోరిక అని, నిక్కచ్చిగా నిర్భీతిగా ధైర్యంగా పాలన చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రహదారుల నిర్మాణం, విశాలమైన రహదారుల నిర్మాణంతో అభివృద్ధి సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. దేశచరిత్రలో భూ భారతి చట్టం నిలవబోతోందని, భారత దేశంలో అత్యధిక పంట పండించింది తెలంగాణ రైతాంగమని, దేశానికి అన్నం పెట్టేది రైతాంగమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హాయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి



అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువుకోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశంలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ-ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

### పలు కీలక అంశలపై చర్చించే అవకాశం

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కొత్త పరిశ్రమలు తీసుకొస్తాం

ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో తెలంగాణ యువతను నిపుణులుగా తీర్చి దిద్దేందుకు పాఠశాల స్థాయి నుంచే శిక్షణ ఇచ్చేలా నిపుణుల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఏటా రాష్ట్రంలో 2 లక్షల మంది ఇంజినీరింగ్ పట్టా తీసుకుంటున్నారని, కానీ... వీరిలో చాలా మందికి పరిశ్రమలకు అవసరమైన కనీస నైపుణ్యాలు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య ఏ అంతరాన్ని తగ్గించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ కు చేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. ఆవిష్కరణలకు హబ్ గా తెలంగాణను మార్చేందుకు కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. హైదరాబాద్ లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)ను గ్లోబల్ వాల్యూ యాడెడ్ సెంటర్లుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ఏఐ పవర్డ్ సబ్ స్క్రైబర్ మేనేజ్మెంట్ అండ్ మానిటైజేషన్ ప్లాట్ ఫాం "ఎవర్జెంట్ టెక్నాలజీస్" గ్లోబల్ వాల్యూ సెంటర్ ద్వారా ప్రస్తుతం 600 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య వేయి మందికి చేరుతుందన్నారు. హైదరాబాద్ లో కార్యాలయాన్ని ప్రారంభించిన "ఎవర్జెంట్ టెక్నాలజీస్" యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి భవానీ శ్రీ, ఐటీ సలహాదారు సాయి కృష్ణ, ఎవర్జెంట్ టెక్నాలజీస్ ఫౌండర్, సీఈవో విజయ్ సజ్జ తదితరులు పాల్గొన్నారు.

## రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాలి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.


## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతం కాదు

అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

### ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్

### రాహుల్ గాంధీ విమర్శలు



భోపాల్ : ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

# చేతులెత్తేశారా.. చేతులు కలిపారా



- ప్రభుత్వ స్థలంలో వే బ్రిడ్జి నిర్మాణం
- నిభందనలకు పాతర
- పట్టించుకోని అధికారులు

**మంగపేట, జూన్3 (నినాదం న్యూస్) :** మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిభందనలకు విరుద్ధంగా వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ స్థలంలో రోడ్డు ప్రక్కనే కనీసం రోడ్డు మార్జిన్ కూడా వదిలిపెట్టకుండా ఏర్పాటు చేస్తున్న ఈ వే బ్రిడ్జిని తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ( టీజీఎండీసి ) ఏర్పాటు చేస్తుందని తెలుస్తుంది. అయితే ప్రభుత్వ స్థలంలో వే బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్న వారు వే బ్రిడ్జి నిర్మాణం కోసం మల్లూరు గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అంతే కాక వే బ్రిడ్జి నిర్మిస్తున్న ప్రదేశం ప్రభుత్వ స్థలం కాగా ఈ స్థలాన్ని తమకు ఎవరికి అప్పజెప్పలేదని రెవెన్యూ అధికా రులు చెబుతున్నారు. వే బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నవారు ప్రభుత్వ నిభందనలకు పాతర వేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

**అనుమతి పొందాలంటే..** ఏదైనా గ్రామ పంచాయతీ పరిధిలో ఇండ్లు కానీ, భవనాలు కానీ, ఏవైనా నిర్మాణాలు నిర్మించాలంటే గ్రామ పంచాయతీ అనుమతి తప్పని సరి. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధం. గ్రామ పంచాయతీ పరిధిలో ఇల్లు, భవనం, మరే ఇతర నిర్మాణాలు చేపట్టాలన్నా వాటిని నిర్మించాలనుకునే వారు ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేయాలి. దరఖాస్తుతో పాటు ఏ నిర్మాణం చేపడుతున్నా మో దానికి సంబంధించిన ప్రణాళికను కూడా సమర్పించాలి. తర్వాత గ్రామ పంచాయతీ అధికారులు సంబంధిత ప్రణాళికను పరిశీలించి, అవసరమైతే ప్రదేశాన్ని ( స్థలాన్ని ) పరిశీలిస్తారు. ప్రణాళిక, స్థలం నిభంధనలకు లోబడి ఉంటే అప్పుడు ఆమోదం పొందిన తర్వాత మాత్రమే గ్రామ పంచాయతీ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ( ఎన్ ఓ సి ) జారీ చేస్తారు. అనుమతి పొందిన తర్వాత మాత్రమే నిర్మాణాన్ని ప్రారంభించాలి. గ్రామ పంచాయతీ నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేయాలి. కానీ మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో వే బ్రిడ్జి నిర్మిస్తున్న వారు నిభందనలను గోదావరిలో కలిపి వే బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నా సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం విమర్శలు తావిస్తుంది. మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణం చేస్తున్న వే బ్రిడ్జి విషయంలో స్థానిక అధికారులు చేతులెత్తేశారా లేక చేతులు కలిపారా అనే అనుమానం వస్తుందని ప్రజలలో చర్చ జరుగుతుంది.

**అనుమతి ఇవ్వలేదు..**
**- ఎండి.అజ్జత్ పాషా (మల్లూరు పంచాయతీ కార్యదర్శి)**
మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో మామిడిగూడెం సమీపంలో నిర్మిస్తున్న వే బ్రిడ్జికి గ్రామ పంచాయతీ అను మతి ఇవ్వలేదు. కనీసం గ్రామ పంచాయతీకి దరఖాస్తు కూడా చేసుకోలేదు. గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా గ్రామ పంచాయతీకి నిలిపివేసే అధికారం ఉంది.

**స్థలం ఇవ్వలేదు**
**- బి. శ్రీనివాస్ (రెవెన్యూ ఇన్స్పెక్టర్)**
మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో మామిడిగూడెం సమీపంలో నిర్మిస్తున్న వే బ్రిడ్జికి రెవెన్యూ డిపార్ట్మెంట్ ఏమాత్రం స్థలం కేటాయించలేదు. ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకు వెళ్తా

**IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI**

O.S. NO. 313 OF 2025

Between:
Smt. Radhakrishna Umavathi and others ...Plaintiffs
AND
1). The Tahsildar, Keesara Mandal, Medchal-Malkajgiri District.
2). Whom so ever it may concern.
...Defendants

Whereas the plaintiffs herein have filed the above mentioned suit against the defendants, to declare the plaintiffs as legal heirs of Late Dakshina Murthy Vadivelu. The above mentioned sult i.e., O.S. No. 313 of 2025 is posted to 27-6-2025, for appearance of defendant No.2. If anybody is having any objection against the same may appear either in person or through their counsel with their defence-counter if any at 10.30 A.M on the above said date before the above mentioned Hon'ble court, falling which the suit will be heard and determined ex-parte.

**(BY THE ORDER OF THE COURT)**
V. Rajendran
ADVOCATE
H.No.30-1607/1, Surya Nagar Enclave, R.K.Puram. P.O., Secunderabad-56

**HINDUJA HOUSING FINANCE LIMITED**
కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600 015

**అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసులను జారీచేశారు. సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల పూర్తి బాకీని చెల్లించవలసిందిగా సదరు నోటీసులో పేర్కొన్నారు. సదరు మొత్తాన్ని చెల్లించడంలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనందున ఇందుమూలముగా రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునదేమనగా సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారు.

| | |
|---|---|
| 1 | **AP/HDB/HYDB/A000000055. 1. శ్రీ రాకేష్ ప్రసాద్ డి. 2. శ్రీ రంజిత్ డి.** ఇం.నెం.1-2-56/94, దోమలగూడ, దేవి ప్రసాద్ భాగ్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500029 / **డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 21.12.2024 & రూ.4,06,395/- / స్వాధీనం చేసుకున్న తేదీ: 29.05.2025** |
| | **ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, దోమలగూడ, జ్యోతినగర్ వద్దగల 41.80 చ.మీ.లకు సమానమైన 50 చ.గ.ల విస్తీర్ణం మున్సిపల్ నెం.1-2-56/94 గల ఇల్లు యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** 10' వెడల్పు రోడ్, **తూర్పు:** పొరుగువారి ఇం.నెం.1-2-56/93, **పడమర:** పొరుగువారి ఇం.నెం.1-2-56/95. |
| 2 | **AP/HDB/HYDB/A000000037 & AP/HDB/HYDB/A000000542. 1. శ్రీ శేఖర్ పి. 2. శ్రీమతి స్వాతి పి.** ఇం.నెం. 23-72/2/1, మధురానగర్, శంషాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-501218 / **డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 21.12.2024 & రూ.15,40,224/- / స్వాధీనం చేసుకున్న తేదీ: 28.05.2025** |
| | **ఆస్తి వివరణ:** రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, మధురానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం.లు 208 నుండి 213 లలో గ్రౌండ్ ఫ్లోర్‌పై 750 చ.అ.ల ఆర్‌సిసి మరియు 1వ అంతస్తుపై 880 చ.అ.ల ఆర్‌సిసి మరియు 2వ అంతస్తుపై పూర్తి ఆర్‌సిసి బిల్టప్ ఏరియా 880 చ.అ.ల బిల్టప్ ఏరియాతో 150 చ.గ.లు లేదా 125.52 చ.మీ.ల విస్తీర్ణం ప్లాట్ నెం.214పై ఇం.నెం.23-72/1 గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.215, **దక్షిణం:** ప్లాట్ నెం.213, **తూర్పు:** ప్లాట్ నెం.249, **పడమర:** 25' వెడల్పు రోడ్డు. |
| 3 | **AP-HDB-SCDB-A000000098. 1. శ్రీ అబ్దుల్ సత్తార్ మహమ్మద్ 2. శ్రీ అబ్దుల్ జబ్బార్ మహమ్మద్ 3. శ్రీమతి ఆఫ్రీన్ బేగం,** ఇం.నెం.11-3-266/1, మహమూద్‌గూడ, వారాసిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500061 / **డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 21.12.2024 & రూ.15,89,826/- / స్వాధీనం చేసుకున్న తేదీ: 29.05.2025** |
| | **ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ జిల్లా, సికింద్రాబాద్, మహమూద్‌గూడ వద్దగల సర్వే నెం.18లో 60 చ.గ.లు లేదా 50.16 చ.మీ.ల విస్తీర్ణం 300 చ.అ.ల బిల్టప్ ఏరియాతో పాటు పిటిఐఎన్ నెం.1181110323 (పాత ఇం.నెం.11-3-266/1) ప్రకారం మున్సిపల్ నెం.11-3-266/1/1 గల ఇల్లు యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నెం.11-3-266/2, **దక్షిణం:** ఇం.నెం.11-3-266/1 పోర్షన్, **తూర్పు:** 15' వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి ఇల్లు. |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.
సం/- అధీకృత అధికారి
తేది: 04.06.2025, ప్రదేశము : తెలంగాణ
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలు



**మల్లాపూర్, జూన్3 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో నివేదిత వృద్ధాశ్రమంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ రైసొద్దీన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నివేదిత వృద్ధాశ్రమ ఆశ్రమం లో కేక్ కట్ చేసిన కొరుట్ల కాంసెన్సీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రైసొద్దీన్ వారికి అరటి పండ్లు బిస్కెట్లు బ్రెడ్ ప్యాకెట్ లు అందజేశారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఓయూ జేఏసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ భాయ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీ బోయిని హన్మాండ్లు, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జావిది రాజారెడ్డి, రేగుంట జలంధర్ రెడ్డి పాల్గొన్నారు

## భూభారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన సదస్సు

- పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, జూన్ 3(నినాదం న్యూస్):** మండల పరిధిలోని రాచూరుపల్లి, నాచారం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన భూభారతి నూతన రెవిన్యూ చట్టం అవగాహన సదస్సులో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అమలులో ఉన్న ధరణి వ్యవస్థ వల్ల అనేకరకాల అన్యాయాలు భూ సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారు. భూముల రిజిస్ట్రేషన్లు హక్కుల నిర్ధారణ, రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకపోవడంతో రైతులు, భూస్వాములు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత భూభారతి అనే కొత్త పారదర్శకమైన ప్రజల మేలు కాంక్షించే చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఈ చట్టం పైలట్ ప్రాజెక్టులుగా కొన్ని మండలాల్లో విజయవంతంగా అమలై ప్రజల మద్దతు పొందిందన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3వ తేది నుంచి 20వ తేది వరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాలలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ సదస్సులలో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధివిధానాలు వివరించి, గత చట్టం వల్ల నష్టపోయిన వారు అన్యాయానికి గురైన వారు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో పంచాయతీ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులకు ఇవ్వాలని తెలియజేశారు. వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారని, దీనిలో భాగంగా రాచూరుపల్లి, నాచారం గ్రామపంచాయతీ కార్యాలయాలలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు హక్కు పత్రాలు పంపిణీ..**
ఈ క్రమంలోనే మల్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించి త్వరగా నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ వాణి, ఆర్ఐలు వీరస్వామి, భిక్షమయ్య, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, పిఏసీఎస్ చైర్మన్ ఎల్లిన రాఘువరావు, జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, శ్రీరాముల ప్రసాద్, సోయం మల్లికార్జునరావు, బుద్దే కోటేశ్వరరావు, రావు గంగాధరరావు, చీకటి శ్రీనివాసరావు, చిన్నశెట్టి యుగంధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**UNITY Small Finance Bank — Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతక్రజ్ (ఈ), ముంబయి - 400 098

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /9(1) క్రింద 30/15 రోజుల అమ్మకము గురించి ప్రజానీకము కొరకు నోటీసు**

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, సెంట్రం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌తో అమలు చేయబడిన బిజినెస్ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్ తేది: 26.10.2021 ప్రకారం దిగువ తెలిపిన రుణగ్రహీత యొక్క అస్సైనీ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ఉన్నారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకందారు బకాయిలను రాబట్టుకునేందుకు "ఆన్‌లైన్ ఇ-వేలం" ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి తెలియజేయుచున్నారు. దిగువ తెలిపిన ఇతర నిబంధనలతోపాటుగా ఈ ఆస్తి "ఎక్కడ ఎలావుందో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఎటువంటి రికోర్స్‌లేని" ప్రాతిపదికపై ఖచ్చితంగా విక్రయించబడును.

| రుణగ్రహీతల పేరు/ రుణం వివరములు | రిజర్వు ధర/బయానా/ వేలం తేది/ బయానా తేది |
|---|---|
| రుణగ్రహీతల పేరు: కృష్ణ డైరీ ఫార్మ్, గొలుసుల కృష్ణ యాదవ్ గొలుసుల బుచ్చమ్మ. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 11.12.2023 / రూ. 1385788.9/- | రిజర్వు ధర: రూ. 14,00,000/- బయానా: రూ. 1,40,000/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: శ్రీ గొలుసుల కృష్ణ యాదవ్‌కు చెందియుండి/ సొంతమై ఉండి ఇప్పుడు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, పూర్వపు రంగారెడ్డి జిల్లా ఇప్పుడు జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ & మండలం, పూర్వపు మల్కాజిగిరి మున్సిపాలిటీలో మల్కాజిగిరి యాదవ్‌నగర్ వద్ద గల 487.50 చ.గ.లు లేదా 407.55 చ.మీ.లలో 21.0 చ.గ.లు లేదా 17.55 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు సూపర్ బిల్టప్ ఏరియా 625.0 చ.అ.లు (అన్ని కామన్ ఏరియాలతో కలిపి) కలిగియుండి సర్వే నెం.713/1లో ప్లాట్ నెం.లు: 11/ఏ/1, 11/ఏ/2లో ఇం.నెం.13-64 & 13-65 గల ఆవరణలో మున్సిపల్ ఇం.నెం. 13-64/204 (పిటిఐఎన్ నెం.1170400605) గాయత్రీ నివాస్‌లోని మొదటి అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.204 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా డీడ్ ప్రకారం): ఉత్తరం: ఎఫ్.నెం.203, దక్షిణం: ఖాళీప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఎఫ్.నెం. 204. | |
| రుణగ్రహీతల పేరు: లక్ష్మీ మిల్క్ డైరీ ఫామ్, అజ్మీరా లక్ష్మీ, అజ్మీరా రాజేందర్. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 14.06.2024 / రూ. 2089589/- | రిజర్వు ధర: రూ. 32,96,000/- బయానా: రూ. 3,29,600/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట పరిధిలో వరంగల్ రూరల్ జిల్లాలోని దుగ్గొండి మండలం, రాజ్యు తండ గ్రామ పంచాయతీ వద్ద జిపిహెచ్ నెం. 2-42/1 ఆవరణములో 709.24 చ.గ.ల విస్తీర్ణములో 323.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ మరియు 294.84 చ.అ.లతో ఏసిసి రూఫ్ కలిగి ప్రస్తుతమున్న గృహము మరియు ఖాళీ ప్రదేశము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: జి.పి. రోడ్, పడమర: అజ్మీర రాములు గృహము, ఉత్తరం: అజ్మీర రాములు యొక్క ఖాళీ ప్రదేశము, దక్షిణం: బానోతు బాలు ఖాళీ ప్రదేశము మరియు హనుమాన్ గుడి. | |
| రుణగ్రహీతల పేరు: ఎస్ఎస్ యాడ్స్, పరిపల్లి అనిల్ కుమార్ పారుపల్లి రాజయ్య, పారుపల్లి శోభ. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 08.08.2023 / రూ. 2137368.62/- | రిజర్వు ధర: రూ. 29,55,200/- బయానా: రూ. 2,95,520/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: తెలంగాణ, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మండలం, లింగారెడ్డి గ్రామ పంచాయితీ, సిద్దిపేట గ్రామం వద్దగల నెం. 3-32 కలిగిన భూమి & భవనం స్థిరాస్తి యావత్తు. భూమి విస్తీర్ణం: 270 చ.గ.లు లేదా 225.74 చ.మీ.లు మరియు ప్లింత్ ఏరియా 684.16 చ.అ.లు. మరియు ఏసిసి షీట్ ప్లింత్ ఏరియా 287.00 చ.అ.లు. సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం): తూర్పు: పోచంగారి రాజశేఖర్ ఖాళీ స్థలం, పడమర: వంగా లింగారెడ్డి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వంగా లింగారెడ్డి యొక్క ఖాళీ స్థలం | |
| రుణగ్రహీతల పేరు: ఎస్ఎస్ ఇమిటేషన్స్ ఖైరున్నీసా, మహమ్మద్ ఇర్ఫాన్. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 13.09.2023 / రూ. 2919081.9/- | రిజర్వు ధర: రూ. 24,66,900/- బయానా: రూ. 2,46,690/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, పట్టేపల్లి, ఫాతిమానగర్ వద్ద 66.66 చ.గ.లు లేదా తత్సమానమైన 57.73 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 59 భాగములో మున్సిపల్ నెం. 19-3-294/ఏ/10/67/ఏ (పిటిఐఎన్ నెం. 1101901374) తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం సరిహద్దులు) తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 58, ఉత్తరం: సయ్యద్ నసీర్ యొక్క ప్లాట్ నెం. 59 భాగము, దక్షిణం: ఖాజా మోయినుద్దీన్ యొక్క ప్లాట్ నెం. 59 భాగము. | |
| రుణగ్రహీతల పేరు: సిరి డయాగ్నోస్టిక్స్, శ్రీమతి శైలజ మేకకోటి 3. శ్రీ ఎం. రవిబాబు. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 06.11.2023 / రూ. 1288404.2/- | రిజర్వు ధర: రూ. 14,97,600/- బయానా: రూ. 1,49,760/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్ఓ, ఏతూరు గ్రామ పంచాయతీ, గ్రామం వద్ద 96.8 చ.గ.ల విస్తీర్ణము గల సైట్‌లో డి.నెం. 465 ఆవరణములో డోర్ నెం. 1-138ఏ, అసెస్‌మెంట్ నెం. 149తో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: కలింత సంతోషమ్మ సైట్, తూర్పు: మద్దు అర్జున్ రావు ఇంటి సైట్, పడమర: పంచాయతీ రోడ్డు. | |
| రుణగ్రహీతల పేరు: ఎస్ఎస్ఎస్ కంప్యూటర్ సర్వీస్ పాయింట్ సాయి టెక్నాలజీస్, 2. బల్లికొండ సతీష్ 3. బల్లికొండ సంధ్యా. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 21.05.2024 / రూ. 2763018/- | రిజర్వు ధర: రూ. 40,96,000/- బయానా: రూ. 4,09,600/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్ఓ) మరియు జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ అధికార పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతమున్న హన్మకొండ జిల్లా, వరంగల్ జిల్లా, హంటర్ రోడ్డు, సంతోషిమాత కాలనీ వద్ద జిడబ్ల్యుఎంసి ఇం.నెం.12/08/236/4/1 ఆవరణములో 100.00 చ.గ.లు లేదా 83.61 చ.మీ.ల విస్తీర్ణంలో ఉర్సు గ్రామంలో సర్వే నెం.661లో ఖాళీ ప్రదేశం నెం. ప్లాట్ నెం.14 & 12బి (భాగము)లో గల ఖాళీ ప్రదేశంతో 1వ అంతస్తు కలిగిన యావదాస్తి. సరిహద్దులు : (తనఖా డాక్యుమెంట్ ప్రకారు): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: 30' వెడల్పు రోడ్ మరియు ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. | |
| రుణగ్రహీతల పేరు: 1. యూనిక్ ఓస్టియో జోన్ 2. మేకల రోహిణి 3. పిపల్ల లక్ష్మమ్మ. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 03.01.2024 / రూ. 1523192.07/- | రిజర్వు ధర: రూ. 15,00,000/- బయానా: రూ. 1,50,000/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: తెలంగాణ 509358, మహబూబ్‌నగర్ జిల్లా, ఆమనగల్లు మండలం, కద్తాల్, బ్లాక్ నం. 5 (పాత బ్లాక్ నం. 2) వద్ద 171.1 చ.గ.ల విస్తీర్ణం, ఇ.నం. 5-88 (పాత 2-161/258) గల ఆస్తి యొక్క యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: 10 అడుగుల కాలనీ రోడ్డు, దక్షిణం: శేరి సంధు, తూర్పు: శేరి సంధు, పడమర: శేరి సంధు. | |
| రుణగ్రహీతల పేరు: సి.ఎస్. ఫ్యాబ్రికేషన్, టి. చందన్ సింగ్, రాధిక బాయి. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 20.06.2024 / రూ. 28,65,269.22/- | రిజర్వు ధర: రూ. 1,54,80,000/- బయానా: రూ. 15,48,000/- వేలం తేది: 05.07.2025 బయానా తేది: 03.07.2025 |
| ఆస్తి వివరణ: టిఎస్, హైదరాబాద్, ఖైరతాబాద్, ప్రేమ్‌నగర్ వద్ద గల 182 చ.గ.లు లేదా 152.15 చ.మీ.ల విస్తీర్ణం మున్సిపల్ నెం.6-3-17/2 గల స్థిరాస్తి యావత్తు (పిటిఐఎన్ నెం.1100608781) సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం : లఖన్ సింగ్ పొరుగువారి ఇల్లు, దక్షిణం : దయానందు పొరుగువారి ఇల్లు, తూర్పు : జిజిబాయి ఇల్లు, పడమర : రోడ్. | |
| రుణగ్రహీతల పేరు: 1. సునీత ట్రేడర్స్ సిద్దం సర్వేశ్వర్ రెడ్డి, సిద్దం సునీతా. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 11.12.2023 / రూ. 18404098.11/- | ఆస్తి నెం. 1 రిజర్వు ధర: రూ. 1,11,44,000/- ఆస్తి నెం. 2 రిజర్వు ధర: రూ. 74,74,500/- ఆస్తి నెం. 1 బయానా: రూ. 11,14,400/- ఆస్తి నెం. 2 బయానా: రూ. 7,47,450/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: టిఎస్, ఆస్తి-1 : రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, ఎల్.బి.నగర్, ఎల్.బి.నగర్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్- మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామం, శక్తి నగర్ వద్ద యున్న "స్మార్ట్ సిటీ"గా పిలువబడుతూ, బ్లాక్ నెం.2, వార్డు నెం.8, సర్వే నెం.57 (భాగము)లోని మొత్తం : 11,922 చ.గ.ల విస్తీర్ణం గల భూమిలో 59.94 చ.గ.లు లేదా 50.11 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 200 చ.అ.ల 2 కారు పార్కింగ్ (ఒక్కొక్క కారు పార్కింగ్ 100 చ.అ.లు) మరియు 1665 చ.అ.ల విస్తీర్ణం (కామన్ ఏరియాలతో కలుపుకొని) 4వ అంతస్తులోని బ్లాక్-బిలో సగంపూర్తయిన నివాస ఫ్లాట్ నెం.బి-401 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం) : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీప్రదేశం, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : లిఫ్ట్ మరియు 6'6' వెడల్పు కారిడార్. ఆస్తి-2 : సబ్ రిజిస్టర్ కార్యాలయము : ఎల్.బి.నగర్ వద్ద రిజిస్ట్రేషన్, టి.ఎస్. ఎల్.బి.నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మాన్‌ఘాట్ మండలం, హస్తినాపురం నార్త్, బ్లాక్ నెం.7, వార్డు నెం.8 వద్ద ఉన్న 11.62 చ.మీ.లకు సమానమైన లేదా 133.5 చ.గ.ల విస్తీర్ణం గల సర్వే నెం.58/1/కె (పాత సర్వే నెం.58/ భాగము)లలోని ప్లాట్ నెం.240 ఉత్తరం భాగము గల భూమి స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం) : ఉత్తరం : ప్లాట్ నెం.241, దక్షిణం : ప్లాట్ నెం.240 దక్షిణ భాగము, తూర్పు : పార్కు, పడమర : 40 వెడల్పు రోడ్డు. | |
| రుణగ్రహీతల పేరు: ఫైవేస్ ట్రావెల్ ఏజెన్సీ, ఎబాద్ అహ్మద్ 3. నిదా ఫిర్దౌస్, రుణఖాతా నెం. USFBHYDLOAN000005011543. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 05.02.2024 / రూ. 2595175.68/- | రిజర్వు ధర: రూ. 25,00,000/- బయానా: రూ. 2,50,000/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: టిఎస్, హైదరాబాద్, టోలిచౌకి, బృందావన్ కాలనీ సమీపాన హలీం షా కాలనీ వద్ద ఉన్న మున్సిపల్ నెం. 9-4-97/18 గల ఆవరణములోని 182.00 చ.గ.ల విస్తీర్ణములో 12 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో ప్లాన్‌లో చూపించినట్లుగా కామన్ ఏరియాలతో కలుపుకొని 812 చ.అ.ల సూపర్ ప్లింత్ బిల్టప్ ఏరియా కలిగిన షా రెసిడెన్సీగా పిలువబడే భవనములో భాగముగా ఏర్పడిన మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం. 102 యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: ఫ్లాట్ నం. 101, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: ఖాళీ ప్రదేశము/ రోడ్డు. | |
| రుణగ్రహీతల పేరు: కెఎస్ఆర్ ట్రేడర్స్, కె. రవికాంత్, కె.రాణి రుణ ఖాతా నం.లు: CFSLHYDLOAN000005001130 & USFBHYDLOAN000005003562. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 21.05.2024 / రూ. 7171555/- | రిజర్వు ధర: రూ. 94,56,000/- బయానా: రూ. 9,45,600/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: ఆస్తి నెం. 1: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ - 500018 మరియు సనత్‌నగర్, సిజెక్ కాలనీ, మున్సిపల్ నం. 7-2-1813/5/ఏ/1 ఆవరణములో 12600 చ.గ.లలో 39 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతోపాటు సుమారుగా 100 చ.అ.ల విస్తీర్ణం, 966 చ.అ.ల విస్తీర్ణంతో, వాసవీ ఇంద్రప్రస్తా గ్రౌండ్ ఫ్లోర్, యూనిట్ నం. జి-1 గల ఫ్లాట్ యొక్క స్థిరాస్తి యావత్తు కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి సరిహద్దులు: సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: యూనిట్ నెం. జి2, దక్షిణం: లిఫ్ట్ మరియు స్టెయిర్‌కేస్, తూర్పు: కామన్ ప్యాసేజ్, పడమర: ఖాళీ ప్రదేశం. ఆస్తి నెం. 2: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ - 500018 మరియు సనత్‌నగర్, సిజెక్ కాలనీ, మున్సిపల్ నం. 7-2-1813/5/ఏ/1 ఆవరణములో 12600 చ.గ.లలో 39 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతోపాటు సుమారుగా 100 చ.అ.ల విస్తీర్ణం, 1086 చ.అ.ల విస్తీర్ణం, వాసవీ ఇంద్రప్రస్తా గ్రౌండ్ ఫ్లోర్, యూనిట్ నం. జి-2 ఫ్లాట్ యొక్క స్థిరాస్తి యావత్తు కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి సరిహద్దులు: సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: యూనిట్ నం. జి-1, తూర్పు: కామన్ ప్యాసేజ్, పడమర: ఖాళీ ప్రదేశం. | |
| రుణగ్రహీతల పేరు: శ్రీ వేంకటేశ్వర జూట్ బ్యాగ్స్, మామిళ్ల పవన్ కుమార్, మామిళ్ల నాగ రంజని రుణఖాతా నెం. USFBHYDLOAN000005014012. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 09.12.2024 / రూ. 10334101.42/- | ఆస్తి నెం. 1 రిజర్వు ధర: రూ. 82,33,200/- ఆస్తి నెం. 1: బయానా: రూ. 8,23,320/- వేలం తేది: 19.06.2025, బయానా తేది: 17.06.2025 ఆస్తి నెం. 2 (ఓపెన్ ప్లాట్) రిజర్వు ధర: రూ. 1,18,92,000/- ఆస్తి నెం. 2: బయానా: రూ. 11,89,200/- వేలం తేది: 05.07.2025, బయానా తేది: 03.07.2025 |
| ఆస్తి వివరణ: ఆస్తి 1: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మరియు గ్రామం వద్ద సర్వే నెం. 450లో 423.5 చ.గ.లు లేదా 354.04 చ.మీ.ల విస్తీర్ణములో 2700.0 చ.అ. కట్టుబడి ప్రదేశముతో ఏసిసి షీట్ కలిగి నెం. 1-898/1 (పిటిఐఎన్ నెం. 1226209971) తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: సర్వే నెం. 450, దక్షిణం: సర్వే నెం. 450, తూర్పు: 30' వెడల్పు రోడ్ పడమర: సర్వే నెం. 450. పైన తెలిపిన తేది తేది, నెల మరియు సంవత్సరములో మొదటి పార్టీ/ విడుదలదారు ఈ డీడ్‌పై వీలునామాలేని మరియు సమ్మతితో సంతకంచేసినారు. ఆస్తి 2 (ఓపెన్ ప్లాట్) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మరియు గ్రామం వద్ద సర్వే నెం. 450లో 423.5 చ.గ.లు లేదా 354.04 చ.మీ.ల విస్తీర్ణములో ఓపెన్ ల్యాండ్ యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: సర్వే నెం. 450, తూర్పు: పొరుగువారి భూమి,, పడమర: 30' వెడల్పు రోడ్డు. | |
| రుణగ్రహీతల పేరు: అన్సారి ట్రేడర్స్, టి ఎండి ఖాసీం, ఫర్హాన బేగం రుణ ఖాతా నెం.USFBHYDLOAN000005015170. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 06.01.2025 / రూ. 5219763.1/- | రిజర్వు ధర: రూ. 83,04,768/- బయానా: రూ. 8,30,476/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా పటాన్‌చెరు, పాటిఘణపూర్ గ్రామ పంచాయతీ క్రింద సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, పాటిఘణపూర్ గ్రామం వద్ద సర్వే నెం.223, 224 మరియు 225 లలో 267 చ.గ.లు లేదా 223.2 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.117 ఓపెన్ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు : (తనఖా డాక్యుమెంట్ల ప్రకారం) తూర్పు : పొరుగువారి ఓపెన్ ల్యాండ్, పడమర : ప్లాట్ నెం.119 & 120, ఉత్తరం : పొరుగువారి ఓపెన్ ల్యాండ్, దక్షిణం: 25' వెడల్పు ప్రతిపాదిత రోడ్. | |
| రుణగ్రహీతల పేరు: అమ్జద్ బ్యాగ్స్ టైలరింగ్ అండ్ సేల్స్, శ్రీ మహమ్మద్ అమ్జద్ అలీ, మహబూబ్ యాస్మిన్ కౌసర్ రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005001323. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 06.07.2022 / రూ. 2641665.24/- | రిజర్వు ధర: రూ. 11,52,000/- బయానా: రూ. 1,15,200/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి, ఉప జిల్లా షామీర్‌పేట్, యాద్గార్‌పల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉండి, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, యాద్గార్‌పల్లి ఈస్ట్ గ్రామం వద్దగల 110.00 చ.గ.లు లేదా 91.96 చ.మీ.ల విస్తీర్ణం గల గ్రామకంతం ఖాళీ స్థలం యావదాస్తి. సేల్ డీడ్ ప్రకారం సరిహద్దులు : ఉత్తరం : పి. శ్రీరాములు ఖాళీ ప్లాట్, దక్షిణం : కృష్ణ ఖాళీ ప్లాట్, తూర్పు : రోడ్డు, పడమర : పి. కుమార్ ఓపెన్ ప్లాట్. | |
| రుణగ్రహీతల పేరు: సవిత ట్రేడర్స్, యోగేష్ కుమార్ చందక్, 3. ప్రభావతి చందక్, 4. ఆయుర్వ ఆర్గానిక్స్ LLP, 5. ప్రీతి చందక్, 6. పూజ బజాజ్, 7. గోపాల్ చందక్. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 05.02.2024 / రూ. 16920866.99/- | రిజర్వు ధర: రూ. 1,40,00,000/- బయానా: రూ. 14,00,000/- వేలం తేది: 19.06.2025 బయానా తేది: 17.06.2025 |
| ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, ప్రస్తుత బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ క్రింద గంధంగూడ గ్రామం వద్ద సర్వే నెం.4 & 5 లలో 312 చ.గ.లు తత్సమానమైన 260.8 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.లు 10 & 12 లో మొత్తం 3870 చ.అ.ల ప్లింత్ ఏరియాతో (ఆర్‌సిసి కలిగి) ఇం.నెం. 2-10/12 (పిటిఐ నెం. 1260511956) తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం : ప్లాట్ నెం.6 & 7, దక్షిణం : పొరుగువారి భూమి, తూర్పు : పొరుగువారి భూమి, పడమర : 20' వెడల్పు రోడ్డు. | |
| రుణగ్రహీతల పేరు: సిరి లేడిస్ టైలర్స్, చుక్క పెదయాదయ్య, చుక్క పెద్ద అండాలు. డిమాండ్ నోటీసు తేది / మొత్తం: 18.07.2024 / రూ. 12,49,229/- | రిజర్వు ధర: రూ. 26,83,000/- బయానా: రూ. 2,68,300/- వేలం తేది: 05.07.2025 బయానా తేది: 03.07.2025 |
| ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్, జడ్పీ యాదాద్రి భువనగిరి, ఎంపి చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, లక్కారం గ్రామంలో గల గ్రామకంతం ఏరియా 207.00 చ.గ.లు లేదా 173.06 చ.మీ.లకు సమానమైన 36 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ మొత్తం ఏరియా (బిల్టప్ మరియు ఖాళీ స్థలంతో సహా) మరియు 684 చ.అ.ల ఎసిసి రూఫ్ బిల్టప్ ఏరియాతో ఇటుక గోడలతో నిర్మించిన ఇం.నెం.1-126 అసెస్‌మెంట్ నెం.1256200130 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం: అగ్ర భుజంగం ఇంటి తర్వాత 3' లేన్, దక్షిణం: గైరా మారయ్య ఇంటి తర్వాత 3' లేన్, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: 12' వెడల్పు రోడ్డు. | |

SARFAESI యాక్ట్ మరియు రూల్స్ క్రింద రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు 30 రోజుల / 15 రోజుల చట్టబద్ధ నోటీసుగా కూడా ఈ నోటీసు జారీచేయడమైనది.

**ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:** 1. ఆస్తి రిజర్వుధర కంటే తక్కువగా విక్రయించబడదు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారనకు లోబడి అమ్మకం ఉంటుంది. ఆస్తి **"ఎక్కడ ఎలావుందో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఎటువంటి రికోర్స్‌లేని"** ప్రాతిపదికపై ఖచ్చితంగా విక్రయించబడును. 2. బయానా డిపాజిట్ (EMD) RTGS/ NEFT ఫండ్ బదిలీ ద్వారా **కరెంట్ ఖాతా నెం. 026881300002122,** బ్యాంక్ పేరు: **యెస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: కలానగర్,** గ్రేటర్ ముంబై, లబ్దిదారుని పేరు: **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్,** IFSC కోడ్: YESB0000268 ద్వారా డిపాజిట్ చేయవలెను. చెక్కు/ డిమాండ్ డ్రాఫ్ట్ బయానా నిమిత్తం అంగీకరించబడదని దయచేసి గమనించండి. 3. రిజర్వ్ ధరకంటే తక్కువ మరియు/ లేదా బయానా మొత్తం లేని బిడ్‌లు ఆమోదించబడవు. బిడ్డర్లు తమ తదుపరి బిడ్ మొత్తాన్ని రూ. 20000/- (రూపాయలు ఇరవై వేలు మాత్రమే) గుణిజాల్లో మెరుగుపరచుకోవచ్చు. 4. విజయవంతమైన బిడ్డరు గెలుపొందిన బిడ్డర్‌గా ప్రకటించిన వెంటనే బిడ్డు మొత్తం/ అమ్మకం ధర (ఇంతకుముందు చెల్లించిన బయానాతో కలుపుకొని)లోని 25% వెంటనే చెల్లించవలెను. గెలుపొందిన బిడ్డర్ బిడ్ మొత్తం/ అమ్మకం ధరలోని మిగిలిన 75%ను గెలుపొందిన బిడ్డర్‌గా ప్రకటించిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. వర్తించు విధంగా టిడిఎస్‌కు లోబడియుండను. 5. విజయవంతమైన బిడ్డర్ పైన పేర్కొన్న విధంగా విక్రయ ధరను డిపాజిట్ చేయకపోతే బయానాతో సహా అన్ని డిపాజిట్లు తదుపరి నోటీసు లేకుండా జప్తు చేయబడినట్లు పరిగణించబడతాయి. ఏది ఏమైనప్పటికీ, బ్యాలెన్స్ 75% చెల్లింపు కోసం మరింత సహేతుకమైన వ్యవధిని పొడిగించడం బ్యాంక్ అధీకృత అధికారి యొక్క స్వంత అభీష్టానుసారం అనుమతించబడవచ్చు. 6. ప్రక్రియ ప్రకారం ఇ-వేలం ముగిసిన తర్వాత, విజయవంతం కాని బిడ్డర్ల బయానా మొత్తం వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడుతుంది. 7. అధీకృత అధికారి అందించిన వివరాలు అతని/ఆమె యొక్క సమాచారం మేరకు, నమ్మకం మరియు రికార్డుల మేరకు పేర్కొనబడ్డాయి. అధీకృత అధికారి ఏదైనా పొరపాటు, తప్పు ప్రకటన లేదా తప్పిదాలకు బాధ్యత వహించరు. 8. కింద సంతకం చేయబడిన అధీకృత అధికారికి ఏదైనా ముందస్తు నోటీసు లేకుండా లేదా ఏవైనా కారణాలను కేటాయించకుండా ఏదైనా బిడ్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా అమ్మకాన్ని నిలిపివేయడానికి/ వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి లేదా విక్రయానికి సంబంధించిన ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి సంపూర్ణ హక్కు మరియు విచక్షణ ఉంటుంది. 9. బిడ్డర్‌లు తమ బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తిపై ఛార్జీలు/ తాకట్టు రుణభారాల గురించి స్వయంగా విచారించాలి మరియు ఆస్తి యొక్క టైటిల్, పరిధి మరియు నాణ్యతతో సంతృప్తి చెందాలి. ఆన్‌లైన్ బిడ్‌ను సమర్పించిన తర్వాత ఛార్జీలు, తాకట్టు రుణ భారాలు మరియు ఏదైనా ఇతర విషయానికి సంబంధించి ఎలాంటి క్లెయిమ్ చేయరాదు. 10. ఏదైనా పొరపాట్లు, బకాయిలు, పన్నులు, ఛార్జీలు చట్టబద్ధమైన లేదా ఆస్తి అమ్మకంపై స్టాంప్ డ్యూటీ/రిజిస్ట్రేషన్ రుసుములతో సహా ఏదైనా కొనుగోలుదారు భరించాలి. 11. మరిన్ని వివరాలకోసం, పైన పేర్కొన్న చిరునామాలో **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క శ్రీ ప్రవీణ్‌కుమార్ తుమ్మ (మొబైల్ నెం. 7893099999), శ్రీ అజయ్ కుమార్ పున్న (మొబైల్ నెం.9908755477)** అధీకృత అధికారి వారిని సంప్రదించగలరు. 12. సేల్ సర్టిఫికేట్ మొత్తం అమ్మకానికి వచ్చిన మొత్తాన్ని రసీదు చేసిన తర్వాత జారీ చేయబడుతుంది. స్థిరాస్తి(ల) స్వాధీనం విక్రయ ధృవీకరణ పత్రం (అవసరమైనట్లయితే) యొక్క 15 రోజుల తర్వాత అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతి మరియు నిర్ధారణ తరువాత పంపిణీ చేయబడుతుంది. ఇంకా, విక్రయ ధృవీకరణ పత్రం కొనుగోలుదారు(ల) పేరిట మాత్రమే జారీ చేయబడుతుంది మరియు మరే ఇతర పేరు(ల)లో జారీ చేయబడదు. 13. SARFAESI రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 ప్రకారం రుణగ్రహీత(ల)/హామీదారు(ల) దీని ద్వారా చట్టబద్ధమైన విక్రయ నోటీసు ఇవ్వబడ్డాయి మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించబడిన రూల్స్/నిబంధనలకు లోబడి విక్రయం జరుగుతుంది. 14. వేలం నోటీసును బ్యాంక్ వెబ్‌సైట్‌లో చూడవచ్చు: **https://theunitybank.com/regulatory-disclosures.html.**

ప్రదేశం: తెలంగాణ, తేది: 04.06.2025
అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ తరపున

# రూ10.11 కోట్ల గంజాయి, డ్రగ్స్ దాహనం

- **27 కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను కాల్చివేత**

**పటాన్ చెరు జూన్ 3 (నినాదం న్యూస్) :** సంగారెడ్డి జి ల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలో 27 కేసుల్లో పట్టుబ డిన గంజాయి, ఆల్ప్రోజోలం, డైజో ఫామ్ ,లాంటి మత్తు పదార్థాలను మంగళవారం కల్చివేశారు. మెదక్ డిప్యూటి కమిషనర్ జె. హరి కిషన్ డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల మేరకు సంగారెడ్డి జి ల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలో పట్టుబ డిన మత్తు పదార్థాలను మెడికేర్ వెస్టేజ్ మేనేజ్‌మెంట్ ఇస్నాపూర్ ప్రాంతంలో కాల్చి వేశారు. పటాన్ చెరువు స్టేషన్‌లో 10 కేసులు, సంగారెడ్డి స్టేషన్‌లో 7 కేసులు, నాయయణ ఖేడ్ లో 3, ఆదోల్‌లో నాలుగు కేసుల్లో పట్టుబ డిన డ్రగ్స్, గంజాయిని సంగారెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చందర్ అధ్వర్యంలో దాహనం చేశారు. 209.162 కేజీల గంజాయి, 7 గ్రాముల డైజోఫామ్ , 0.496 కేజీల ఆల్ప్రోజోలం 0.468 కేజీల పప్పి స్ట్రా, 3 ఎంఎంసీ 90.23 కేజీలను దాహనం చేశారు. దహనం చేసిన డ్రగ్స్ విలువ రూ. 10.11 కోట్లుగా ఉంటుందని ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చందార్ తెలిపారు.





## వృధానీటి వినియోగం చేపట్టాల్సిందే !

సంపాదకీయం

అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృధాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఎపి ప్రభుత్వం తెలంగాణతో కూడా చర్చించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేల్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందు చూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్ధిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్నమూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్దం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ధి పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ప్రజలు తిరిగి తెలుగుదేశం కూటమికి అధికారం కట్టబెట్టారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేక పోయారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నా పట్టించుకోలేదు. భూములిచ్చిన రైతులు మోసపోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్థితి కక్కలేక మింగలేక అన్న చందంగా మారింది. తమ భూములను తమకిమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అమరావతిని పక్కన పడేశారు. కేవలం డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ అన్నదే అబివృద్ధి అన్నచందంగా సాగింది.

## యుద్ధ, సంక్షోభాల్లో నలుగుతున్న చిన్నారులు !



**(04 జూన్ "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" సందర్భంగా)**

యుద్ధాలు, సంక్షోభాల విష వలయంలో ప్రపంచ మానవాళి చిక్కుకొని సతమతం అవుతున్నది. యుద్ధాలతో అందమైన సహజ ప్రకృతి క్షణాల్లో శ్మశాన వాటికలుగా మారుతున్నాయి. యుద్ధాలు, సంక్షోభాలతో ప్రపంచ మానవాళి గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టాలు, ఆర్థికంగా చితికి పోవడం, పర్యావరణ కాలుష్య కోరల్లో చిక్కుకొని పోవడం, అమాయక పిల్లలు సహితం ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం, పాఠశాలలు మూత పడడం, ఆరోగ్య సంరక్షణకు విఘాతం కలగం జరుగుతోంది. 2023లో ప్రపంచ నలుమూలల జరిగిన లాండ్‌మైన్స్, విస్పొట ఆయుధాలు పేలడంతో 11,649 మంది పిల్లలు మాత్రమే చనిపోవడం లేదా అంగవైకల్యాన్ని పొందడం జరిగింది. కాంగో, సోమాలియా, నైజీరియా లాంటి దేశాల్లో 8,655 మంది పిల్లలు సంక్షోభ వ్యవస్థలో వినియోగించబడడం, 4,356 మంది పిల్లలు బలవంతంగా అపహరించబడడం జరిగింది. అఫ్ఘనిస్థాన్, మియన్మార్, సూడాన్ లాంటి దేశాల సంక్షోభాల్లో 1,470 మంది పిల్లలు లౌంగిక వేధింపులకు గురి కావడం, 5,205 మంది మానవీయ సేవలకు దూరం కావడం జరిగింది. 2021 – 23 మధ్య వివిధ సంక్షోభాల్లో 1,650 పాఠశాలలు/ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడం జరిగి పిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు అనారోగ్యాలను మోయడం జరిగింది.

### దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం-2025:

1982లో లెబనాన్ – పాలస్తీనా యుద్ధంలో అమఆయక పిల్లలు ఆహుతి కావడాన్ని తీవ్రంగా భావించిన ఐరాస ప్రతి ఏట 04 జూన్‌న "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" లేదా "ఇంటర్నేషనల్ జే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్" పాటించాలని సభ్య దేశాలకు సూచించడం జరిగింది. యుద్ధాలు, సంక్షోభాలు జరిగినపుడు అమాయక పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ దురలవాట్ల గుప్పిట్లో చిక్కుతున్నారు. తాజా వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల పిల్లలు సంక్యోభ ప్రదేశాల్లో దుర్భర జీవితం గడపడం లేదా ప్రాణాలు కోల్పోయే అంచున నిలబడడం జరుగుతున్నది. దాదాపు 50 మిలియన్ల పిల్లలు ఇండ్లను కోల్పోయి శిబిరాల్లో గడుపుతుండడం, 200 మిలియన్ల పిల్లలు లౌంగిక హింసకు లోనవుతున్నారు. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, అర్జెంటీనా, రష్యా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచర దుస్థితికి చేరింది. దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం–2025 ఇతివృత్తంగా "శారీరక, మానసిక, భావోద్వేగ వేధింపుల బాదిత పిల్లల బాధను అర్థం చేసుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

### యుద్ధ మంటల్లో అమాయక పిల్లల భవిష్యత్తు బుగ్గల పాలు:

నేడు ఉక్రెయిన్ – రష్యా, ఇజ్రాయిల్ – పాలస్తీనా మధ్య భీకర పోరు జరుగుతోంది. 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఏళ్ల తరబడి కొనసాగుతూ నేటికీ భీకరం స్థాయిలో కొనసాగుతున్నది. ఈ యుద్ధంలో రష్యాలో 2,23,000 మంది గాయపడడంతో పాటు అందులో 43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ పక్షాన 1,31,000 గాయపడడంతో పాటు అందులో 17,500 మంది మరణించడం జరిగింది. ఈ యుద్ధంలో 2,520 మంది పిల్లలు గాయపడడంతో పాటు అందులో 669 మంది అమాయక పిల్లలు మరణించారు. దీనికి తోడుగా ఉక్రెయిన్‌లో 1,600 పాఠశాలలు, 786 వైద్య కేంద్రాలు ధ్వంసం అయ్యాయి. దాదాపు 44 శాతం మంది పిల్లలు చదువులకు దూరంగా, ఆకలి చావుల మధ్య తాత్కాలిక శరణార్థి శిబిరాల్లో కాలం గడుపుతున్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపు 50,000 మంది పిల్లలు గాయపడడం లేదా మరణించడం జరిగింది. నేడు ఉక్రెయిన్, పాలస్తీనాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు చావు నోట్‌లో తలపెట్టి కాలం గడపడం చూస్తున్నాం. యుద్ధాల్లో మానవీయత మంట గలుస్తోంది.

యుద్ధ ప్రదేశాలు, సంక్షోభ ప్రాంతాల్లో మానవ హక్కులు మంటగలవడంతో పాటు పిల్లల నిండు నూరేళ్ల జీవితాలు చిన్నతనంలోనే చితికి పోతున్నాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడంతో పిల్లల చదువులకు విఘాతం కలగడం, ఆరోగ్య కేంద్రాలు కొరవడడంతో రోగాల పాలు కావడం జరుగుతోంది. ఈ ప్రదేశాల పిల్లలను కాపాడడం, విద్య అవకాశాలు కొనసాగించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం, అంగవైకల్యం పొందడాన్ని నిరోధించడం, లౌంగిక హింసకు దూరంగా తగు చర్యలు తీసుకోవడం, అపహరించడాన్ని నిరోధించడం లాంటి చర్యలను తీసుకోవాలి, లేత పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం రూపకల్పన

**-ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రులు పొంగులేటి, తుమ్మల**

**ఖమ్మం, జూన్ 3(నినాదం న్యూస్):**

దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. నక్షాలు లేకుండా మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు.దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు.

భారతి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూమి అమ్మకాల, కొనుగోలు వివరాలను అప్ డేట్ చేస్తూ, భూ రికార్డులను మాన్యువల్ గా రాసి పంచాయతీ కార్యాలయంలో అతికించడం జరుగుతుందని అన్నారు.భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాలు పేదలకు అసైన్డ్ చేస్తూ పంపిణీ చేయడం జరిగిందని, ధరణి లో ఇట్టి భూములను పార్ట్ బీ లో పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని, అర్హులైన వారికి భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మిగులు భూములను ఇంటి పట్టాల పంపిణీ, భూ పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశ పెడ్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఉన్న భూ సమస్యలను రెవెన్యూ అధికారుల దగ్గరే పరిష్కరించుకునేలా అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు.

మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పట్టాపాస్ పుస్తకాలలో ఉన్న తప్పుల కారణంగా రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న తక్కువ విస్తీర్ణం భూమికి కూడా కొన్ని చోట్ల పట్టాలలో వేల ఎకరాలు ఉన్నట్లు ఉందని, దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని మంత్రి తెలిపారు. రైతులకు ఒకే సంవత్సరంలో 36 వేల కోట్ల రూపాయలను నేరుగా అందించామని తెలిపారు. నాట్లకు ముందే రైతు భరోసా పథకం నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత క్రింద ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేసిందని, వీటిని గుడిసెలలో ఉండే పేదలను ఎంపిక చేసి అమలు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక అనర్హుడికి ఇండ్లు కేటాయించినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్లు విశాలంగా ఉంటే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, రోడ్డు విస్తరణ కోసం ప్రజలు ముందుకు రావాలని మంత్రి తెలిపారు. దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం మన జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభిలాష మేరకు ప్రభుత్వం పాలన అందించాలనే లక్ష్యంతో, గత పాలకులు ప్రజలపై రుద్దిన ధరణి చట్టం వల్ల రైతులు, ఆసాములు పడిన ఇబ్బందులు తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను స్టడీ చేసి భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రవేశ పెట్టిందని అన్నారు.భూ భారతి చట్టం అమలు ప్రజలపై ఎటువంటి ప్రభావం ఉంటుందో గమనించాలని ముందస్తుగా నాలుగు మండలాలను, రెండో విడతలో ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూముల సర్వే చివరి సారిగా 1950 లలో కొంతమేర జరిగిందని, అనంతరం చిన్న కుటుంబాలు ఏర్పడి నప్పటికీ చాలా కాలం వరకు సర్వే జరగలేదని అన్నారు. భూముల సర్వే నెంబర్లలో రెండు కోట్ల వరకు సబ్ డివిజన్లు ఉంటే, 40 లక్షల వరకు మాత్రమే మ్యాప్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విలేజ్ మ్యాప్ లేని 413 గ్రామాల్లో నూతనంగా సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ములుగుమాడు గ్రామం నుంచి సర్వే ప్రారంభమవుతుందని కమీషనర్ తెలిపారు. ములుగుమాడు గ్రామంలో ఉన్న ప్రతి ఇంచు భూమికి సర్వే చేసి పట్టా పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా భూ హక్కు దారులకు అందిస్తామని అన్నారు. పారదర్శకంగా సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆగస్టు 15 నాటికి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ ములుగుమాడు గ్రామంలో చేపట్టే పైలెట్ సర్వే కార్యక్రమం చాలా కీలకమైందని, ఇందులో వచ్చే ఫలితాలను ఆధారం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ములుగుమాడు గ్రామంలో కనీసం 4 నెలల పాటు ఈ సర్వే జరుగుతుందని, గ్రామ పెద్దలు సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిగా సహకరించాలని కోరారు.

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ★ భూ భారతి చట్టం అమలు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ములుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రిందసర్వే కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ తెలిపారు. గతంలో జరిగిన సర్వే ఆధారంగా భూ రికార్డులు ఉన్నాయని ప్రస్తుతం ములుగు మాడు గ్రామంలో సర్వే పైలట్ ప్రాజెక్ట్ చేస్తున్నామని, ఆదునిక సాంకేతికత డిజిపిఎస్ వ్యవస్థ, డ్రోన్ లను వినియోగిస్తూ భూముల వివరాలు స్పష్టంగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్న లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేర్పాటువాదులకు మద్దతు ఇవ్వరాదు కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్

## భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించాలి

న్యూఢిల్లీ : గతంలో ట్రుడో ప్రభుత్వ హయంలో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటు వాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూదిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వక మైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నోఏళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పరుచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీ–సెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇవి మాత్రమే ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు హార్పర్ 2006 నుంచి 2015 వరకు కెనడా ప్రధానమంత్రిగా ఉన్నారు. 1985 జూన్ 23న ఖలిస్థానీ ఉగ్రవాదులు ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై బాంబు దాడి చేసిన ఘటనపై ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. రి–టైర్డ్ జస్టిస్ జాన్ మేజర్ నేతృత్వంలోని ఆ కమిషన్ జులై 16, 2010న తన నివేదికను సమర్పించింది. ఈ దాడికి దారితీసిన వైఫల్యాలకు తమ ప్రభుత్వం తరఫున అప్పట్లోనే భారత్‌కు క్షమాపణలు తెలిపారు. దశాబ్దాలతరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య గత కొంతకాలంగా సంబంధాలు దెబ్బతిన్నాయి.

ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ– ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది. కెనడా ప్రధానిగా ఉన్న మార్క్ కార్నీ ఎన్నికయిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు మాజీ ప్రధాని వ్యాఖ్యలు కూడా తోడవ్వంతో సంబంధాల పునరుద్ధరణలో అడుగు పడ్డట్లుగానే భావిస్తున్నారు.

## తొలకరితో సాగుకు రైతుల సన్నద్ధం

ఖరీఫ్ సీజన్ ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభించేందుకు రంగంలోకి దిగారు. ఇంకా ధాన్యం అమ్ముడు పని రైతులు అలు అసవ్థలు పడుతూనే కొత్త సాగుకు సిద్దపడుతున్నారు. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వేట ప్రారంభం అవుతుంది.ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రారంభం కావడంతో రైతులకు ఏటా భారం పడుతుంది. వ్యవసాయానికి సంబంధించి జూన్ నెల రైతులను కలవర పెడుతుంది. ఖరీఫ్ సీజన్ ఈ సమయంలోనే ప్రాంభం అవుతుంది.

# త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్

**పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం చంద్రబాబు సమీక్ష**




**అమరావతి, జూన్ 3 (నినాదం) :** త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం చంద్రబాబునాయుడు చెప్పారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు.

## జగన్ రాక్షస పాలనకు తెరదించి ఏడాది..

**ఐదేళ్ల పాలనలో చేసిన మోసానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి**

**వెన్నుపోటు దినమంటూ కొత్త నాటకాలు వద్దు**

**మంత్రి అనగాని సత్యప్రసాద్**



**అమరావతి, జూన్ 3 (నినాదం):** వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఐదేళ్ల ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తాప దినంగా నిర్వహించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారానే పనిగా పెట్టుకున్నారు. తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మలేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండుసున్నానేనని అనగాని విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు సరిగ్గా ఏడాది క్రితం ప్రజలు ముగింపు పలికారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించిన సైకో నేతకు చాచి కొట్టినట్టు బుద్ధి చెప్పారని అన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలకు చేసిన మోసానికి జగన్మోహన్‌రెడ్డి నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి.. కానీ వెన్నుపోటు దినమంటూ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం సచివాలయంలో మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైసీపీ నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4వ తేదీని వైసీపీ నేతలు పశ్చాత్తాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ పాలన చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారు.. అందుకే అలవాటు ప్రకారం అబద్ధాల ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి, చెల్లెళ్లకే వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఆయన ఇదే వైఖరితో కొనసాగితే వైసీపీ పరిస్థితి గుండుసున్నాకు చేరుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు.

# నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శలా..

**దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ**

**ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు**



**అమరావతి, జూన్ 3 (నినాదం) :** నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ.. దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అన్నారు. గంజాయి బ్యాచ్ సానుభూతి పలకడం బాధాకరమని రఘురామకృష్ణంరాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా? నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప ఇంకేమీ చేయలేం అని రఘురామ ఎద్దేవా చేశారు. అరాచకాలు చేసినవారికి జగన్ మద్దతివ్వడం దారుణమని చెప్పారు. డాక్టర్ సుధాకర్‌ను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తనకు ఓటేయని ప్రజలపై వైసీపీ వెన్నుపోటు దినోత్సవం చేస్తోందని ధ్వజమెత్తారు. హెల్త్ కార్డ్ కోసం కొంతమంది నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చి మరి తెల్లరేషన్ కార్డు తీసుకుంటున్నారని.. అలా చేయొద్దని రఘురామకృష్ణంరాజు కోరారు. హెల్త్ కార్డ్ ఉన్న ప్రతి పౌరుడికి రూ.25 లక్షలు కవరయ్యేలా చూడాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోందని రఘురామకృష్ణంరాజు చెప్పారు. ముందు తమ కమిటీ రిపోర్ట్‌ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇస్తామని వెల్లడించారు. అవసరం లేకుండా కొంతమంది రేషన్ తీసుకోవడం వల్లే బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కోటి 40 లక్షలు మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వివరించారు. ఏపీలో మొత్తం కోటి 70 లక్షల కుటుంబాల్లో.. కోటి 40 లక్షలు బీపీఎల్ కిందే ఉన్నారనే విషయాన్ని నమ్మడం కష్టమని అన్నారు. రేషన్ అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి హెల్త్‌కార్డ్‌లో భాగంగా రూ.25 లక్షలు కవరయ్యేలా చేస్తామని వివరించారు రఘురామకృష్ణంరాజు. ఏపీ ప్రభుత్వం రేషన్‌కు రూ.5, 100 కోట్లు ఇస్తోందని.. ఇందులో రూ.2000 కోట్లు రేషన్‌లో మిగిలితే ఆ మొత్తం విద్యాశాఖకు ఖర్చు పెడితే నాణ్యమైన విద్యా లభిస్తుందని రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. హెల్త్ కార్డ్, రేషన్ కార్డు, పెన్షన్ కార్డులను వేర్వేరుగా ఇస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని తమ కమిటీ– ఆలోచించిందని చెప్పారు. ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ ద్వారా ఏపీ ప్రభుత్వానికి అందించాలని నిర్ణయించామని తెలిపారు. 15 రోజులకు ఒకసారి తమ కమిటీ సమావేశం అవ్వాలని నిర్ణయించామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో పిటీ–షన్ కమిటీ– ఒక్కసారి కూడా సమావేశం కాలేదని అన్నారు. రేషన్ అవసరం లేకపోతే ఆ మేరకు నగదు బదిలీపై చర్చిస్తున్నామని తెలిపారు. కోటి 46 లక్షల రేషన్ కార్డులకు నగదు ఇస్తే ధాన్యం ఎవరు కొంటారని ప్రశ్నించారు. బియ్యం ఇవ్వకుండా డబ్బులు ఇస్తే ధాన్యం కొనరా అని అడిగారు. రేషన్ షాప్‌లో రేషన్ మాత్రమే కాకుండా అన్ని ప్రొవిజన్‌లు ఉండేలా చూసే ఆలోచన కూడా ఉందని అన్నారు. ఇప్పుడు అవసరం ఉన్న వారికి రేషన్ ఇంటి డెలివరీ అవుతుందని రఘురామకృష్ణంరాజు పేర్కొన్నారు.

# చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు

**చీప్ పాలిటిక్స్‌లో ఆరితేరిన జగన్**

**జగన్ వ్యాఖ్యలపై మంత్రుల మండిపాటు**



**అమరావతి, జూన్ 3 (నినాదం) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదంటూ ఫైర్ అయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసింది జగన్ అని వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని.. గత 5 ఏళ్లలో దళితులపై దాడులు ఎలా చేశారో చూశామన్నారు. జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని అన్నారు. జగన్ ఖబడ్దార్.. మీకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవుపలికారు. వైఎస్ వివేకాను చంపితే వాళ్ళకు ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు. ఎన్నికల హామీలు ఎన్ని అమలు చేశారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. రైతులను జగన్ ఎలా మోసం చేశారో తెలుసన్నారు. పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచామని.. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడ ఉందో చూపించు అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. జగన్ నీ భూ చట్టాలను రద్దు చేశాం. నీ హయంలో ఎన్ని లక్షల ఎకరాలు అక్రమాలు చేశారో.. ఇప్పుడు బయటికి వస్తున్నాయి' అని తెలిపారు. రాయలసీమను అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అని చెప్పుకొచ్చారు. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభం కానుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు ధ్వంసం చేశారని మండిపడ్డారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఎంత మందికి ఇచ్చావు జగన్ అంటూ ప్రశ్నించారు. తాము తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ల్యాండ్, వైన్, మైన్‌లో అక్రమాలు చేశారంటూ మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళితులను జగన్ దగా చేసిన చరిత్రను ప్రజలు ఎవరూ మర్చిపోలేరని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. కుట్ర పూరిత రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.

# ప్రజలంటే జగన్‌కు అసహ్యం

**ఆయన తీరే ఇందుకు నిదర్శనం**

**బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్ గౌరవ అధ్యక్షుడు**

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు**

**అమరావతి, జూన్ 3 (నినాదం) :** గంజాయి వ్యాపారులు, డ్రగ్ డీలర్లు, బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తే బాగుంటుందేమో అని పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు. గంజాయి అమ్మడం, ఆడపిల్లలను వేధించడం నేరం కాదన్నట్లుగా జగన్ మాటలు ఉన్నాయన్నా రు. తాజాగా జగన్ వ్యాఖ్యలపై స్పందించారు. గతంలో మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టార న్నారు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలం టే జగన్‌కి కోపం రోజురోజుకూ పెరిగిపోతోం దని ఆరోపించారు. ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డికి విపరీతమైన అసహ్యం కలుగుతోందని విమర్శించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి రౌడీ షీటర్లు, చైన్ స్నాచర్లు, బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి వ్యాపారు లకు మద్దతు ఇవ్వడం ఏమిటి? సభ్య సమాజం ఏమనుకుంటుందనే కనీస ఆలోచన జగన్‌కు లేదని మండిపడ్డారు. సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నాడని ప్రశ్నించారు. జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదని.. ప్రజాసేవకు పనికి రాదని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగింది. జగన్ సహచరులు, అనుచరులు, బంధువులు, మిత్రులు రాష్ట్రాన్ని దోచేశారు. కొందరు జైళ్లకు వెళ్తున్నారు. ఈ నేరాలకు సంబంధించిన ఆధారాలు అన్ని తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయి. తన పాలనలో జరిగిన నేరాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ చౌకబారు ఎత్తుగ డలు వేస్తున్నారు. పోలీసులపై హత్యాయత్నం చేస్తే వారిని సమర్థించారు. తెనాలిలో పోలీసులు వల్ల పెద్ద నేరం జరిగిన ట్లు మాట్లాడి, రౌడీలను పొగడడం జగన్‌కు సంస్కారం లేని తనాన్ని చూపిస్తుంది. గంజాయి విక్రయం, ఆడపిల్లల వేధింపు నేరాలు కాదన్న ట్లు ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజుని పోలీసులు కిరాతకంగా వేధించారు. ఇసుక దందా గురించి ప్రశ్నించిన వరప్రసాద్‌ను పోలీస్‌స్టేషన్‌లో శిరోముండనం చేసి అవమానించారు. ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేశారు. కేసు పట్టించుకోలేదు. ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడం, ఆడపిల్లల రక్షణ, గంజాయి నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అయితే, జగన్ ఈ ప్రయత్నాలను అడ్డుకుంటున్నారు. గతంలో మతాల మధ్య, ఇప్పుడు కులాల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నారు. విజయసాయిరెడ్డి వంటి పాత ముద్దా యిలు పక్కకు వెళ్లిపోయారు, కొత్త వారిని చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం..

**కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి**

**నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం**

**చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగిపోయింది**

**రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది**

**రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి**

**తెనాలి పర్యటనలో వైసిపి అధినేత జగన్ విమర్శలు**




**గుంటూరు, జూన్ 3 (నినాదం) :** కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని.. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. మా హయాంలో ప్రతీ వర్గానికి సంక్షేమం అందింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ నీరుగారింది. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద 3,600 కోట్ల రూపాయిలు బకాయిలు పేరుకుపోయాయి. విద్యారంగం పూర్తిగా నాశనమైంది. వైద్యరంగం దివాళా తీసింది. రైతు భరోసా లేదు. ఉచిత పంటల బీమా, ఈ–క్రాప్ లేదు. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఏమాత్రం మంచిది కాదు. ఎంత త్వరగా సాగనంపితే ప్రజలకు అంత మేలు. రేపు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నాం. ప్రతీ ఒక్కరూ ఈ నిరసనల్లో పాల్గొనాలి అని జగన్ పిలుపు ఇచ్చారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగ దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గొడవ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవ పడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు. అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన తర్వాతే ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా.. ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా?. పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారని జగన్ ప్రశ్నించారు. జగన్ వెంట అంబటి రాంబాబు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని తట్టుకోలేకే వెన్నుపోటు దినం

**ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు**

**భీమవరం, జూన్ 3 (నినాదం) :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలపై ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు కనిపించకూడదనే వైసీపీ నేతలు వెన్నుపోటు దినం చేస్తున్నారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లాలో మంతెన రామరాజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వెన్నుపోటు జగన్మోహన్‌రెడ్డి తాతా రాజారెడ్డి దగ్గర నుంచే ప్రారంభమైందని ఆరోపించారు. బీసీల దగ్గర నుంచి మైన్స్ రాజారెడ్డి లాక్కోవడం, బాబాయిని హత్య చేయడం అనేది వెన్నుపోటు– అనరా అని ప్రశ్నించారు. బాబాయ్, చెల్లి, కుటు–ంబ సభ్యుల విషయంలో జగన్మోహన్‌రెడ్డి వెన్నుపోటు– పొడిచారని ఆరోపించారు. సంవత్సరం క్రితం ఆంధ్రప్రదేశ్‌లో దారుణమైన వాతావరణం ఉందని తెలిపారు. రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపిస్తామని మంతెన రామరాజు పేర్కొన్నారు.

## సైకోలను సిద్ధం చేస్తున్న జగన్

**మండిపడ్డ ధూళిపాళ్ల నరేంద్ర**

**అమరావతి, జూన్ 3 (నినాదం) :** జగన్ మరోసారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల శాసనసభ్యుడు వైఎస్ జగన్ తెనాలి పర్యటనలో పోలీసు వాహనం మీద ఎక్కి వికృత చేష్టలకు పాల్పడిన సైకో అని వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పైశాచిక సైకోలకు మద్దతు పలకడానికి వెళ్లేందుకు సిగ్గుండాలని ఫైర్ అయ్యారు. ప్రజలు దిక్కరించినా జగన్ వైఖరిలో మార్పు లేదన్నారు. జగన్ లాంటి వ్యక్తులు ప్రజల్లో తిరిగే నైతిక హక్కు, ప్రజాస్వామ్యంలో ఉండే హక్కు లేదన్నారు. జగన్ 2.0 చూపిస్తానంటూ సైకోలను ఉసిగొల్పి అరాచకాలను మళ్ళీ మొదలెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పోలీసుల వాహనం మీద హాల్‌చల్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

## మచిలీపట్నంలో 'భైరవం' టీమ్ సందడి



**మచిలీపట్నం, జూన్ 3 (నినాదం) :** మచిలీపట్నంలో 'భైరవం' టీమ్ సందడి చేసింది. నటులు మంచు మనోజ్, నారా రోహిత్, దర్శకుడు విజయ్ కనకమేడల పట్టణానికి వచ్చారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా మంగళవారం ఉదయం నిర్వహించిన 2కె రన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరితో కలిసి వారు ప్రారంభించారు. పట్టణంలోని కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీ టాకీస్ వరకు రన్ కొనసాగింది. సినీ నటులను చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ మచిలీపట్నం రావడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ పోర్టు నిర్మిస్తున్న సీఎం చంద్రబాబుకు సెల్యూట్ అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పర్యాటకశాఖ కీలకమని నారా రోహిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పహల్గాం తీవ్రవాదులకంటే ప్రమాదకరం

**వైసిపి ప్రభుత్వాన్ని జూన్ 4న ప్రజలు సమాధి చేశారు**

**టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ విమర్శ**

**విజయవాడ, జూన్ 3 (నినాదం) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో అనేక మార్పులు వచ్చాయని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గత ఐదేళ్లు ఫ్యాక్షన్ మెంటాలిటీ కలిగిన వ్యక్తి రాష్ట్రాన్ని పాలించారని.. వైసీపీ హయాంలో రాష్ట్రంలో అరరాచక,విధ్వంస పూరిత పాలన సాగిందన్నారు. జగన్ ప్రభుత్వానికి జూన్ 4 న రాష్ట్ర ప్రజలు సమాధి చేశారని చెప్పారు. వైసీపీ వెన్నుపోటు దినం చేయటం కన్నా సంవత్సరీకం చేసుకోవాలని.. జగన్ లాంటి దౌర్భాగ్య పాలనను చూసి ప్రజలు గత యేడాది జూన్ 4 న పిండం పెట్టారన్నారు. జగన్ వెన్నుపోటుకు ప్రతిరూపం.. సీఎంగా ఉంటూ పులివెందులకు త్రాగునీరు ఇవ్వలేని వెన్నుపోటుదారుడు జగన్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎత్తుకుని పెంచిన బాబాయిన హత్య చేయించిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. బాబాయి వివేకా కుటుంబానికి వెన్నుపోటు పొడిచినవాడు జగన్ అని వ్యాఖ్యానించారు. ఆస్తి కోసం తల్లికి చెల్లికి వెన్నుపోటు పొడిచారన్నారు. జగన్ పహల్గాం తీవ్రవాదులకంటే ప్రమాదకరమైన వ్యక్తి.. డబ్బుకోసం అధికారం కోసం ఎంతటి దారుణానికైనా ఒడుగడతాడు. అరకు ఏజెన్సీలో కాఫీ తోటలు నరికి గంజాయి పండించిన ఘనత జగన్ ది. తెనాలిలో గంజాయి ముఠాలను పోలీసులు కట్టడి చేస్తే అదికూడా జగన్ రాజకీయం చేయాలని చూస్తున్నాడు. గంజాయి ముఠా సభ్యులను,రౌడీ షీటర్ల ను పరామర్శించటానికి జగన్ వెళు తున్నాడు అంటే ప్రజలు ఆయన మనస్తత్వం అర్థం చేసుకోవచ్చు. జగన్ అసలు రాజకీయ నాయకుడేనా? ప్రజాస్వామ్యంలో జగన్ లాంటి వ్యక్తి రాజకీయాలు చేయటానికి అర్హుడా అని అడుగుతున్నా... రేపు వైసీపీ ప్రథమ వర్ధంతి.. రాష్ట్ర ప్రజలకి జగన్ ధరిద్రం వదిలిన రోజు.. అన్ని స్కాం లకు తాడేపల్లి ప్యాలస్ అడ్డాగా కనిపిస్తుంది.. త్వరలో జగన్ అరెస్టు అవ్వటం ఖాయం. అని ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యానించారు.

## తుని కేసును తిరగదోడే ఆలోచన లేదు


**అప్పీల్‌కు వెళ్లే యోచనను విరమించుకున్న ప్రభుత్వం**

**అమరావతి, జూన్ 3 (నినాదం) :** తుని ఘటనలో నమోదైన కేసును తిరగదోడే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసిం ది. కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచన లేదని తెలిపింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి రాగానే అప్పీల్ ఆలోచన విరమించు కోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఈ ఫైల్ నడిచిందనే అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. కేసుపై ఆర్పీఎఫ్ సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్లు అధికారులు గుర్తించారు. సున్నితమైన ఇలాంటి అంశాల పై అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని అధికారు లను ప్రభుత్వం హెచ్చరించింది. ప్రభుత్వ ఆదేశాలతో జీవోను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. కేసుపై ఆర్పీజీ సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్టు గుర్తించింది. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. దీనికి సంబంధించి ఎవరు బాధ్యులు అనేదానిపై పరిశీలన చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. తుని కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే ఆలోచన ప్రభుత్వానికి లేదు అని అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు.

## రామేశ్వరంనకు ప్రత్యేక రైలు

**హైదరాబాద్, జూన్ 3 (నినాదం) :** తమిళనాడులో ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామేశ్వరం వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. చర్లపల్లి – రామనాథపురం మధ్య ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు పేర్కొంది. చర్లపల్లి–రామనాథపురం (07695) రైలు ఈ నెల 11 నుంచి 25 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని చెప్పింది. అలాగే, రామనాథపురం నుంచి చర్లపల్లి (07696) రైలు ఈ నెల 13 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం రైలు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, చెన్నై ఎగ్మోర్, చెంగల్పట్టు, విల్లుపురం, చిదంబరం, సిర్కాజీ, మయిలదుతురై, తిరువూర్, తిరుతురైపూండి, అదిరంపట్టణం, పుదుకొట్టై అర్ణతాంగి, కారైకుడి, శివగంగ, మానమాదురై స్టేషన్లలో రైలు ఆగుతుందని పేర్కొంది. రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉన్నాయని వివరించింది.

## శ్రీవారిమెట్టు వద్ద దివ్యదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లు తాత్కాలికంగా మార్పు




**తిరుమల, జూన్ 3 (నినాదం) :** శ్రీవారిమెట్టు వద్ద ఇచ్చే దివ్యదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లను తాత్కాలికంగా అలిపిరిలోని భూదేవి కాంప్లెక్సుకు మార్చాలని తితిదే నిర్ణయించింది. ఈమేరకు నూతన కౌంటర్లు శుక్రవారం సాయంత్రం నుంచి భూదేవి కాంప్లెక్స్‌లో అందుబాటులోకి రానున్నాయి. ఈనెల 6వ తేదీ సాయంత్రం నుంచి టోకెన్ల జారీ ప్రక్రియ.. టోకెన్ల లభ్యత మేరకు ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ప్రారంభం కానుంది. ఆధార్‌కార్డు చూపించి దివ్యదర్శనం టోకెన్లు పొందిన భక్తుల శ్రీవారి మెట్టులోని 1200వ మెట్టు వద్ద స్కాన్ చేసుకోవాల్సి ఉంటుంది. శనివారం శ్రీవారి దర్శనం కోసం శుక్రవారం సాయంత్రమే దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేస్తారు. ఇదే సమయంలో ఎస్ఎస్‌డీ (సర్వదర్శనం) టోకెన్లు కూడా అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో నిర్దేశించిన కౌంటర్లలో అందిస్తారు. భక్తుల రద్దీ నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ, జిల్లా పోలీసులు సమన్వయంతో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు.

## డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**• కమిషనర్‌ను కలిసిన 55వ డివిజన్ సుధాకర్**



**ఖమ్మం,జూన్ 3 (నినాదం న్యూస్):** ఖమ్మం నగర పరిధిలోని55 డివిజన్ లో ఉన్న ప్రజానీకం లక్షలాది రూపాయలు కార్పొరేషన్ కి పనుల రూపంలో డబ్బులు చెల్లిస్తున్న, కనీస అవసరాలు తీర్చకుండా అధికారులు కాల యాపన చేస్తుందని డివిజన్ ప్రజలు మండిపడు తున్నారు. ఈ కోవలోనే మంగళవారం స్థానిక కార్పొరేటర్ (శ్రావణి భర్త) మోతారపు సుధాకర్ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ను కలిసి డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో ప్రతిపక్ష లో ఉన్న కార్పొరేట్ డివిజనల్ సైతం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని ఆయన అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రతిపక్ష నాయకులు సారధ్యం వహిస్తున్న డివిజన్లో అభివృద్ధి పనులు నిర్వహించకుండా అధికారులు కాలయాపన చేస్తారని ఆయన అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఈ విషయాలపై దృష్టి సారించి ప్రతిపక్ష నాయకుల డివిజన్లో సైతం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు శివానందయ గారు,జగదీశ్, కృష్ణారావు, వీరయ్య, గోపాలరావు,రంజిత్,ప్రసాద్, నరేష్ పాల్గొనడం జరిగింది.

## నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటుతో రైతుల్లో ఆనందోత్సాహాలు

**• తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి**



**నిజామాబాద్ (ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి భవనం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడంతో పసుపు రైతుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతోందని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని జాతీయ పసుపు బోర్డు ఏర్పాటును స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేత ప్రకటన చేయించి మంజూరు చేయించడం హర్షించదగిన విషయమన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ దానికి ప్రత్యేకంగా కార్యాలయ భవనం లేకపోవడంతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు చేసిన విజ్ఞప్తి మేరకు సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు స్పందించి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి భవనాన్ని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం హర్షించదగ్గ విషయమని, జాతీయ పసుపు బోర్డు కార్యాలయ భవనం ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రెస్టేజ్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

**• వివరాలు వెల్లడించిన హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రతిమ రాజ్**




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్):** ప్రెస్టేజ్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యురాలు డాక్టర్ ప్రతిమ రాజ్, నెఫ్రాలజీ వైద్యులు మోసిన్ లు తెలిపారు. మంగళవారం ప్రెస్టేజ్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామానికి చెందిన నవీన్ (35) శరీరంలోని ప్రధానమైన అవయవాలైన కిడ్నీ, లివరు, ఊపిరితిత్తులు, గుండె, నాడీ వ్యవస్థ పనిచేయకపోవడంతో ఆసుపత్రికి తీసుకువచ్చారు.కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తిని కుటుంబసభ్యులు చావు బతుకుల మధ్య చివరి నిమిషంలో ప్రెస్టేజ్ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. ఆసుపత్రి వైద్యులు రోగి చికిత్స పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ చూపి సకాలంలో వైద్యం అందించి రోగి ప్రాణాలు కాపాడారన్నారు. వైద్యులు అందించిన సేవల పట్ల రోగి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. లక్షల్లో ఒకరికి మాత్రమే నరాల బలహీనతకు సంబంధించిన గులియం బ్యారీ సిండ్రోమ్ అనే వ్యాధి సోకుతుందని నవీన్ అనే పేషెంట్ కు ఈ వ్యాధి సోకడం విచారకరమన్నారు. గుండె కిడ్నీ నరాల బలహీనత వంటి ప్రధానమైన అవయవాలతో బాధపడుతున్న నవీన్ కు మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. డయాలసిస్ తో కిడ్నీ ఫంక్షనింగ్ చేయడంతో పాటు నరాల బలహీనత, హార్ట్ ,కిడ్నీ, లివర్ ఫంక్షన్ ను మెరుగుపరచామని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో పూర్తి ఆరోగ్యంతో మంగళవారం సాయంత్రం డిశ్చార్జ్ చేశామని ప్రతిమ రాజ్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు వినోద్,డైరెక్టర్ కైఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## స్వామీజీ ఆశ్రమానికి నిప్పు పెట్టిన ఆగంతకులు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్):** మోపాల్ మండలం సిర్పూర్ గ్రామ శివారులోని 62 సర్వే నెంబర్లు అవధూత నిర్మాణానంద స్వామి ఏర్పాటు చేసుకున్న ఆశ్రమానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. సోమవారం అర్ధరాత్రి ఆగంతకులు నిప్పు పెట్టి తగలబెట్టడం పట్ల స్వామీజీ భక్తజనం ఆందోళనకు గురవుతున్నారు. సంబంధిత భూమిని కబ్జా కోసమే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని స్వామీజీ భక్తులు మోపాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.


## మురుగునీరు రోడ్లపై పారకుండా చర్యలు తీసుకోండి



**అల్వాల్, జూన్ 3 (నినాదం న్యూస్):** మురుగునీరు రోడ్డుపై రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. సంపత్ చిత్తారి కాలనీ వాసుల పిలుపు మేరకు కాలనీ సందర్శించి సమస్య అడిగి తెలుసుకున్నారు. సమస్య వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ మేనేజర్ చారి, శేఖర్, నాయకులు ఇమ్రాన్, సాజిత్, శోభన్, జావిద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

**• మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్**



**చేవెళ్ల, జూన్ 03 (నినాదం న్యూస్):** ప్రైవేటు పాఠశాలల దోపిడిని అరికట్టాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్ పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోమాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ మీడియాతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్య సంవత్సరానికి ముందే పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు,పెన్నులను అమ్ముతూ విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తున్నారు. యదేచ్చగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు, అధిక ఫీజులు, అడ్మిషన్ పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలను గుర్తింపును రద్దు చేయకుండా విద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఎంఈఓ, డిఇఓ లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా , పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం అనేక ప్రైవేటు పాఠశాలలో పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్నాయి అన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విద్యధికారుల తీరు మారటం లేదని అన్నారు. ఎన్ని సమస్యలను విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సరైన సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని , ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించి, ఈ సంవత్సరమైనా ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులందరికీ పుస్తకాలు, పాఠశాల దుస్తులు సకాలంలో అందించాలని కోరారు.

# విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు

**• ప్రతి గ్రామంలో వల్నరబుల్ ప్రాంతాలు, రిలీఫ్ సెంటర్ గుర్తించాలి**

**• జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి)పై కలెక్టర్ సమీక్ష**




**ఖమ్మం, జూన్3(నినాదం న్యూస్):**విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి) సమావేశంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్డిఆర్ఎఫ్ బృందంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి గత సంవత్సరం వరదల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను ఎంపీడీఓలు మండలాల వారీగా, పట్టణాలు, నగరాలలో మున్సిపల్ కమీషనర్లు గుర్తించి అక్కడ ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులు పరిశీలించి రిపోర్ట్ అందించాలని తెలిపారు. జూన్ 15 నుంచి మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, నదీ ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. వర్షాల ఉధృతి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు. వరద ఉధృతి మేరకు ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే హెచ్చరిక ప్రకారం ప్రభావిత మయ్యే సంబంధిత ప్రాంతాల అధికారులు అప్రమత్తం కావాలని, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు పకడ్బందీ వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాద హెచ్చరికలు ఎప్పటికప్పుడు గ్రామ స్థాయికి చేరుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆపద మిత్రలు గ్రామ గ్రూపులలో ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 300 మంది ఆపద మిత్రలకు విపత్తు నిర్వహణ నిమిత్తం 12 రోజుల పాటు శిక్షణ అందించామని, వీరి సహకారంతో ప్రజలకు సహాయ కార్యక్రమాలు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి మండల కేంద్రంలో విపత్తు నిర్వహణ మేనేజ్మెంట్ ప్రణాళిక రూపకల్పనపై ఆపద మిత్రలు, అంగన్వాడి, ఆశా, పంచాయతి కార్యదర్శి, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయ సమావేశం గురువారం నాడు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, కూలిపోవడానికి దగ్గరగా ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించి, అక్కడ అవసరమైన బాత్ రూమ్ మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు అవసరం ఉంటే కలెక్టరేట్ ద్వారా కాంటాక్ట్ చేయడం జరుగుతుందని, వరదల పరిస్థితులను కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం వారీగా గజ ఈత గాళ్లను మత్స్యశాఖ అధికారి గుర్తించాలని, ఆ వివరాలను గ్రామ స్థాయికి వాట్సాప్ గ్రూపుల ద్వారా చేర వేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పట్టణ పరిధిలో మున్సిపాలిటీలు విపత్తు నిర్వహణకు అవసరమైన బోటు, ఇతర సేఫ్టీ పరికరాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు అవసరమైన పరికరాలు ముందస్తుగానే పెట్టుకోవాలని, వైద్య శాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.త్రాగునీటి సరఫరాకు సంబంధించి వరదల సమయంలో ఎటువంటి అంతరాయాలు వస్తాయో, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. జూన్ 15 నుంచి జిల్లాలో నీటి వనరుల స్థితిగతుల వివరాలు కూడా ఎప్పటి కప్పుడు అందించాలని, చెరువులకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విపత్తులను దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన శాఖ పరిధిలో సిబ్బంది హెడ్ క్వార్టర్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వల్నరబుల్ ప్రాంతాల్లోనీ ఇండ్లకు ముందస్తుగా జిప్ లాక్ బ్యాగ్ అందించి ముఖ్యమైన సర్టిఫికెట్, కాగితాలు, డబ్బులు, నగలు అందులో భద్రపర్చుకొనే విధంగా తెలియజేయాలని అన్నారు.ప్రతి ఆపద మిత్రకు అవసరమైన సేఫ్టీ లైఫ్ జాకెట్ అందుబాటులో పెట్టాలని కలెక్టర్ సూచించారు. వరదల సమయంలో ఉపయోగపడే విధంగా అవసరమైన లైఫ్ జాకెట్ స్టాక్ ఏర్పాటు చేసుకోవాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ పని చేయాలని, 1077 నెంబర్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ లో పనిచేసే సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులు కేటాయించాలని అన్నారు.

ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలకు తక్షణ స్పందన, సహాయం రెవిన్యూ శాఖ నుంచి వస్తుందని,అత్యవసర ఎమర్జెన్సీ పరిస్థితులలో ప్రజల ప్రాణాల సంరక్షణకు పోలీసు అధికారులు సైతం పూర్తి స్థాయిలో కృషి చేస్తారని అన్నారు. పోలీస్ అధికారులు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదల, ఇతర విపత్తుల సమయంలో నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సమయంలో తప్పుడు కమ్యూనికేషన్ జరగకుండా జాగ్రత్త వహించాలని, లోతట్టు ప్రాంతాల్లో ఎంత మంది ప్రజలు నివసిస్తున్నారు ముందుగా గుర్తించాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి ఖమ్మం నగరంలో 12 డివిజన్ లను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి అక్కడ నష్ట నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి వార్డు లో 20 మంది వాలంటీర్లను గుర్తించి విపత్తు నిర్వహణ శిక్షణ అందించామని అన్నారు. రిలీఫ్ సెంటర్లను గుర్తించి అక్కడ అవసరమైన మౌళిక పరిస్థితులు కల్పిస్తున్నామని, డివిజన్ వారీగా అందుబాటులో ఉన్న గజ ఈతగాళ్ల జాబితా సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. నగరంలో ప్రమాదంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ల తొలగింపుకు చర్యలు చేపట్టామని అన్నారు.

లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి గురువారం మండల/ మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించే సమావేశంలో వల్నరబుల్ గ్రామాల సంఖ్య ఆధారంగా అవసరమైన లైఫ్ జాకెట్ వివరాలు, ప్రతి మండలంలో ఏర్పాటు చేసే రిలీఫ్ సెంటర్ జాబితా వివరాలను అందించాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి వల్నరబుల్ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, పశువులకు సంబంధించి కూడా వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి వాటిని సురక్షితంగా తరలించేందుకు గల అవకాశాలపై రిపోర్ట్ తయారు చేయాలని అన్నారు. విపత్తు సమయంలో ఎలా వ్యవహరించా లి, ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, విపత్తు జరిగినప్పుడు ఎలా రెస్పాండ్ కావాలి అనే విషయమై ముందస్తుగా కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు, సంబంధిత అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు, అలాగే విపత్తు సమయంలో తాము ఎలా సహాయ పడతామో అనే అంశాలపై ఎన్డిఆర్ఎఫ్ బృందం ఇన్స్ పెక్టర్ గౌతమ్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ , జడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఎన్డిఆర్ఎఫ్ బృందం ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె.జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**ఖమ్మం,జూన్ 3(నినాదం న్యూస్):** నాయకులు రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలను పరిమితం చేసి,ఆ తర్వాత సమయానంతా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి,అన్ని వర్గాల సంక్షేమానికి కేటాయిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది.ఇనుగుర్తి,దాని పరిసర గ్రామాలకు చెందిన వేలాదిమంది హర్షధ్వానాలు,జైభీమ్ నినాదాల మధ్య ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్,ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి,లోకసభ సభ్యులు బలరాం నాయక్,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,ఎమ్మెల్యేలు మురళీనాయక్, డాక్టర్ రాంచంద్రనాయక్, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత జరిగిన సభకు హాజరైన అతిథులపై గ్రామస్తులు, బాలబాలికలు పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. అతిథులకు ఎంపీ రవిచంద్ర తమ్ముడు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, మహనీయులు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన అందరివారని స్పష్టం చేశారు.అంబేద్కర్ లేని రాజ్యాంగాన్ని మనం ఊహించలేమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని,అభ్యున్నతిని ఆకాంక్షించిన గొప్ప సామాజిక విప్లవకారులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు,మాల మహానాడు అధ్యక్షుడు లింగాల రవికుమార్, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ రాంమూర్తి,పిల్లి సుధాకర్, సావిత్రమ్మ , సునీత, నాగరాజు, ఎల్లయ్య,వెంకన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.ఇనుగుర్తిలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు ఎంపీ వద్దిరాజు తన సోదరులు కిషన్, దేవేందర్, వెంకటేశ్వర్లతో కలిసి చేయూతనందించారు.

## సీజన్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**• డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయ్**



**ఖమ్మం,జూన్ 3(నినాదం న్యూస్):** సీజన్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండి ప్రజలకు కావలసిన సలహాలు సూచనలు అందించాలని డిఎంహెచ్వో డాక్టర్ కళావతి భాయ్ అన్నారు. మంగళవారం ఖమ్మం అర్బన్, యూ.పి.హెచ్.సి, శ్రీనివాస్ నగర్‌లో ఉన్న పీహెచ్‌లను సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.యూ.పి.హెచ్.సి. కి వచ్చిన పేషంట్లతో మాట్లాడి డాక్టర్ విధుల్ని గమనించారు.ఫార్మసి ఆఫీసర్, నర్సింగ్ అఫీసర్ల డ్యూటి చార్ట్ ను పరిశీలించారు. ల్యాబొరేటరీలోకి వెళ్లి ల్యాబ్ టెక్నీషియన్ చేస్తున్న పరీక్షల్ని పరిశీలించారు. ఆశ దేసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆశలు, ఏ.ఎన్.ఎం.లకు రాబోయేవానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనా కల్పించారు. జూన్ నుండినవంబర్ వరకు దోమల సంక్రమణ కాలం కాబట్టి దోమల ద్వారా వచ్చేవ్యాధులు మలేరియ, డెంగీ, ఫైలేరియ, మెదడువాపు, చికెన్ గునియా మొదలైనవ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని, దోమల నివారణ చర్యల గురించి ప్రజలలో ఎక్కువగా అవగాహన కల్పించాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండాజాగ్రత్తలు తీసుకోవాలని, మురికి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని,అర్బన్ మలేరియా వారితో కో ఆర్డినేషన్ లో వుండి దోమ లార్వా నివారణచర్యలు చేపట్టాలని, దోమలు ఎక్కువగా వున్న ప్రాంతాల్లో సాయంకాలం పూటఫాగింగ్ యంత్రంతో దోమల నివారణ చేపట్టాలని, ప్రతి మంగళవారం, శుక్రవారంవారానికి రెండు రోజులు తప్పక డ్రైడే ప్రజల భాగస్వామింతో నిర్వహించాలని, జ్వరం వచ్చిన వారికి రక్తపూతలు సేకరించి, ల్యాబ్ పరీక్షలు నిర్వహించిపాజిటివ్ వచ్చిన కేసులకు వెంటనే చికిత్స మొదలు పెట్టాలని, డెంగీ పాజిటివ్కేసును ప్రైవేట్ ఆసుపత్రి వాళ్లు తప్పక ఎలీసా టెస్ట్ ద్వారా పాజిటివ్ వస్తేనే,పాజిటివ్ కేసుగా గుర్తించి చికిత్స అందించాలని, డెంగీ వ్యాధి పట్ల ప్రజలకుఅవగాహన కల్పించి ప్రజల్లో వున్న భయాలను, అపోహలను దూరం చేయాలనీ,ఆశ కార్యకర్తలు వానకాలం సీజన్ మొదలైన వెంటనే ప్రజలకు మునిసిపాలిటీనల్లాల ద్వారా వచ్చే వర్షపు కొత్త మంచినీటిని కొన్ని రోజులు వేడిచేసి చల్లార్చితాగమని చెప్పాలని, ఆ విధంగా చేయడం వల్ల వాంతులు, విరేచనాలు, జీర్ణకోశవ్యాధులు రాకుండా ముందస్తుగా నివారించవచ్చని, ఆశలు,ఏ.ఎన్.ఎం.లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది విధుల్ని పర్యవేక్షణ చేయాలనీ, విధుల పట్ల నిర్లక్ష్యంగా వున్నవారిపట్ల సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. డి.ఎం.హెచ్.వో. వెంట ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు ఆశ మంత్లీమీటింగ్ లో పాల్గొని అసంక్రమిత వ్యాధులు హైపర్ టెన్షన్, మధుమేహం,క్యాన్సర్, ఆక్సిడెంట్ల గురించి, తీసుకోవలసిన నివారణ చర్యల గురించివివరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. శ్రేష్ఠ, యూ.పి.హెచ్.సి. కో-ఆర్డినేటర్ బాబు, పి.హెచ్.సి. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌యూబీ నిధుల కోసం ఎస్సీకి వినపత్రం అందజేత



**అల్వాల్, జూన్ 3 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ రైల్వే గేటు వద్ద ఆర్యుబి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ తెలిపారు. మంగళవారం గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణం కోసం ఎలక్ట్రికల్ ఆధునీకరణ నిధుల కోసం అంచనా వ్యయం సిద్ధం చేయాలని ఎలక్ట్రికల్ ఎస్సీ ప్రతిమ ను ఉప్పల్లో కలిసి వినతిపత్రం చేసినట్లు కార్పొరేటర్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎస్సీ ప్రతిమ విద్యుత్ ఆధునీకరణకు అంచనా వ్యయం సిద్ధం చేస్తానని తెలిపారు. అనంతరం రైల్వే టెక్నీషియన్ షేక్ అన్వర్ కలిసి వినతిపత్రం సైతం అందజేసినట్లు తెలిపారు. నాయకులు మేకల రాము యాదవ్, నర్సింగ్, కిట్టు, కావాలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గ్రామీణ రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ



**ఆళ్లపల్లి, జూన్ 3 నినాదం న్యూస్ :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఆళ్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామీణ రైతులకు ఏవో అనిల్ కుమార్ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వంశి, రైతులు పెండకట్ల పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘరానా దొంగల ముఠా అరెస్ట్


**• 15 తులాల బంగారు సొత్తు, వాహనాలు స్వాధీనం**

**• పరారీలో ముగ్గురు నిందితులు**




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 03( నినాదం న్యూస్) :** హైదరాబాద్ తో సహా వివిధ ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 15 తులాల బంగారు సొత్తు, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిజామాబాద్ సిపి సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. ఇటీవల ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని వరుస చోరీలకు పాల్పడుతున్న కేసులపై విచారణ చేపట్టారు. హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ అమీర్ అనే వ్యక్తి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలువురిని పరిచయం చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు సిసి ఫుటేజీ ఆధారంగా మహమ్మద్ అమీర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా వరుస చోరీల సంఘటనలు తెలుగులోకి వచ్చాయన్నారు. నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పక్కా ప్రణాళికతో 8 మంది దొంగల ముఠాను అదుపులోకి తీసుకొని విచారించగా మొత్తం 24 దొంగతనాల కేసులు నిజామాబాద్ లో చేసినట్లు విచారణలో అంగీకరించినట్లు తెలిపారు. చోరీకి పాల్పడగా వచ్చిన సొత్తును షేక్ వసీం కు ఇచ్చేవారని అయినా తనకు పరిచయం ఉన్న మల్కాపూర్ కు చెందిన మోహన్ కు అమ్మేవాడని, అలా వచ్చిన నగదును అందరూ కలిసి పంచుకునేవారని సిపి తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో మొహమ్మద్ అమీర్ తో పాటు నిజామాబాద్ జిల్లాకు చెందిన మహమ్మద్ అబ్దుల్, షేక్ వాసిం,, సయాద్ రియాజ్, జావిద్ ఖాన్, షేక్ సోహెల్, ఎండి ఆసిఫ్, మాలోత్ మోహన్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని వెల్లడించారు. వీరిలో షేక్ సోహెల్ గతంలో ఏడు కేసులలో నిందితుడిగా ఉన్నాడని ఇతనిపై హత్య కేసు కూడా ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మొహమ్మద్ అమీర్ 21 నిందితుడుగా ఉన్నట్లు తెలిపారు. నిజామాబాద్, నిర్మల్,కామారెడ్డి, హైదరాబాద్ ప్రాంతాలలో మొత్తం 39 కేసులు ఈ ముఠా పై నమోదైనట్లు సిపి పేర్కొన్నారు. నిందితుల నుండి 15 తులాల బంగారం గొలుసులు, షిఫ్ట్ డిజైర్ కార్, పల్సర్ బైక్, హెూండా షైన్ బైక్, ఫ్యాషన్ ప్లస్ బైక్ లను స్వాధీన పరుచుకున్నట్లు సిపి తెలిపారు. దొంగల ముఠా ను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, ఆరవ టౌన్ ఎస్ఐ వెంకట్రావు, తదితర సిబ్బందిని సిపి అభినందిస్తూ క్యాష్ రివార్డులను బహుకరించారు.

## ఘనంగా లక్‌పతి నాయక్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, జూన్ 3 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా, కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జర్పుల లక్పతి నాయక్ గారి"లి జన్మదిన వేడుకలు కడ్తాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జర్పుల లక్పతి నాయక్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. జర్పుల లక్పతి నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నాయకులతో ఘనంగా కేక్ కట్ చేసి ఆయనకు కలిసి పూలమాలలతో, శాలువాలతో సత్కరించి, పూలే బొకే అందజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమంగల్ మార్కెట్ చైర్ పర్సన్ యాట గీతనరసింహ, అమంగల్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమ నాయక్,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హనుమా నాయక్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిఖ్య నాయక్, డిసిసి అధికారి ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి,అమంగల్ మార్కెట్ డైరెక్టర్ నరేష్ నాయక్, కడ్తాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్చనాయక్,మాజీ సర్పంచ్ లు రాములు నాయక్,మోతియా నాయక్,పాండునాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాంగిర్ బాబా, అశోక్, లక్ష్మయ్య, లక్ష్మణ్ నాయక్, వెంకటేష్, జాంగిర్, యాదయ్య, టిక్లాల్, లచ్చు, రాజు, రవి, లక్ష్మణ్, సక్రు, హరిలాల్,షాబుద్దీన్, నాగేష్, శ్రీకాంత్, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, యువకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుతల రామాయణ కళాకారులకు సన్మానం



.మల్హర్ జూన్ 03 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం రావులపల్లి(దబ్బగట్టు)లో ప్రదర్శిస్తున్న చిరుతల రామాయణం పాత్రదారులకు శాలువలతో సన్మానం చేసిన మాజీ ఎంపీటీసీ అవిర్నేని ప్రకాష్ రావు ఆయన వెంట ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అవిర్నేని రూపేష్ రావు, మేచినేని ఆగరావు, రెవెల్లి లింగయ్య, లింగన్నపేట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్) : తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన నూతన భారతి రెవెన్యూ చట్టం 2025 రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సూచించారు. జూన్ 3 నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం గరిడేపల్లి మండలంలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఇప్పటికే రెవెన్యూ సర్వీసులు నిర్వహించామని అన్నారు. దరఖాస్తుల విచారణకు వచ్చిన అధికారులకు గ్రామస్థాయిలో రైతులు ప్రజలు సహకరించాలని కోరారు. నేటి సదస్సులో 91 దరఖాస్తులు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చామంతి , సిడి వివి అప్పారావు ఆర్డీవో వేణుమాధవ్ డిపిఓ యాదయ్య ,తహసిల్దార్ హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## సోదర భావంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలి : డి.ఎస్.పి ప్రసన్నకుమార్



.సూర్యాపేట ప్రతినిధి జూన్ 3 (నినాదం న్యూస్): సోదర భావంతో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను కుల మతాలకు అతీతంగా జరుపుకోవాలని డిఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. మంగళవారం సూర్యపేట జిల్లా కేంద్రంలోని కిరాణా మర్చంట్ ఫంక్షన్ హాలులో జిల్లా ఎస్పీ నరసింహ ఆదే శాల మేరకు పీస్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంత వాతా వరణంలో పండగలు జరుపుకోవాలని మత కలహాలను సృష్టించే విధంగా సోషల్ మీడియా లో పోస్టులు పెట్టకూడదని సూచించారు . చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఎమ్మార్వో కృష్ణయ్య ,వెహికల్ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ రెడ్డి, ఎస్సైలు ఏడుకొండలు, సైదులు ,ఆంజనేయులు, ప్రవీణ్, ట్రాఫిక్ ఎస్సై సాయిరాం, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలపై అవగాహన



.ఎల్కతుర్తి మే 3 (నినాదం న్యూస్): ఎల్కతుర్తి రైతు వేదికలో వ్యవసాయ అధి కారి రాజకుమార్ అధ్యక్ష తన ప్రొఫెసర్ జయ శంకర్ విశ్వవిద్యాలయం వారి ఆధ్వ ర్యంలో మేలైన విత్తనాల అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీబీ డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ వ్యవసాయదారులు పండించే పంటలకు మేలైన చీడపీడలకు తట్టుకుని ఎక్కువ దిగుబడులను వచ్చే నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలియజేసినా రు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం నుండి తెచ్చిన వరి వంగడాలు మరియు కంది విత్తనాలు గ్రామానికి ఇద్దరు రైతులను ఎంపిక చేసుకుని పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అనుష . ఏ ఈ ఓ లు తిరుపతియాదవ్. పూర్ణ. చందు. అంజలి. మరియు అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాలోత్



డోర్నకల్/మరిపెడ జూన్ 03 (నినాదం న్యూస్): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని కు టుంబ సమేతంగా దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయ క్, ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ ఏడుకొండల వెంకటేశ్వ రుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం, డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలు కోరుకున్న కోర్కెలు తీరే విధంగా ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బాలు నాయక్



.చింతపల్లి, జూన్ 3 (నినాదం న్యూస్): దేవర కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంగ ళవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యా దపూర్వ కంగా కలిశారు. దేవరకొండ నియో జక వర్గంలో 200 కోట్ల రూపాయ లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలును మంజూరు చేయడం పట్ల ఆయన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియ జేశారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని ఆయన కొనియాడారు. ఆయనతోపాటు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫౌండేషన్ విత్తనాల పంపిణీ



చింతపల్లి, జూన్ 3 (నినాదం న్యూస్): రైతులు అధిక దిగుబడి సాధించడానికి ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ప్రతి గ్రామానికి ఫౌండేషన్ విత్తనాలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల యం నుంచి వివిధ పంటల ఫౌండేషన్ విత్తనాలను డాక్టర్ సుకృత్ మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక రెవెన్యూ గ్రామంలోని ముగ్గురు రైతులకు ఫౌండేషన్ విత్తనాలను పంపిణీ చేశారు. ఫౌండేషన్ విత్తనాల పంపిణీలో భాగంగా కే ఎన్ ఎం.1638 వరి రకం 10 కిలోల విత్తనాల సంచి, ఎం జి జి 385 పెసర రకం మూడు కిలోల సంచులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ విత్తనాల వినియోగంపై సమగ్రంగా రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి శ్రావణ కుమారి, ఏ ఇ ఓ. లు నరసింహ, మధు, మౌనిక, అనంతలక్ష్మి,శ్రీలత, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పేదల సొంతింటి కల సాకారం

- టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



.నర్సంపేట,జూన్ 3 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతయింటి కల నెరవేరుతుందని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 334 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట మాధవరెడ్డి ఆదేశాల మేరకు నేడు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన 334 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.గత 10 సంవత్సరాలు బీఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండి నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు ఇవ్వలేదన్నారు. అభివృద్ధిని మరిచి పరిపాలించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విడుదలవారీగా అమలు చేస్తుందని రామానంద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, 5వ వార్డు అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 11వ అధ్యక్షులు వడ్డే కుమార్ స్వామి, 13వ వార్డు ఇన్చార్జ్ శ్రీరామ రోజా రాణి, 13వ వార్డు అధ్యక్షులు కొల్లూరి రాజు, 18వ వార్డు అధ్యక్షులు గడ్డమీది తిరుమల్, 23వ పెద్దపల్లి శ్రీనివాస్, 24వ వార్డు అధ్యక్షులు కోల చరణ్ గౌడ్, కోల వెంకటేశ్వర్లు, దేవుండ్ల రాంబాబు, కొలువుల వెంకటేశ్వర్లు, టాకరాజు, కొప్పు అశోక్, ధోని చేరాలు, జన్ను మురళి, చింతల క్రాంతి రెడ్డి, మేడం కుమార్, నాడెం కన్నా, ఎడ్ల మధుకర్, పున్నం రాజు, మోటం రజిత, మానగాని సప్న, దూసరి కరుణాకర్, బత్తుల రవి, గద్ద అఖిల్, ఎండి సల్మా, సంగేపు తేజ, దేశి సాయి పటేల్, కోమండ్ల గణేష్, నీరటి శివ, సాంబరాతి సుమన్, దేశి సందీప్ పాల్గొన్నారు.

## చోరీ జరిగిన ఏటీఎంను పరిశీలించిన ఎస్పీ



.హుజూర్ నగర్ జూన్ 02 ( నినాదం న్యూస్): సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో శని వారం అర్ధరాత్రి దొంగలు ఏటీఎంలోకి ప్రవేశించి షట్టర్ కిందికి దించి గ్యాస్ కట్టర్‌తో నగదు భద్రపరిచే ప్రాంతాన్ని కట్ చేసి ఏటీఎంలో భద్రపరిచిన సుమారు రూ.20 లక్షల నగదును దొంగిలించి పరారయ్యారు. కాగా ఏటీఎం చోరీకి సంబంధించి సోమవారం జిల్లా ఎస్పీ నరసింహ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దొంగతనం జరిగిన తీరు, కేసు దర్యాప్తుపై స్థానిక సీఐ చరమంద రాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడుతూ... నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఈ ఘటనకు సంబందించి ఏదైనా సమాచారం తెలిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అందుబాటులో ఉన్న సాంకేతికత ఉపయోగించి దొంగతనానికి పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించాలని ఆదేశించారు పట్టణంలోకి వచ్చి పోయే అన్ని మార్గాలలో సీసీ కెమెరాలు పరిశీలించి గత వారం రోజులుగా పట్టణంలోకి అనుమానిత వ్యక్తులు ఎవరైనా ప్రవేశించారా అనే కోణంలో లాడ్జిలు, రెస్టారెంట్స్, హోటల్స్,టీ స్టాల్, ఆటో స్టాండ్స్ నందు విచారించాలన్నారు. అనుమానితుల గురించి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. దొంగలను గుర్తించడానికి ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దొంగతనాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, వాణిజ్య సముదాయాలు, షాప్లు, పబ్లిక్ సర్వీస్ సెక్టార్, అపార్ట్మెంట్స్, గృహాలకు సీసీటీవీ కెమెరాలను, అలారం వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గత నెలలో బ్యాంక్ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగినదని ఏటీఎంల వద్ద, బ్యాంక్ ల వద్ద సెక్యూరిటీని, టెక్నాలజీ విభాగాన్ని బలోపేతం చేసుకోవాలని వారికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు.ఎస్పీ వెంట హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సిబ్బంది ఉన్నారు.

## విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాల్సిందే



- వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఏ.జానయ్య

.నల్లగొండ ప్రతినిధి జూన్ 3( నినాదం న్యూస్) రెండు, మూడేళ్లలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఏ .జానయ్య తెలిపారు. మంగళవారం నల్లగొండ జిల్లా తిప్పర్తి రైతు వేదికలో నాణ్యమైన విత్తనం- రైతు నేస్తం" పేరుమీద ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసినట్లయితే తిరిగి దానిని ఇతర రైతులకు ఇవ్వడం ద్వారా రానున్న రెండు, మూడు ఏళ్లలో రాష్ట్రంలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించిన వారమవుతామని అన్నారు. ఈ సంవత్సరం తొలకరి ముందే ప్రారంభమైనందున కొన్ని గ్రామాలలో నకిలీ విత్తన కంపెనీలు విత్తనాల పేరిట రైతులను మోసం చేసేందుకు సిద్ధమయ్యాయని, నకిలీల బెడద లేకుండా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన రిజిస్టర్డ్ విత్తనాలనే వాడాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఉన్న 564 రెవెన్యూ గ్రామాలలో గ్రామానికి ముగ్గురు లేదా నలుగురు చొప్పున రైతులకు ఇన్పుట్ సీడ్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో 12 లక్షల ఎకరాలలో వ్యవసాయ సాగుకు ఆవకాశం ఉందని, అనేకమంది రైతులు వివిధ విత్తనాల కొనుగోలు సందర్భంగా నకిలీ విత్తనాల బారిన పడి మోసపోతున్నారని మామ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1600 మంది రైతులకు అన్ని రెవెన్యూ గ్రామాలలో ఇన్పుట్ సీడ్‌ను అందించనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్, సంచాలకులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మేలైన విత్తనం ఎంపిక,వాటి ప్రయోజనాలు, వరికి బదులు గా వేసే ప్రత్యామ్నాయ పంటలు, పురుగుమందుల వాడకం తగ్గింపు తదితర అంశాలపై రైతులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి తో కలిసి రైతులకు వరి ఫౌండేషన్ సీడ్ ను పంపిణీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి ,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్, తదితరులు హాజరయ్యారు.అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ నిర్మాణంలో ఉన్న ఎమ్మార్సీ భవనం, భవిత కేంద్రం నిర్మాణ పనులను తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ర్యాంపు, రైలింగ్, టాయిలెట్లు వంటి ముఖ్యమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్లను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనిశెట్టి దుప్పలపల్లి లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేసి భూముల సమస్యల పరిష్కారానికై స్వీకరిస్తున్న దరఖాస్తులు, సమస్యలు, తదితర అంశాలను పరిశీలించారు .రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పరుశు రామ్, తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : ఎస్పీ నరసింహ



.సూర్యాపేట ప్రతినిధి జూన్ 3 (నినాదం న్యూస్): నకిలీ విత్తనాలను అమ్మిన తయారుచేసిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలో కల్తీ విత్తనాలను తయారు చేస్తున్న సింగారపు యాదగిరి స్వామి , లోడంగి నవీన్ ,చిత్తలూరి సోమ నారాయణను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4,62, 000 విలువగల 308 కిలోల నకిలీ పత్తి విత్తనాలు వాటిని తయారు చేయడానికి ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సింగారపు యాదగిరి స్వామి పండించిన పత్తి నుండి గింజలను వేరుచేసి వాటిని పత్తి విత్తనాలుగా తయారు చేసే విధానాన్ని యూట్యూబ్ లో చూసి బిటి 111 విత్తనాలు అని నమ్మించి రైతులకు కంపెనీ కన్న 1500 రూపాయలు కంటే తక్కువ రేటుకు అమ్ముతానని వాటిని కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు అమ్మవచ్చని చెప్పి పది కేజీల చొప్పున ఇరువురికి విక్రయించారని తెలిపారు. పక్క సమాచారం తో తిరుమలగిరి పోలీస్ లు నిందితులను వ్యవసాయ భూముల వద్ద ఇండ్లలో దాడి నిర్వహించి విక్రయాలకు సిద్ధంగా ఉన్న నకిలీ పత్తి విత్తనాలను సీజ్ చేశామని పేర్కొన్నారు నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సిబ్బంది సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్సై హరికృష్ణ, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ విద్యాసాగర్ రావు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, కరుణాకర్, కానిస్టేబుల్ ఆనంద్ ,మల్లేష్, సతీష్ ,శివ కృష్ణ ,ప్రభాకర్, మంజుల, తదితరులను అభినందించారు.

## రేషన్ పంపిణీ షురూ

- మూడు నెలల కోటా కోసం మూడు సార్లు వేలిముద్ర, మూడుసార్లు తూకం
- ఒక్కో లబ్ధిదారుడికి 20-30 నిమిషాలు పడుతుండటంతో గంటల పాడు పడిగాపులు



.కోదాడ,జూన్ 3(నినాదం న్యూస్): మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ సోమవారం ప్రారంభ మైంది. జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం కోటాను ఒకేసారి అందజేస్తుండటంతో రేషన్ దుకాణాలు కిటకిటలాడాయి. అయితే ఒక్కో లబ్ధిదారునికి బియ్యం అందజే సేందుకు 20-30 నిమిషాల సమయం పడుతుండటంతో ఇక్కట్లు ఎదురవుతున్నాయి. మూడు నెలలకు సంబంధించి మూడు సార్లు వేలిముద్ర తీసుకోవడంతో పాటు మూడు సార్లు తూకం వేయాల్సి వస్తుంది. దీంతో తీవ్ర ఆలస్యమవుతుంది. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 610 రేషన్‌దుకాణాలు, 3,05,564 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల్లో సుమారు 8.79లక్షల మంది లబ్దిదారులు ఉండగా, ప్రతి నెలా సుమారు 4,750 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.నూతన రేషన్ కార్డులు మంజూరు కావడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది .ఈసారి భారీ వర్షాలు, వరదలున్నట్టు వాతావరణ శాఖ ముందస్తు సూచన నేపథ్యంలో మూడు నెలల రేషన్కోటాను ఒకేసారి పంపిణీ చేసేం దుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సరిపడా బియ్యాన్ని సైతం ఆయా రేషన్ కార్డులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికా రులు ఏర్పాట్లు చేపట్టారు. కాగా మూడు నెలలకోటా ఒకేసారి తీసుకోవడానికి నెలకోసారి చొప్పున వేలిముద్ర, తూకం మూడు సార్లు తీసుకోవాల్సి వస్తుండటంతో పంపిణీ ఆలస్యమవు తుంది. ఒక్కో లబ్దిదారుడికి బియ్యం అందజేసేందుకు 20 నుంచి 30 నిమిషాల సమయం పడుతుంది. దీంతో ఉదయం 8 గంటలకు రేషన్ షాప్ నకు వెళ్తే బియ్యం తీసుకునే వరకు దాదాపు 12 గంటల వరకు సమయం పడుతుంది. సాధారణ రద్దీ ఉంటేనే నాలుగు గంటలు పడుతుంది. ఎక్కువ మంది ఉంటే మరింత సమయం పడుతుంది.ఒకే సారి వేలిముద్ర తీసుకొని మూడు నెలల కోటా బియ్యం సైతం ఒకేసారి తూకం వేసి అందజేస్తే కొంత వేగంగా పంపిణీ పూర్తయ్యే అవకాశం ఉందని రేషన్ డీలర్లు కోరుతున్నారు. ఈ విషయమై రేషన్ డీలర్ ల సంఘం రాష్ట్ర ప్రతినిధులు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం.నెల రోజుల పాటు బియ్యం పంపిణీ కొనసాగనుందని, అందరికీ రేషన్ అందే వరకు దుకాణాలు తెరిచే ఉంటాయన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి



.డోర్నకల్/మరిపెడ జూన్ 3(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ,మరిపెడ మండల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బడిబాట ప్రచార జాతాను మరిపెడ పట్టణ కేంద్రంలోని పలు ప్రధాన కూడలి లలో నిర్వహించారు. ఈ సందర్భం జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ బడి మనదే - బడి బాధ్యత మనదే అనే నినాదంతో,మన ఊరు పిల్లలను మన ఊరు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిద్దాం, నాణ్యమైన విద్యను పొందుదాం ఫీజుల భారాన్ని తగ్గించుకుందాం,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో బోధిస్తూ,విద్యార్థులకు రెండు జతలు యూనిఫామ్ లు, మధ్యాహ్న భోజనం,వారానికి మూడు కోడిగుడ్లు పెడుతూ పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు.విశాలమైన తరగతి గదులు,ఆట స్థలాలు,ఏఐ ఆధారిత బోధన,డిజిటల్ తరగతి గదులు లైబ్రరీ,ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల మోజులో పడకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు.జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు విద్యా వ్యాపారం విచ్చలవిడిగా సాగుతున్నదని,సంపాదనలో సగం పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఐక్య ఫెడరేషన్ పక్షాన భరోసా ఇస్తున్నామని, సామాజిక బాధ్యత కలిగిన ఉపాధ్యాయ సంఘం గా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బడుల బాగు కోసం పిల్లలందరికీ అంతరాలు లేని నాణ్యమైన విద్యను అందించడానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పద్ధతిలో అభివృద్ధి పరచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్,జిల్లా ఉపాధ్యక్షులు నామ వెంకటేశ్వర్లు, కోశాధికారి కె నాగమల్లయ్య,జిల్లా కార్యదర్శి హరి నాయక్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


## రైతులు మెలకువలు పాటించి నాణ్యమైన విత్తనాలు పండించాలి

### -జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ సూచన



.వనపర్తి ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్) : వ్యవసాయ రంగంలో రైతులు మెలుకువలు పాటించి నాణ్యమైన విత్తనాలు పండించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డాక్టర్ భరత్ భూషణ్ లు కోరారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతులకు నాణ్యమైన వరి రకం (కేఎన్ఎం 1638) 38, జొన్న 28 మినీ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక్కొక్క గ్రామానికి మూడు మినీ కిట్స్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను రైతులు పండించి వచ్చే సీజన్ లో ఆయా గ్రామాలలోని మిగతా రైతులకు అందించాలని వారు సూచించారు. రైతులకు సీడ్ మినీ కిట్స్ నాణ్యమైన విత్తనమని, ఇది రైతన్నకు నేస్తమని చెప్పారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి వ్యవసాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయ సలహాదారు ఉత్తరయ్య, వ్యవసాయ అధికారి కురుమయ్య, ఏఈవోలు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పండుగ సంబరాల్లో మాజీ మంత్రి సతీమణి వాసంతి



.వనపర్తి ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్) : పెద్దమందడి మండల కేంద్రంలో మంగళవారం పెద్దమ్మ పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు పురుషోత్తం రెడ్డి ఆహ్వానం మేరకు వారి ఇంట్లో జరిగిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగిరెడ్డి వాసంతి వెంట మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, బీ ఆర్ యస్ అధ్యక్షులు సేనాపతి, ఎం.రవీందర్ రెడ్డి, ఎం.రాజ మహేందర్ రెడ్డి, నాగేంద్రం యాదవ్, వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ధర్మారెడ్డి, రాంరెడ్డి, కురుమూర్తి, బాలకృష్ణ యాదవ్, శ్రీనివాస్ సాగర్, జంగం రమేష్, గొల్ల మోగులయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**నాచారం, జూన్ 3 ( నినాదం న్యూస్):** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు దివంగత అంపాలా పద్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి. పద్మారెడ్డి తో ఉన్న అనుబంధంను గుర్తు చేసుకోవడం జరిగింది. పద్మారెడ్డి కాప్రా మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు చాలా గొప్పగా పనిచేయడం జరిగింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ రాగిరి మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మల్లా ప్రకాష్, రవికాంత్ నాయుడు, దయానంద్ గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, భూపతి యాదవ్, కిరణ్ కుమార్, వీరభద్రం రెడ్డి, బాల కృష్ణ, ఆనంద కుమార్, వర లక్ష్మి, మహేష్, కృష్ణ గౌడ్, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో యువతి అదృశ్యం

• పీఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లి



**జవహర్‌నగర్, జూన్ 3 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో యువతి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో శ్రీమతి గాయత్రి చౌహాన్ ముగ్గురు పిల్లలతో బాలాజీ నగర్ లోని సాయిబాబా కమాన్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఈనెల రెండవ తేదీన ఉదయం గాయత్రి చౌహాన్ ఉదయం గచ్చిబౌలి పేటలోని తన సోదరుని ఇంటికి వెళ్ళింది. ఆ సమయంలో ఆమె రెండవ కుమార్తె పనికి మూడవ కుమార్తె కాలేజీకి వెళ్ళింది. తిరిగి 11:30 గంటలకు ఇంటికి తిరిగి రాగా గాయత్రి చౌహాన్ పెద్ద కుమార్తె ఆర్తి (27 )ఇంట్లో కనిపించలేదు. ఈ మేరకు ఆర్తి గురించి చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తల్లి గాయత్రి చౌహాన్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం

• గోడపత్రికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్03,(నినాదం న్యూస్):** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారు ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5న పర్యావరణం పైన ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. అందులో భాగంగా ఈ సంవత్సరం మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ద్వారా అవగాహన గోడ పత్రికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి. విజయేందర్ రెడ్డి, హరిప్రియ, రామ్మోహన్ (ఎ ఈ ఎస్)సహాయక పర్యావరణ శాస్త్రవేత్త జి. లింగయ్య పాల్గొనడం జరిగినది.

## కడ్తాలలో హరీష్‌రావు జన్మదిన వేడుకలు



**మహేశ్వరం జూన్ 3 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకుడు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు వేడుకలను కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ శ్రీశైలం రహదారి పక్కన కడ్తాల్ పాల బూత్ వద్ద బి ఆర్ఎస్ శ్రేణులు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బి ఆర్ఎస్ కార్యకర్తలకు కేక్ ను పంచిపెట్టి అనంతరం కడ్తాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. హరీష్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్లు ప్రజాప్రతినిధులు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ వైస్ ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, చంద్రమౌళి, రమేష్, సాయిలు, వినోద్, శారదా పాండు, రమేష్, బాలకృష్ణ, యాదయ్య, గోపాల్, లాయక్ అలీ, కొప్పు కృష్ణ, సిద్ది గారి సురేష్, రాయచోటి సురేష్, అంజి, సోషల్ మీడియా కన్వీనర్ సాయి, రవి, మూడ రవి, గోపాల్, మహేష్, ఉద్యమకారుడు లక్ష్మణాచారి, తిరుమని పాండు, లక్ష్మయ్య, కిషన్, శ్రీకాంత్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, జూన్ 3 ( నినాదం న్యూస్) :** మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ స్ట్రీట్ నెంబర్ 10 లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్ మరియు కాలనీ అధ్యక్షులు ఎస్.వాసు చారి, ఆర్.మధు, కె.భీష్మాచారి, కె.శ్రీనివాస చారి, అరుణ్, ఎస్.రవి పి.శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

• ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, జూన్ 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# భూ భారతి చట్టం రైతులకు రక్షణ కవచం

• పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారమే సదస్సుల ముఖ్య ఉద్దేశమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం శేరిలింగంపల్లి మండల పరిధిలో ఈ నెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ వెంకా రెడ్డి, కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని తెలియచేసారు. 3వ తేదీ గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో గోపనపల్లి, నల్లగండ్ల, నానక్రాంగూడ గ్రామాలు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ లో గల వార్డు కార్యాలయంలో గుట్టల బేగంపేట్, ఇజ్జత్ నగర్, గఫూర్ నగర్, మాదాపూర్ గ్రామాలు. 4వ తేదీ ఉదయం 10 గంటలకు దర్గా హుస్సేన్ షావలిలోని వార్డు కార్యాలయంలో రాయదుర్గం కల్సా, రాయదుర్గం పాన్ ముఖా, రాయదుర్గం పైగా, దర్గాహుస్సేన్ షావలి, ఖాజాగూడా గ్రామాలు. మియాపూర్ లోని మయూరి నగర్ లో గల వార్డు కార్యాలయంలో మియాపూర్, రామన్నగూడ, మక్తా మహబూబ్ పేట్ గ్రామాలు. 5వ తేదీన ఉదయం 10 గంటలకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలో శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, కంచ గచ్చిబౌలి గ్రామాలు. చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో గల డివిజన్ వార్డు కార్యాలయంలో తారా నగర్, చందానగర్ గ్రామాలు. చివరగా 6వ తేదీ ఉదయం 10 గంటలకు హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్ పేట్ లోని వార్డ్ కార్యాలయంలో హఫీజ్ పేట్, కొత్తగూడ, మదీనగూడ గ్రామాలకు సంబంధించి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం రూపొందించారని, భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని ప్రజా ప్రభుత్వం తయారు చేసిందన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూ భారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూ సమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు. లేదంటే ఆర్డీవో, కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ చంద్రారెడ్డి, అధికారులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

• రైతులకు భరోసా కల్పించే బాధ్యత అధికారులదే

• మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్‌గిరి,జూన్03,(నినాదం న్యూస్):** భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని రూపకల్పన చేసింది. భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. భూ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులందరు తమ తమ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఆర్జీలను రెవెన్యూ అధికారులకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి. రైతులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా నేటి నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్, మార్గాతిగూడ, శామీర్‌పేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాలలోని వార్డ్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని అక్కడి తహాశీల్దార్ ను, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవ తీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించి, వారి ఆత్మ విశ్వాసం పెంపొందించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్, శామీర్‌పేట్ తహాశీల్దార్లు రజిని, యాదగిరి రెడ్డి, డిప్యూటి తహాశీల్దార్ భాస్కర్, ఆర్ఐ లు కావ్య, సాయిరామ్, సిబ్బంది ఆధిత్య పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయండి



• బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో కలెక్టర్‌ను కలిసిన బాధిత రైతులు

**పటాన్‌చెరు, జూన్ 3 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలానికి చెందిన రైతులు తమ భూముల విషయంలో న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని మంగళవారం కలిశారు. చట్టప్రకారం అందాల్సిన నష్టపరిహారాన్ని తక్షణమే ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 109లో ఉన్న అసైన్ భూములను ప్రభుత్వం ఐటీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు కేటాయించడంతో రైతులు తమ జీవనాధారం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాధిత రైతులు సోమవారం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కలిసి సమస్యను వివరించారు. రైతుల సమస్యను తెలుసుకున్న హరీష్ రావు, కలెక్టర్ వల్లూరు క్రాంతిని ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో రైతుల బృందం కలెక్టర్‌ను ప్రత్యక్షంగా కలుసుకుని తమ బాధలు వివరించారు. చట్టప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, తమ భూములు జీవనాధారమని, ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించాలని కోరారు. రైతుల వినతులను గమనించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, వారి సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాధిత రైతులకు తెలిపారు. ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి,సూర్యనారాయణ అంజనేయులు యాదవ్, చంద్రారెడ్డి, రైతులు నారాయణ యాదవ్,మోహన్, మల్లేష్, బీరప్ప, బాషయ్య,రవీందర్, యాదవ్ కిషన్, సత్యనారాయణ, పెంటయ్య, రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

• ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

• జిన్నారంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభం



**పటాన్‌చెరు, జూన్ 3 (నినాదం న్యూస్):** నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడల్ హౌస్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొంతింటిని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం అవుతుందని అన్నారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 మంజూరు కావడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. నూతన టెక్నాలజీతో అత్యంత తక్కువ ఖర్చుతో.. అన్ని సదుపాయాలతో ఇంటిని నిర్మించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, వడ్డే కృష్ణ , రాజు గౌడ్, పంబాల గణేష్, ఎంపీడీవో అరుణ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైక్లింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం, సులభ రవాణా

• ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, జూన్ 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ప్రపంచ బైసైకిల్ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయం ఆవరణలో సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించడంతోపాటు సులభతర రవాణా లభిస్తుందన్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం అనేది ఏ లక్షణంతో సంబంధం లేకుండా అందరూ ప్రజలు ఆనందించాల్సిన ప్రత్యేక రోజు. మానవ పురోగతి, పురోగతికి చిహ్నంగా సైకిల్ "సహనం, పరస్పర అవగాహన గౌరవాన్ని ప్రోత్సహిస్తుంది. సామాజిక సమ్మిళితత్వాన్ని, శాంతి, సంస్కృతిని సులభతరం చేస్తుందన్నారు. స్థిరమైన రవాణాకు చిహ్నం, స్థిరమైన వినియోగం, ఉత్పత్తిని ప్రోత్సహించడానికి సానుకూల సందేశాన్ని అందిస్తుంద న్నారు. వాతావరణ పై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మరియు హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ మెంబర్స్ భీమ్ సింగ్, గడిలా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

• ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, జూన్ 3 (నినాదం న్యూస్):** సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అన్నారు. 14 లక్షల వ్యయము తో కూడిన సీసీ రోడ్డుకు శంకుస్థాపన పనులు చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను కాంట్రాక్టర్లను సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శివ శంకర్ రెడ్డి, గోపాల్, అనిల్ రెడ్డి, శ్రీనివాస్, డోలి రమేష్, సయ్యద్ మోసిన్ ,ప్రభాకర్, జె.డి పాల్గొన్నారు.



## నాణ్యమైన విత్తనాలు అందించడమే యూనివర్సిటీ లక్ష్యం



**మహేశ్వరం, జూన్ 3 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం రైతు వేదిక నందు గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ విద్యాసాగర్ మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అందించడం యూనివర్సిటీ బాధ్యతగా స్వీకరించిందని అన్నారు. ఇందులో భాగంగా వరి మొక్కజొన్న నువ్వులు పప్పు దినుసులు ఫౌండేషన్ సీడ్ ను ప్రతి రెవిన్యూ విలేజ్ కు ముగ్గురు అభ్యుదయ రైతులకు ఇవ్వడం జరుగుతుంది. తద్వారా ఉత్పత్తి చేసిన విత్తనాలను తమ మండలంలోని ఇతర రైతులకు ఇవ్వడం ద్వారా రైతులు లాభ పడతారని ఆశిస్తున్నాం. ఈ క్రమంలో మండలంలోని మండలంలోని 72 మంది రైతులకు ఈ ఫౌండేషన్ సీడ్ కిట్ లను అందించారు. వచ్చే సంవత్సరానికి దాదాపు 3 వేల ఎకరాలకు పైగా విత్తనాన్ని తమ మండలంలోని రైతులకే అందించవచ్చన్నారు. కే ఎన్ ఎం 1638 రకం 120 నుంచి 130 రోజుల కాలపరిమితి గల పంట ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇస్తుంది కనుక అభ్యుదయ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు. ఇతర రకాలను వేసుకోవాల నే రైతులు వ్యవసాయ యూనివర్సిటీ రాజేంద్రనగర్ క్యాంపస్ నందు కొనుక్కోవడానికి సౌలభ్యం కలదు స్థానిక వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ.. మంచి నాణ్యత గల కెఎన్ఎమ్ 1638 రకము ఫౌండేషన్ సీడ్ 72 మంది రైతులకు ఇవ్వడం జరుగుతుంది. రైతులు ఉత్తమ నాణ్యత గల విత్తనాన్ని ఉత్పత్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాఘవేంద్ర చారి, రాజు, నర్మదా పాటిల్, శ్రీహరి, సైముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘం సభ్యులు అధికారులు, నేతలకు వారదులుగా ఉండాలి

• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ "సి బ్లాక్" నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంజయ్య నగర్ సి బ్లాక్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో సంక్షేమ సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మధ్య వారధిగా ఉండాలన్నారు. మీరు గెలిపించిన మీ నాయకుడిగా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె.బాబు, నాగరాజు, వెంకటయ్య, లాలయ్య, రాజ శేఖర్, రమేష్, సోమేష్, అంజయ్య నగర్ సీ బ్లాక్ నూతన అధ్యక్షులు ఏ.గురవయ్య, ఉపాధ్యక్షులు ఎం.పాండు, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, కోశాధికారి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలలో క్యాన్సర్ గుర్తించే మిషన్ ప్రారంభం



**అల్వాల్, జూన్ 3 (నినాదం న్యూస్):** మహిళలలో క్యాన్సర్ కార్వికల్ క్యాన్సర్ గుర్తించే మిషన్ ఇండియన్ ఆయిల్ సంస్థ వారు అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారికి అందించడం ఎంతో అభినందనీయమని ఎంపీ ఈటెల రాజేందర్. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ ఆయిల్ సంస్థ వారి సి ఆర్ ఎస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ సర్వీసెస్ నిధులు ద్వారా మహిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా రేడియేషన్ లేకుండా రొమ్ము క్యాన్సర్, కార్వికల్ క్యాన్సర్ ను తెలుసుకునే అత్యాధునిక స్క్రీనింగ్ ఇనిషియేటివ్ మిషన్ ను మరియు తెలంగాణ డయాగ్నస్టిక్స్ మినీ హబ్ ను మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గం ఎంపీ ఈటెల రాజేందర్ గారితో కలిసి ప్రారంభించిన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిజ ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డిఎంహెచ్ఓ డాక్టర్ ఉమ గౌరీ, డిప్యూటీ డాక్టర్ శోభ , ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సీజీఎం బద్రీనాథ్ గారు, కైలాష్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మహిత డైరెక్టర్ రమేష్ శేఖర్ రెడ్డి, మంకెన శ్రీనివాస్ రెడ్డి నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ , బి ఆర్ ఎస్ నాయకులు, వైద్య సిబ్బంది ,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్) :** బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈనెల 6న బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టర్ పమేలా సత్పతి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పండుగ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ముస్లిం మత పెద్దలు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈద్గాల వద్ద అన్ని వసతులు కల్పించాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. ఇండ్లకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకునేలా చూడాలన్నారు.సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, బక్రీద్ పండగ సందర్భంగా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. పండగను సామరస్యంగా జరుపుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, ముస్లిం మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ల పనితీరుపై సీపీ పరిశీలన

- పశువుల అక్రమ రవాణా నివారణ, పోలీస్ స్టేషన్ల పనితీరుపై పరిశీలన
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్, జూన్ 3 (నినాదం న్యూస్) :** సోమ వారం అర్ధ రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పశువుల అక్రమ రవాణా నివారణకు కమాన్పూర్ వద్దేపల్లి, మొగ్దుంపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేశారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఆరాతీశారు. వారు చేస్తున్న తనిఖీల తీరును పరిశీలించి, తనిఖీలకు సంబంధించిన వాహన వివరాల నమోదు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ విధుల్లో ఉన్న సిబ్బందికి వాహన తనిఖీల గురించి బ్రీఫింగ్ ఇచ్చారు. రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత రక్షణ పాటిస్తూ, విధులు నిర్వహించాలని సూచించారు. బారికేడింగ్ ను సరైన క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలిపారు. అలాగే, రేడియం రిఫ్లెక్టింగ్ జాకెట్లు ధరించాలని, టార్చ్ లైట్, ఎల్ఈడీ. బ్యాటన్ వంటి పరికరాలను రాత్రి సమయాలలో తప్పనిసరిగా వాడాలని ఆదేశించారు. ప్రతి భారీ, అతి భారీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ల తనిఖీలు చెక్ పోస్టుల తనిఖీల అనంతరం, పట్టణంలోని కరీంనగర్ ఒకటవ, రెండవ, మూడవ పోలీస్ స్టేషన్లను సైతం కమిషనర్ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లలో హాజరులో ఉన్న సిబ్బందిని ఆరాతీశారు. డయల్ 100 ద్వారా అందిన ఫిర్యాదులు, వాటి నమోదు తీరు, సిబ్బంది స్పందించిన తీరుపట్ల ఆరా తీశారు. వివిధ నేరాల్లో పట్టుబడి, పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఉన్న వాహనాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో పోలీస్ స్టేషన్లలో విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

- సిరిసేడు గ్రామ పంచాయతీల అక్రమాలపై గతంలో ఫిర్యాదు



**జమ్మికుంట,జూన్ 3 ( నినాదం న్యూస్) :** ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామపంచాయతీ లో నిధుల దుర్వినియోగంపై జిల్లా పంచాయతీ అధికారి కి సిరిసేడు కి చెందిన జబ్బార్ అనిల్ గత జూన్ 21 న ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఇల్లందకుంట ఎంపీ ఓ రాజేశ్వర్ రావు మంగళవారం సిరిసేడు గ్రామపంచాయతీలో విచారణ చేపట్టారు. ఈ విచారణకు గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి అంకుస్, గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ని విచారణ చేపట్టారు. గతంలో వారు విత్ డ్రా చేసిన చెక్కుల వివరాలని ఏ పనులకు ఉపయోగించారో, కుటుంబ సభ్యుల పేర్లతో చెక్కులను రాసి డ్రా చేయడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ ఈవో అభియోగం వచ్చిన అంశాలు ఉన్న పంచాయతీ రికార్డ్స్ సీజ్ చేసి, వాటిని పూర్తిగా పరిశీలించి సమగ్ర నివేదికను జిల్లా పంచాయతీ అధికారి కి పంపిస్తామని అన్నారు.. ఉన్నతాధికారులు పూర్తి నివేదిక పరిశీలన అనంతరం ఏం నిర్ణయం తీసుకుంటారో తెలియజేస్తానని తెలిపారు..

## సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులు


- మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన సదస్సు
- దరఖాస్తులను స్వీకరించిన రెవెన్యూ సిబ్బంది
- త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మార్వో వెంకట్ రెడ్డి



**జమ్మికుంట, జూన్ 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలో జూన్ 3 నుండి ప్రారంభమైన రెవెన్యూ భూ భారతి సదస్సును ప్రజలు రైతులు ప్రశాంతంగా వినియోగించుకున్నట్లు మండల తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించామని ఆయన తెలిపారు. విలాసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు గ్రామంలోని రైతులు 71 దరఖాస్తులను అందించారని తెలిపారు. రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని దీనిపై ప్రజలకు గతంలోనే అవగాహన కల్పించడం జరిగిందని ఇప్పుడు కూడా ప్రతి గ్రామంలో జరగబోయే భూభారతి సదస్సుకు ముందు రోజే మా సిబ్బంది ఆ గ్రామంలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి వారికి అప్లికేషన్లు అందించడం జరుగుతుందని రైతు సమస్యలను అప్లికేషన్ ద్వారా సదస్సులో అందిస్తే సరిపోతుందని తహసిల్దార్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన భూభారతి సదస్సును హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి సందర్శించారని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో సదస్సు నిర్వహించడం రైతు సహకరించడం శుభసూచకమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ శంకర్ ఎంపిఎస్ఓ రెవిన్యూ సిబ్బంది సర్వేయర్ పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా యాదవ సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

- బండి మల్లయ్య యాదవ్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు



**కరీంనగర్, జూన్ 3(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా ఎన్నికలు నిర్వహించాలని యాదవ హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బండి మల్లయ్య యాదవ్ అన్నారు. ఆయన ఒక ప్రకటన లో మాట్లాడుతూ, మంగళ వారం రోజున జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార యూనియన్ కరీంనగర్ ఎన్ని కలు నిర్వహించుటకు నవంబర్ 2022 నుండి ఫిబ్రవరి 2025 వరకు 125 ప్రాథమిక గొర్రెల పెంపుగా దారుల సహకార సంఘాలు ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించినది, ఇట్టి సంఘాల అధ్యక్షులు జిల్లా యూనియన్ కరీంనగర్లో ఓటరు సభ్యులుగా ఉంటారు. ఇట్టి సభ్యులు జిల్లా యూనియన్ పాలక వర్గం ఎన్నికలు సభ్యులు ఓటు వేయుటకు పోటీ చేయుటకు అహర్వత సాధిస్తారు. ఇట్టి సంఘాలకు. జిల్లా యూనియన్ ఫంక్షన్ రిజిస్ట్రేషన్ గా ద్వాహెూ కరీంనగర్ వివరిస్తారు కానీ జిల్లా యూనియన్ పాలకవర్గం రద్దయి 6 సంవత్స రాలు అవుతున్నది కానీ అధికారులు ఎన్నికలు నిర్వహించుటకు ఏదో ఒక మా టతో సమయం వృధా చేస్తున్నారు ఇట్టి విషయంలో రాష్ట్ర అధికారులు కూడా స్పష్టముగా ఎన్నికలు నిర్వహించుటకు ఉత్తర్వులు ఇచ్చిన జిల్లా అధికా రులు అమలు చేయడం లేదు. ఈ విషయములో జిల్లా పశువైద్య అధికారికి చొరవ తీసుకొని జిల్లా యూనియన్ కరీంనగర్ పాలకవర్గం నిర్వహించలని కోరారు.

## సైదాపూర్ ట్రైని ఎస్ఐ వీడియో వైరల్


- దళిత యువకుడిపై అమానుషంగా దాడి
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ స్పందించండి
- టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్



**జమ్మికుంట, జూన్ 3 (నినాదం న్యూస్) :** సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ దళిత యువకుడు మహేందర్ ను కొట్టిన దెబ్బలకు సాక్షా లుగా ఈ వీడియోలను చూడండి ఇప్పటికైనా ఎస్సై పై చర్యలు తీసు కోవాలని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ ఇంచార్జ్ తిప్పారపు సంపత్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత 20 రోజుల క్రితం సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ ఒక దళిత యువకుడిని చితకబాదిన విషయంపై అనేక సాక్షాలు జత చేస్తూ ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన సాక్షాదారలకు తోడు మంగళవారం ఎస్సై ఆయనను కొడు తున్న వీడియో ఒకటి రిలీజ్ చేశారు. ఎస్సై భార్గవ్ ఒక నియంతల వ్యవహరిస్తూ సైకోలా ప్రవర్తిస్తూ ఇష్టం వచ్చిన బూతులు తిడుతూ బాధితుడు మహేందర్ ను ఎలా చితక బాదుతున్నారో సిపి పరిశీలించి అతనిపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగంలోని ఏ హక్కుతో మహేందర్ ను ఎస్ఐ చితక బాధడం ఉందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. విచక్షణ రహితంగా నడిరోడ్డుపై ఇష్టం వచ్చినట్లు కొట్టడం సమంజసం కాదని దళితులపై ఇంత వివక్ష ఎందుకని ఆయన మండిపడ్డారు. ఎస్సై భార్గవ్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన ఈ సందర్భంగా పోలీసులను కోరారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థ పై గౌరవం పెరగాలని మాకు కూడా పోలీసు వ్యవస్థపై గౌరవం ఉంది కాబట్టి దళితులు ఇప్పటివరకు ఎలాంటి ఉద్యమాలు చేయడం లేదని ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి రవికుమార్ లను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఆయన తెలిపారు.

## బక్రీద్ పండుగకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్



**కరీంనగర్, జూన్ 3(నినాదం న్యూస్) :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగిది. జూన్ 7 నుండి మూడు రోజుల జరుపుకునే పండుగ పురస్కరించుకొని నగరం, జిల్లా లోని మూడు మున్సిపల్ 14 మండలాల పరిధి లోని మసీద్ ఈద్ ఖబ్రస్థాన్ లను శానిటేషన్ వాటర్ కరంటు సౌ కర్యం పరిసర ప్రాంతం శుభ్రంగా ఉండే విధంగా చూడాలని పశువులని ఖుర్బానీ ఇచ్చి నాకా వాటి కళాబేరాలు తరలించడానికి ట్రాక్టర్ సౌకర్యం పోలీస్ బందోబస్త్ పశువులను సంత నుండి తీసుకోని వచ్చే టప్పుడు చెక్ పోస్టుల వద్ద వెటర్నరీ డాక్టర్ నుండి సర్టిఫికెట్ అని కొందరు కావాలని అసకార్యలకు గురి చేస్తున్నారు ఇంకా కొన్ని సౌకర్యాలు కల్పించడానికి జిల్లా ముస్లిమ్స్ ల పక్షాన ద్వారా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ ద్వారా తమరికి విన్నపం కలసిని వారిలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు సమద్ నవాబ్, నేహాల్ అహ్మద్, అబ్దుల్ రహెమాన్, మొహమ్మద్ కలిమోద్దీన్, పిరోజ్, ఆరిఫ్ ఖాన్, గౌస్ భాయ్, హనీఫ్ జాఫర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- నీటి వసతి మరుగుదొడ్లను శుభ్రపరచాలి
- ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ మండల సమితి డిమాండ్



**జమ్మికుంట, జూన్ 3 (నినాదం న్యూస్) :** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా హుజురాబాద్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని. మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ మండల సమితి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి అందుబాటులో లేనందున కంప్యూటర్ ఆపరేటర్ మధు కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మండల అధ్యక్ష కార్యదర్శులు దొమ్మాటి వేణుగోపాల్, రాంపెల్లి రోహిత్ మాట్లాడుతూ.. హుజురాబాద్ మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు మౌలిక వసతులు లేక విద్య సంవత్సరం ప్రారంభంలోనే వెల వెలబోతున్నాయని పాఠశాలలు ప్రారంభానికి ముందుగానే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా చేయాలని పాఠశాలలో ఉన్న గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని ప్రతి గదిలో కరెంట్ కనెక్షన్ ఉండేలా చూడాలని అన్నారు అదేవిధంగా బాత్రూం లు మరుగుదొడ్లు మరమత్తులు చేసి శుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే వంట గదులు శుభ్రంగా ఉంచుకోవాలని వాటిల్లో ఉండే పాత సరుకులను మార్చాలని ప్రతి పాఠశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఎంఇఓ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు గణేష్, వెంకటేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## 1991-92 పూర్వ విద్యార్థుల సమ్మేళం



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్3 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్ 1991-92 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల కుటుంబ సమ్మేళనం నిజామాబాద్ లో పటేల్స్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమకు చదువు నేర్పిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు అప్పటి జ్ఞాపకాల గురించి మాట్లాడి సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 33 సంవత్సరాల తర్వాత కూడా స్కూల్ లేనప్పటికీ పూర్వ విద్యార్థులు వారిని గుర్తించి సన్మానించినందుకు హర్షం వ్యక్తపరిచారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

- శివాలయంలో అన్నదానం చేసిన అప్పని హరీష్ వర్మ



**జమ్మికుంట, జూన్ 3 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నాయకుడు ప్రజ పక్షపాతి నిరంతరం ప్రజల కోసం పరితపించే నాయకుడు రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన పురస్కరించుకొని మంగళ వారం అప్పని హరీష్ వర్మ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా అప్పని హరీష్ వర్మ మాట్లాడుతూ ఎంతో మంది నాయకులు ఉన్నప్పటికీ హరీష్ రావు నాయకత్వం ఆయన మాటతనం ప్రజల పట్ల అంకితభావం ఎంతో గొప్పదని కొనియాడారు ఇలాంటి నాయకుడు దొర కడం తెలంగాణ గడ్డ చేసుకున్న గొప్ప అదృష్టమని అన్నారు నాడు సమైక్య పాల కులు ఎన్ని కుట్రలు చేసినా జడవకుండా ఉద్యమ ఉద్యమ స్ఫూర్తిని రాగిలిం చిన గొప్ప నాయకుడని అలాంటి నాయకుని జన్మదినం జరపడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ప్రజల హృదయాలను గెలిచిన నాయకుని ఫ్లెక్సీలు తొలగించి పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్ సర్కార్ ఇలాంటి చర్యలు మీరు ఎన్ని చేస్తే హరీష్ రావు అభిమానులకు మాలాంటి యువనాయకత్వానికి మానసిక ధైర్యం పెరుగుతుంది తప్ప తగ్గదు తస్మాత్ జాగ్రత్త ఆయన ఆయుర్ ఆరోగ్యాలతో ఉండి తెలంగాణ ప్రజానీకానికి దేశ ప్రజలకి ఎంతో సేవ చేయాల్సిందని ఆయన నేతృత్వంలో మరింత ముందుకు పోతామని అన్నారు ఆయనపై పత్యార్థులు కుట్రలు చేసిన ఆయన జడవకుండా ఉండడం ఆయనకు దేవుడు ఇచ్చిన వరమని అలాంటి నాయకునికి దేవుళ్ళు ఎప్పటికీ అండదండ లంధిస్తారని అన్నారు అలాగే భవిష్యత్తులో కూడా ఆయన జన్మదినం ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు ఓలాల శ్రీకాంత్, హరీష్, కౌశిక్ సుమన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటికల

- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు

**జమ్మికుంట, జూన్ 3 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని దశాబ్ద కాలంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ఇండ్ల నిర్మాణానికి అనుమతి పత్రాలు జారీ చేయడంతో వారి కళ్ళల్లో ఆనందం కనబడుతుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుమతి పత్రాలు జారీ చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూబీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంతో, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు దశాబ్ద కాలం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే అందజేయడం జరిగింది అని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఈ హుజురాబాద్ నియోజకవర్గానికి ఇవ్వలేదని ఏద్దెవా చేశారు. నేడు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు చేసేటువంటి తప్పుడు ప్ర చారాలను ప్రజలు నమ్మవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడతలో న్యాయం జరుగుతుందని తెలియజేశారు. భవిష్యత్తులో



కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు ఉపాధ్యక్షులు బోలవేనా శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ మెబర్స్ గుర్రపు సంపత్ రెడ్డి, వేల్పుల మేఘన, పర్లపెల్లి స్వప్న పాల్గొనడం జరిగింది.

## పారమిత స్కౌట్ విద్యార్థులకు ముఖ్యమంత్రిచే ప్రశంసలు



**కరీంనగర్, జూన్3 (నినాదం న్యూస్) :** స్థానిక మంక మ్మతోట లోని పారమిత ఉన్నత పాఠశాల స్కౌట్స్ జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పారమిత విద్యా ర్థులు కవాతు చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ముఖ్య మంత్రి చే ప్రశంసలు పొందారని ప్రధానోపా ధ్యాయులు బాలాజీ తెలిపారు. రాష్ట్ర స్థాయి తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో హైదరా బాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి,మేడ్చల్, కరీంన గర్ జిల్లాల నుండి 73 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొనగా, పారమిత ఉన్నత పాఠశా లలో 8వతరగతి చదువుతున్న చిగురు సమర్థ్, 10 వ తరగతి చదువుతున్న బోయినిపల్లి లక్ష్మీ గణేష్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి, ముఖ్య మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు.కవాతు చేసిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సంధర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి మొండయ్య, పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయ కర్తలు, గైడ్ కెప్టెన్ రజిత లు అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ మంజూరు

- హెల్ప్‌లైన్‌ను సద్వినియోగం చేసుకోండి
- ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్




**జమ్మికుంట, జూన్ 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు అయ్యిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ తెలిపారు. డిగ్రీ అడ్మీషన్ల కోసం దోస్త్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేటప్పుడు సాంకేతికమైన సమస్యలు, దరఖాస్తు పరమైన సమస్యలు, వెబ్ ఆప్షన్ల వంటి సమస్యలు తలెత్తినప్పుడు దోస్త్ హెల్ప్ లైన్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యా ర్థుల సౌకర్యార్థం కోసం కళాశాల విద్యశాఖ కమీషనరేట్ అధికారులకు విజ్ఞప్తి చేయగా, అధికారులు వెంటనే స్పందించి జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు చేసారని, హెల్ప్ లైన్ సెంటర్ ను మంజూరు చేసిన కళాశాల విద్యాశాఖ కమీషనర్ శ్రీమతి దేవసేన కి, కళాశాల విద్య శాఖ జాయింట్ డైరెక్టర్లు డా. రాజేంద్రసింగ్, డా. బాల భాస్కర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లాలోనే ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల తర్వాత జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే దోస్త్ హెల్ప్ లైన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో ఏ సమస్య వచ్చినా విద్యార్థులు కరీంనగర్ లేదా హనుమకొండ వేళ్ళేవారని, ఇప్పుడు విద్యార్థులకు ఆ సమస్య లేదన్నారు. డిగ్రీ అడ్మీషన్ల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు దోస్త్ ఆన్లైన్లో దరఖాస్తు స్వీకరణ, వెబ్ ఆప్షన్ల నమోదులో ఎలాంటి సమస్యలు తలెత్తిన కళాశాలలోని దోస్త్ కో-ఆర్డినేటర్ ఎల్. రవిందర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకాంత్ లను 9491114511, 9949494549, 9849689956 లకు సంప్రదించగలరని పేర్కొ న్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని స్వనియోగం చేసుకోవాలని ఆయన కోరారు

అవని

# యూరిక్ యాసిడ్ రాళ్ళు అంటే ఏమిటి..?

**యునైటెడ్ స్టేట్స్‌లో ప్రతి 10 మందిలో ఒకరికి వారి జీవితంలో ఏదో ఒక సమయంలో కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. ఈ సందర్భాలలో యూరిక్ యాసిడ్ రాళ్ళు 8% నుండి 10% వరకు ఉంటాయి. మరీ యూరిక్ యాసిడ్ రాళ్లు అంటే ఏమిటి? ఇవి ఏర్పడటానికి కారణమేంటో ఇప్పుడు చూద్దాం...**

యూరిక్ యాసిడ్ రాళ్ళు అనేది ఒక రకమైన కిడ్నీ స్టోన్ వ్యాధి. మూత్రంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నప్పుడు అవి మూత్రపిండాలలో ఏర్పడతాయి. దీని వల్ల మూత్రపిండాలలో యూరిక్ యాసిడ్ స్ఫటికాలు పేరుకుపోతాయి. మూత్రపిండాల నుండి వచ్చే ఈ గట్టి, స్ఫటికాకార నిక్షేపాలు మూత్ర నాళం నుండి మూత్ర నాళంలోకి ప్రయాణిస్తాయి. కదలని రాళ్ళు గణనీయమైన నొప్పి, పునరావృత మూత్ర నాళ అవరోధం, ఇన్ఫెక్షన్ లేదా ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి.

**యూరిక్ యాసిడ్ అంటే ఏమిటి?**
యూరిక్ యాసిడ్ అనేది ప్యూరిన్ జీవక్రియ ఉప ఉత్పత్తి. ఇది కొన్ని ఆహారాలలో కనిపించే, శరీరం సహజంగా ఉత్పత్తి చేసే పదార్థం. సాధారణంగా, యూరిక్ యాసిడ్ మూత్రంలో కరిగిపోతుంది. సమస్య లేకుండా విసర్జింపబడుతుంది. అయితే, మూత్రం చాలా ఆమ్లంగా లేదా కేంద్రీకృతంగా మారినప్పుడు, యూరిక్ ఆమ్లం స్ఫటికీకరించుతుంది. ఇది రాళ్ళు ఏర్పడటానికి దారితీస్తుంది. ఈ రాళ్ళు చిన్న ధాన్యాల నుండి పెద్ద, అడ్డంకి ద్రవ్యరాశి వరకు ఉంటాయి. కాల్షియం ఆధారిత రాళ్ల



మాదిరిగా కాకుండా, యూరిక్ యాసిడ్ రాళ్లను తరచుగా జీవనశైలి మార్పులతో చికిత్స చేయవచ్చు. ఇది ముందస్తు గుర్తింపును చాలా కీలకం చేస్తుంది.

**యూరిక్ యాసిడ్ రాళ్ల లక్షణాలు...**
చిన్న రాళ్ళు లక్షణాలు లేకుండానే బయటకు వెళ్ళగలిగినప్పటికీ, పెద్ద రాళ్ళు నొప్పి, మూత్ర విసర్జనలో ఇబ్బంది, ఇన్ఫెక్షన్, ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. ఇక్కడ కొన్ని సాధారణ లక్షణాలు ఉన్నాయి. మీ నడుము కింది భాగంలో ఇరువైపులా తీవ్రమైన నొప్పి, అస్పష్టమైన పార్శ్వ నొప్పి, లేదా తగ్గని కడుపు నొప్పి, మూత్రంలో రక్తం, వికారం లేదా వాంతులు, జ్వరం అండ్ చలి, దుర్వాసనతో కూడిన మూత్రం లేదా అతిగా మూత్రం వెళ్లడం వంటివి.

**యూరిక్ యాసిడ్ రాళ్లకు కారణాలు ఏమిటి?**
యూరిక్ యాసిడ్ రాళ్ళు ఏర్పడటానికి అనేక కారణాలున్నాయి. వాటిలో కొన్ని చూసినట్లైతే.. ఆహారంలో యూరిక్ యాసిడ్ లేదా ప్రోటీన్‌ను ప్రాసెస్ చేయడంలో ఇబ్బంది.. శరీరం యూరిక్ యాసిడ్ లేదా ప్రోటీన్‌ను ప్రాసెస్ చేయలేనప్పుడు, మూత్రంలో ఆమ్లం పేరుకుపోతుంది. ఇది తరచుగా జీవసంబంధమైన తల్లిదండ్రుల నుండి వారసత్వంగా వస్తుంది. ఇది గౌట్ వంటి పరిస్థితులలో కనిపిస్తుంది, ఈ పరిస్థితి రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు ఎక్కువగా ఉండటం, కీళ్లలో స్ఫటికాల బాధాకరమైన నిక్షేపాలు ఏర్పడటం వంటిది. డయాబెటిస్ ఉన్నవారికి యూరిక్ యాసిడ్ రాళ్ళు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుంది.

**అధిక ప్యూరిన్ ఆహారాలు..**
యూరిక్ యాసిడ్ రాళ్లకు ప్రధాన కారణాలలో ఒకటి ప్యూరిన్లు అధికంగా ఉండే ఆహారం. ఇది యూరిక్ యాసిడ్ ఉత్పత్తిని పెంచుతుంది. గొడ్డు మాంసం, పౌల్ట్రీ, పంది మాంసం, చేపలు (హెర్రింగ్, ట్రౌట్, సార్డిన్స్), ఎర్ర మాంసం, ముఖ్యంగా కాలేయం వంటి అవయవ మాంసాలు వంటి ఆహారాలలో ప్యూరిన్లు అని పిలిచే సహజ రసాయన సమ్మేళనం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రక్తం, మూత్రంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను పెంచుతుంది. రాళ్లు ఏర్పడటానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.

# నడుం నొప్పితో ఇబ్బందిగా ఉందా..

## ఇలా చేయండి.. నొప్పి మాయం అవుతుంది..!



నేటి డిజిటల్ జీవనశైలిలో ఎక్కువసేపు కూర్చోవడం, శరీరాన్ని కదపకపోవడం వెన్నునొప్పికి కారణమవుతుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని బాధిస్తుంది. భారతదేశంలోనే సగం మంది ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే వెన్నునొప్పిని తగ్గించవచ్చు. సరైన భంగిమ.. చెడ్డ భంగిమ వల్ల వెన్నునొప్పి ఎక్కువ అవుతుంది. ఎక్కువసేపు వంగి కూర్చోవడం, సరిగ్గా నడవకపోవడం వెన్నెముకపై ఒత్తిడిని పెంచుతుంది. నిటారుగా కూర్చోవడం అలవాటు చేసుకోవాలంటే టెక్నాలజీ సహాయం తీసుకోవచ్చు. కొన్ని ధరించగలిగే పరికరాలు మీ భంగిమను గుర్తు చేస్తాయి. ఇవి వెన్నెముకను నిటారుగా ఉంచడానికి సహాయపడతాయి.

**బరువు నియంత్రణ..** బొడ్డు చుట్టూ అధిక బరువు ఉంటే వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. అందుకే మొక్కలతో తయారైన ఆహారం ఎక్కువగా తీసుకోవాలి. మాంసం తక్కువగా తీసుకుంటే బరువు నియంత్రణలో ఉంటుంది. అలానే శరీరంలో వాపు తగ్గుతుంది.

**క్రమం తప్పని వ్యాయామం..** బలమైన వెన్నెముకకు సరైన వ్యాయామం అవసరం. రోజూ కనీసం 10 నిమిషాలు వ్యాయామం చేయడం ద్వారా వెన్నెముక బలపడుతుంది. జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే యూట్యూబ్ లేదా ఆన్‌లైన్ దినచర్యలతో వ్యాయామం చేయొచ్చు. ఇది సులభంగా సాధ్యమవుతుంది.

**వస్తువులను సరిగ్గా ఎత్తడం..** వస్తువులు కదిలించేటప్పుడు తప్పుగా ఎత్తితే వెన్నుకి గాయంకావచ్చు. ఇప్పుడు మార్కెట్‌లో స్మార్ట్‌లిఫ్టింగ్ అసిస్టెంట్‌లు అందుబాటులో ఉన్నాయి. ఇవి మీరు ఎత్తే వస్తువు బరువును గుర్తించి.. ఎలా సురక్షితంగా ఎత్తాలో సూచిస్తాయి. ఇలా చేస్తే అనవసరమైన ఒత్తిడి తగ్గుతుంది. ప్రతి అరగంటకు లేదా గంటకు చిన్న విరామం తీసుకుని సాగదీసే వ్యాయామాలు చేయాలి. ఫోన్‌లో అలారాలు పెట్టుకోవచ్చు. ఒక్క రెండు నిమిషాలు శరీరాన్ని సాగదీయడం వల్ల కండరాల్లోని ఉద్రిక్తత తగ్గుతుంది. శరీర కదలిక సౌలభ్యం మెరుగవుతుంది. దీనివల్ల వెన్ను నొప్పి కూడా తగ్గుతుంది. ఈ సాధారణ అలవాట్లు పాటిస్తే వెన్నునొప్పిని తగ్గించవచ్చు.

# ఈ నీళ్లు తాగితే మ్యాజిక్ జరుగుతుంది..!

## అందానికి అసలు సీక్రెట్ ఇదే..



కుంకుమపువ్వు ఒక విలువైన ఔషధ మొక్క. దీన్ని జాఫ్రాన్ అని కూడా పిలుస్తారు. ఇది ఎక్కువగా హిమాలయ ప్రాంతాల్లో పెరుగుతుంది. చిన్న చిన్న తంతువుల్లా ఉండే ఈ కుంకుమపువ్వు శరీరానికి ఎన్నో ప్రయోజనాలను ఇస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు శరీర ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ముఖ్యంగా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు దీనిలో ఉండే పోషకాలు ఎంతో తోడ్పడతాయి. చర్మానికి మెరుపు రావాలంటే శరీరం లోపల శుభ్రంగా ఉండాలి. జీర్ణవ్యవస్థ బాగా పనిచేస్తే రక్తంలో మలినాలు తక్కువగా ఉంటాయి. రక్తప్రసరణ బాగా జరిగితే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కుంకుమపువ్వు నీరు ఈ రెండు అంశాలను మెరుగుపరుస్తుంది. ఇది జీర్ణక్రియను చక్కబెడుతుంది. రక్త ప్రసరణను గణనీయంగా మెరుగుపరుస్తుంది. ప్రతి రోజు శరీరంలోకి కలుషిత పదార్థాలు, ఫాస్ట్‌ఫుడ్ వల్ల మలినాలు చేరతాయి. ఇవి చర్మంపై మొటిమలు, మచ్చలు వంటి సమస్యలు తీసుకురావచ్చు. కుంకుమపువ్వు నీరు ఈ మలినాలను శరీరం నుంచి బయటకు పంపిస్తుంది. తద్వారా చర్మం సహజంగా మెరుస్తుంది. ముఖం నిగారింపుగా కనిపిస్తుంది. సహజంగా వెలిగే ముఖం కోసం ఇది ఒక మంచి సహాయక మార్గం. చాలా మందిని బాధించే మరో పెద్ద సమస్య మొటిమలు. ఈ మొటిమల వల్ల ముఖం మీద మచ్చలు, మంటలు కనిపిస్తాయి. కుంకుమపువ్వులో ఉండే యాంటీ సెప్టిక్ లక్షణాలు చర్మాన్ని శుభ్రంగా ఉంచుతాయి. ఇది మొటిమలను తగ్గించడంలో సహాయపడుతుంది. క్రమంగా మచ్చలు మసకబారతాయి. చర్మం మృదువుగా, మెరిసేలా మారుతుంది.

కుంకుమపువ్వు నీరు తయారు చేయడం చాలా సులువు. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో రెండు నుండి మూడు కుంకుమపువ్వు తంతులను వేసి రాత్రంతా నానబెట్టండి. ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగాలి. ప్రతిరోజూ ఇలా తాగడం వల్ల మీ శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిపోయి.. శరీరం శుభ్రంగా మారుతుంది. ఇది మీ ముఖానికి సహజమైన మెరుపును అందిస్తుంది. శరీరాన్ని తేలికగా ఉంచుతుంది. కుంకుమపువ్వు నీరు తాగేటప్పుడు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం అవసరం. ఒత్తిడి తగ్గించుకోవాలి. మంచి నిద్ర కావాలి. పండ్లు, కూరగాయలతో కూడిన ఆహారం తీసుకుంటే ఇది మరింత మంచి ఫలితాలను ఇస్తుంది. ఈ మూడు అంశాలు కలిస్తే ముఖం మీద తేజం స్వతహాగా కనిపిస్తుంది. కుంకుమపువ్వు నీరు సహజమైన, హానికర రసాయనాలు లేని అందాన్ని అందించే మార్గం. దీన్ని ప్రతిరోజూ ఉపయోగించటం వల్ల చర్మం మృదువుగా మారుతుంది. మొటిమలు తగ్గుతాయి. ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

# ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ ఉపయోగిస్తున్నారా..!

**ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి, ఆరోగ్యానికి హానికరమని తెలిసిందే. కానీ మనం రోజూ ఉపయోగించే వాటర్ బాటిల్స్ కూడా నిద్రలేమి సమస్యకు దారితీస్తాయనే విషయం మీకు తెలుసా? రీసెంట్ స్టడీలో అదే వెల్లడైంది.**



## నిద్రలేమితో బాధపడుతున్నారా కారణం ఇదీనేమో..?

ఎన్విరాన్మెంట్ ఇంటర్నేషనల్ జర్నల్‌లో పబ్లిషైన అధ్యయనం ప్రకారం ఫీడింగ్ ట్యూబ్‌లు, హైడ్రేషన్ పౌచ్‌లు, వాటర్ బాటిల్స్ వంటి సాధారణ ప్లాస్టిక్ వస్తువుల నుంచి బయటకు వచ్చే రసాయనాలు మన సిర్కాడియన్ రిథమ్‌ను ప్రభావితం చేస్తాయి. ఇది కెఫిన్‌తో సమానమైన ప్రభావాన్ని చూపుతుందని పరిశోధకులు పేర్కొన్నారు. సాధారణంగా బయటకు వెళ్లనప్పుడో, జర్నీ చేస్తున్నప్పుడో చాలా మంది తమ బ్యాగులో పెట్టుకునే ముఖ్యమైన వస్తువుల్లో వాటర్ బాటిల్ తప్పకుండా ఉండి ఉంటుంది. ఫంక్షన్లలో, వర్క్ ప్లేస్‌లలో కూడా వీటిని యూజ్ చేస్తుంటారు. అయితే వీటి వినియోగం మానవులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకోవడానికి నార్వేజియన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్లాస్టిక్ టాక్సికాలజీ నిపుణుడు వార్టిన్ వాగ్నర్ నేతృత్వంలోని పరిశోధకులు ప్రయత్నించారు. పీవీసీ (PVC), అలాగే పాలీయురేథేన్ ఉత్పత్తుల నుండి సంగ్రహించిన రసాయనాలను విశ్లేషించారు. ఈ ఉత్పత్తులు బొమ్మలు, ఫర్నిచర్, ఆహార ప్యాకేజింగ్‌లో సర్వసాధారణంగా ఉపయోగించబడుతుంటాయి. తాజా పరిశోధనలో భాగంగా పీవీసీ(polyvinyl chloride), అలాగే పాలీయురేథేన్ ఉత్పత్తుల నుంచి సేకరించిన రసాయనాలను పరిశోధకులు ల్యాబ్ పరీక్షించారు. కాగా ఈ కెమికల్స్ కణాలలోని మాలిక్యులర్ క్లాక్ సిగ్నల్‌లను మార్చగలవని, శరీర జీవ గడియారాన్ని(body clock) 17 నిమిషాల వరకు ఆలస్యం చేయగలవని తేలింది. అంటే ఈ పరిస్థితి స్లీపింగ్ సైకిల్స్(sleep cycles)ను దెబ్బతీస్తుంది. ఊబకాయం, రోగనిరోధక వ్యవస్థ లోపాలు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ముఖ్యంగా ఇటీవల నిద్రలేమికి సమస్యలకు దారితీస్తున్న ప్రధాన కారణాల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ అధిక వినియోగం కూడా ఒకటని పరిశోధకులు అంటున్నారు. కాబట్టి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, సురక్షితమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని సూచిస్తున్నారు.




# NINADAM MARKET

## ఆల్‌టైం గరిష్ఠాన్ని తాకిన బ్యాంక్ నిఫ్టీ..

### నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు (Stock market) నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఆరంభంలోనే తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఐటీ, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాలు సూచీలను కిందకు లాగాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. దీంతో ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు.. చివరకు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 81,492.50 పాయింట్ల (క్రితం ముగింపు 81,373.75) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీ ఇంట్రాడేలో 81,774.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ప్రధాన షేర్లలో అమ్మకాలతో డీలా పడిన సూచీ 80,575.09 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 636 పాయింట్ల నష్టంతో 80,737 వద్ద ముగిసింది. నిఫ్టీ 174 పాయింట్ల నష్టంతో 24,542.50 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టీసీఎస్, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎంఅండ్ఎం షేరు మాత్రమే లాభపడింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.56 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,355 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**ఆల్‌టైం గరిష్ఠానికి బ్యాంక్ నిఫ్టీ**
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి ప్రధాన షేర్లు రాణించడంతో బ్యాంక్ నిఫ్టీ ఆల్ టైం గరిష్ఠాన్ని తాకింది. ఉదయం 9:30 గంటల సమయంలో 56,161.40 వద్ద తాజా రికార్డును నెలకొల్పింది. తర్వాత మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాల్లోకి జారుకుంది.

# త్వరలో భారత్‌తో వాణిజ్య ఒప్పందం

## అమెరికా వాణిజ్య కార్యదర్శి

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారు కానుందని అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. ఒప్పందం కుదిరేందుకు ఎంతో దూరం లేదని వాషింగ్టన్‌లో జరిగిన భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో అన్నారు. చర్చల సందర్భంగా రెండు దేశాలు ఉమ్మడి ప్రయోజనాలను కనుగొన్నాయని, ఇది దీర్ఘకాలిక చర్చలలో పురోగతిని సూచిస్తుందని వెల్లడించారు. సమీప భవిష్యత్తులో యునైటెడ్ స్టేట్స్, భారత్ మధ్య ఒప్పందాన్ని చూస్తారు. భారత ప్రభుత్వం తరపున సరైన వ్యక్తిని పంపితే, తమ వైపు నుంచి కూడా సరైన వ్యక్తిని పంపిస్తాం. తద్వారా ద్వైపాక్షిక ఒప్పందం కుదురుతుంది. భారత్‌తో పాటు అమెరికాతో ముందుగా ఒప్పందం చేసుకునే దేశాలకు మెరుగైన డీల్ సొంతమవుతుంది. జూలై 4-9 తేదీల్లోపు ఒప్పందం కోసం ముందుకొచ్చే దేశాలకు అవకాశాలు



ఉంటాయని లుట్నిక్ వివరించారు. వాషింగ్టన్‌లో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం సదస్సులో ఆయన వ్యాఖ్యలు, వాణిజ్య ఒప్పందాలను వేగవంతం చేయడానికి ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అద్దం పడుతోంది.

**పరస్పర మార్కెట్లకు ప్రాధాన్యత**
ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా వాణిజ్యంపై అధిక సుంకాలు విధిస్తున్నాయనే కారణంతో అనేక దేశాలపై పరస్పర సుంకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ సైతం వీలైనంత త్వరగా ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. రెండు దేశాలు కలిసి ఓ అభిప్రాయానికి వచ్చాయి. వ్యాపారాల విషయంలో పరస్పర మార్కెట్లకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరమని ఉందని, దానికోసం ఒప్పందం ఖరారు కోసం పనిచేస్తున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ సోమవారం నాటి ప్రకటనలో తెలిపారు. ఇటీవలే భారత పర్యటనకు వచ్చిన అమెరికా అధికారుల బృందం ఢిల్లీ పర్యటనలో ఉంది. ఈ నెలాఖరు నాటికి ఒప్పందం ఓ కొలిక్కి రానుందని సమాచారం.

# మరోసారి ఉద్యోగులకు షాకిచ్చిన మైక్రోసాఫ్ట్..

ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ (Microsoft) మరోసారి ఉద్యోగులకు షాకిచ్చింది. సంస్థ నిర్వహణను పునర్వ్యవస్థీకరించడంకోసం దాదాపు 300 మందికిపైగా ఉద్యోగులకు లేఆఫ్స్ (layoffs) ప్రకటించినట్లు తెలిసింది. ఈ తొలగింపులు ప్రధానంగా అమెరికాలోని వాషింగ్టన్ కార్యాలయం నుంచి జరిగాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత పరిణామాల దృష్ట్యా సంస్థ వ్యూహాల్లో మార్పులు చేస్తోందని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఈ మార్పుల క్రమంలో తీసుకున్న చర్యల్లో భాగంగానే తాజా ఉద్యోగ తొలగింపులు చోటుచేసుకున్నాయి. ఇక మైక్రోసాఫ్ట్ తాజా లేఆఫ్స్ ఏ విభాగాల్లో జరిగాయో అధికారికంగా వెల్లడించలేదు. అయితే, గత నెలల లేఆఫ్స్ ఉదాహరణలను బట్టి చూస్తే, ప్రధానంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రాజెక్ట్ మేనేజర్లు వంటి టెక్నికల్ విభాగాల ఉద్యోగులపై అధిక ప్రభావం పడే అవకాశముంది. అలాగే, తాజా ఉద్యోగ కోతలు సంస్థ మొత్తం ఉద్యోగుల్లో 1 శాతం కన్నా తక్కువగా ఉన్నట్లు ది సియాటిల్ టైమ్స్ నివేదిక




తెలిపింది. ఇదే మైక్రోసాఫ్ట్ గత నెలలో (మే 2025) సైతం దాదాపు 6,000 మందిని ఉద్యోగాల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఇది మొత్తం ఉద్యోగులలో సుమారు 3 శాతం మేరకు ఉంటుంది. ఈ నిర్ణయం 2023లో 10,000 మంది ఉద్యోగులను తొలగించిన తర్వాత మైక్రోసాఫ్ట్ చరిత్రలో రెండవ అతిపెద్ద ఉద్యోగ కోతగా నమోదైంది.

తొలగింపులపై సంస్థ ఏం చెప్పిందంటే.. 'వ్యవస్థను సరళతరం చేయడం, మేనేజ్‌మెంట్ స్థాయిలను కుదించడం వంటి చర్యల ద్వారా సంస్థ నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకుంటున్నాం' అని తెలిపింది. ఇంతకముందు కూడా, 2025 జనవరిలో పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ నుంచి తొలగించారు. ఇక జూన్ 2024 నాటికి మైక్రోసాఫ్ట్‌లో మొత్తం 2,28,000 మంది ఫుల్‌టైమ్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో సుమారు 55 శాతం ఉద్యోగులు అమెరికాలో ఉన్నారు. ఈ క్రమంలో కంపెనీ వ్యూహాత్మక మార్పుల ప్రభావం మొదటగా యూఎస్ ఉద్యోగులపైనే పడేలా చేస్తోంది. మైక్రోసాఫ్ట్ తీసుకుంటున్న ఈ చర్యలు కంపెనీ భవిష్యత్తు వ్యూహాలకు అనుగుణంగా ఉన్నప్పటికీ, ఉద్యోగులకు మాత్రం ఇది నిరాశ కలిగించే పరిణామమే. టెక్ పరిశ్రమలో ఏఐ ఆధారిత ఆటోమేషన్, ఖర్చు నియంత్రణ, సమర్థత పెంపు వంటి అంశాలే ప్రస్తుతం ఉద్యోగ భద్రతపై మేఘం వేసేలా చేస్తున్నాయి.

# టాటా హారియర్ ఈవీ విడుదల..!

## ఒక్కసారి ఛార్జి చేస్తే 627 కిలో మీటర్ల ప్రయాణం



టాటా మోటార్స్ తన ఫ్లాగ్‌షిప్ కార్లలో ఒకటైన హారియర్‌లో విద్యుత్తు వేరియంట్(Tata Harrier ev)ను మంగళవారం భారత మార్కెట్లోకి లాంచ్ చేసింది. ఇప్పటికే సోషల్ మీడియాలో విడుదల చేసిన కారు లుక్స్ ఆటోమొబైల్ ప్రియులను ఆకర్షించాయి. విలాసవంతమైన పవర్‌ఫుల్ కార్లలో లభించే పలు ఫీచర్లను వినియోగదారులకు టాటా ఈవీ అందుబాటులోకి తీసుకొచ్చింది. నాలుగు వర్ణాల్లో ఇది అందుబాటులోకి వచ్చింది. వాటిల్లో ఎంపవర్డ్ ఆక్సైడ్, నైనిటాల్ నక్టర్న్, ప్రిస్టైన్ వైట్, ప్యూర్ గ్రే ఉన్నాయి. ఇక పూర్తిగా నలుపు రంగులోని స్టెల్త్ ఎడిషన్ కూడా టాటా విక్రయించనుంది. దీని బ్యాటరీ ప్యాక్‌కు లైఫ్‌టైమ్ వారెంటీ ఉందని టాటా పేర్కొంది. ఈ కారు ఎక్స్ షోరూమ్ ప్రారంభ మోడల్ ధర రూ.21.49 లక్షలగా ప్రకటించింది. ఈ కారు బుకింగ్స్ జులై 2వ తేదీ నుంచి మొదలు పెట్టనున్నట్లు టాటా ప్రతినిధులు తెలిపారు.

టాటా హారియర్ ఈవీ (Tata Harrier ev) 0-100 స్పీడును కేవలం 6.3సెకన్లలో అందుకొని ఈ శ్రేణిలో వేగవంతమైన ఈవీగా నిలిచింది. డ్రిఫ్ట్, బూస్ట్ మోడ్‌లో డ్యూయల్ మోటార్ క్యూడబ్ల్యూడీ (క్వాడ్ వీల్ డ్రైవ్) నాలుగు చక్రాలకు శక్తిని సరఫరా చేస్తుంది. ఇక డ్రైవింగ్‌లో శాండ్, రాక్ క్రాల్, బూస్ట్‌మోడ్, ట్రాన్స్‌పరెంట్ మోడ్, ఆఫ్ రోడ్ అసిస్ట్ వంటివి ఆరు రకాల మోడ్‌లు ఉన్నాయి. ముఖ్యంగా ట్రాన్స్‌పరెంట్ మోడ్‌లో వాహనం కింద రోడ్డును నేరుగా స్క్రీన్‌లో వీక్షించే అవకాశం ఉంది. ఇది ఆఫ్‌రోడ్ ప్రయాణాలకు బాగా ఉపయోగపడుతుంది. ఒక కారులో నుంచి మరో కారుకు ఛార్జింగ్ చేసుకొనే అవకాశం దీనిలో ఉంది. హారియర్ ఈవీని ఒక్కసారి ఛార్జి చేస్తే 627 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని ఎంఐడీసీ సర్టిఫై చేసింది. సుదూర ప్రయాణాలకు ఇది అనుకూలంగా ఉంటుంది. దీనిని ఫాస్ట్ ఛార్జింగ్‌లో పెడితే కేవలం 15 నిమిషాల్లో 250 కిలోమీటర్లు ప్రయాణానికి సరిపడేలా బ్యాటరీ సిద్ధమవుతుంది. దీనిలో మ్యాప్లస్ ఆటోఈవీ ఇంటిగ్రేషన్తో డ్రైవర్‌కు సమీపంలోని ఛార్జర్స్ తెలుస్తాయి. ఈ ఎస్‌యూవీలో తొలిసారి 14.5 అంగుళాల శామ్‌సంగ్ నియో క్యూఎల్ఈడీ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ను అమర్చారు. దీనిని జేబీఎల్ బ్లాక్ 10 స్పీకర్ సిస్టమ్, డాల్బీ అట్మోస్‌కు అనుసంధానించారు. ఈ కారులో 540 డిగ్రీ కెమెరా అదనపు ఆకర్షణగా నిలిచింది. బ్లైండ్‌స్పాట్ మానిటరింగ్, 128 జీబీ స్టోరేజీతో బిల్ట్‌ఇన్ డాష్‌కామ్, క్యూఆర్ ఆధారంగా వీడియోలను తిరిగి పొందే అవకాశం కల్పించారు. ఈ కారులో రిమోట్ ఫీచర్లు కూడా అదనపు ఆకర్షణగా నిలిచాయి. ఆటోపార్క్ అండ్ సమన్ మోడ్ సాయంతో వాహనాన్ని రిమోట్ పార్కింగ్ చేయించవచ్చు. ఇక స్మార్ట్ ఫోన్, స్మార్ట్ వాచ్, ఎన్ఎఫ్‌సీ కార్డు సాయంతో డిజిటల్ కీ యాక్సెస్ చేయవచ్చు. రిమోట్ స్టార్ట్, రివర్స్ వంటి కూడా దీనిలో ఉన్నాయి. డ్రైవ్‌పే ఆప్షన్‌ను కూడా టాటా అందుబాటులోకి తీసుకొచ్చింది. టోల్, పార్కింగ్ వంటి సేవలకు దీని ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

# బడి బాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**.ఆసిఫాబాద్, జూన్ 3 ( నినాదం న్యూస్):** జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య తో కలిసి విద్యాశాఖ, పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, కార్మిక, మహిళ శిశు సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, మైనారిటీ, గిరిజన సంక్షేమ, షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ అధికారులతో బడిబాట కార్య క్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బం దీగా నిర్వహించాలని తెలిపారు. అన్ని గ్రామాలలో, మున్సిపాలి టీలలో బడిబాట కార్యక్రమం ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలు, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ పాఠశాలలో చేర్పించే విధంగా కార్యచరణ చేపట్టాలని, గ్రామాలలో గల ప్రతి ఇంటిని సందర్శించి 5 సంవత్సరాల వయసు నిండిన వారిని గుర్తించి పాఠశాలలకు పంపించే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గడప గడప కార్యక్రమం నిర్వహించి అంగన్వాడీలలో 5 సంవత్సరాల వయసు గల వారిని గుర్తించాలని, పరిశ్రమలలో, ఇటుక



బట్టీలలో, హోటళ్లలో పనిచేసే బాల కార్మికులను గుర్తించాలని, ముఖ్యంగా బాలికలు ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో బడిబాట కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, ఐ. కె. పి. ఎ. పి. ఎం., ఉపాధి హామీ పథకం ఎ. పి. ఓ., ఎస్. ఐ. లతో కూడిన మండల కమిటీలు ఏర్పాటు చేసి వారికి కొన్ని పాఠశాలలను పర్యవేక్షణ కొరకు అప్పగించాలని తెలిపారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో ఉండే ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో



సమన్వయం చేసుకోవాలని, బడిబాట కార్యక్రమం ద్వారా అర్హత కలిగి 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు బడిలో ఉండే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యం లో మాస్టర్ మైండ్స్ ద్వారా నిర్వహించే ఆన్లైన్ తరగతులకు గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, షెడ్యూల్డ్ కుడాల అభివృద్ధి శాఖ ఉపాసంచాలకు సజీవన్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నబీమ్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గట్టేపల్లి విద్యార్థిని



**.సుల్తానాబాద్, జూన్ 03(నినాదం న్యూస్):** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గట్టెపల్లి ప్రభు త్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సత్తా చాటిం ది. ఆదివారం హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ షాట్ పుట్ 12 సంవత్సరాల బా లికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించినజి.ర మాదేవిని సుల్తానాబాద్ ఎంఈఓ రాజయ్య, ఏ ఏ పీసీ చైర్మన్ కళ్యాణి, పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు అన్నపూర్ణ అభినందించారు. ఈ కా ర్యక్రమంలో పిడి ప్రణయ్, పెద్దపల్లి అథ్లెటిక్స్ అసో సియేషన్ సెక్రెటరీ గట్టయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కుర్రోడు హీరో అయ్యాడు



**.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 03, (నినాదం న్యూస్ ):** సినిమా అతనకో కల. చిన్నతనం నుంచి నటనపై ఎక్కువ మక్కువ ఉండేది. ఎలాగైనా నటుడు అవ్వాలని పట్టుదలతో ధైర్యంగా ముందుకు సాగాడు. మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణానికి చెందినలక్కీ వెంకట్ ధాత్రి " సినిమాలో హీరోగా నడిచే అవకాశం లభించింది. సినిమాలో నటించి తన సత్తా చాటుకున్నాడు. ధాత్రి సినిమా పోస్టర్ విడుదలను కొమురవెల్లి ప్రాంతంలోని ద్వారకా రిసార్ట్ లో సోమవారం సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కామ్ ప్రొడ్యూసర్ పయ్యావుల గిరి,హీరో లక్కీ వెంకట్, హీరోయిన్ ఆధ్యా శర్మ ,జబర్దస్త్ నటుడు జీవన్,నటి రోహిణి, మ్యూజిక్ డైరెక్టర్, నవనీత్, నటుడు ఉప్పులేటి రవి ఇతర ఆర్టిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే వేతనాలు చెల్లించాలి



**.మంచిర్యాల ప్రతినిధి జూన్ 3 (నినాదం న్యూస్):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ కు పలు డిమండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భం గా యూనియన్ జిల్లా గౌరవ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఎండీ సోహెల్ ఖాన్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికుల మే నెల జీతభత్యాలు రాకపోవడంతో కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కార్మికులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ప్రతి రోజూ తినడానికి కనీసం బియ్యం,పప్పులు కొందం అన్న వారి దగ్గర చిల్లి గవ్వ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్మికులు పరిస్థితి చాలి, చాలని జీతాలతో కార్మికులు పనిచేస్తున్నారని ,అదే విధంగా ఈ నెల నుండి విద్యాసంస్థలు ప్రారంభం కానున్నయని పిల్లలకు, పార్యపుస్తకాలు,బ్యాగులు, విద్యసంస్థల ఫీజులు చెల్లించవలసి ఉంటుంది ఇలా అనేక సమస్యలతో బాధపడుతున్నారని, బక్రీద్ పండుగ కూడా ఈ నెల 7వ తేదిన ఉన్నందున వాళ్ళు కూడా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారు.కార్మికుల జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా కార్మికులకు చెల్లవలిసిన రెండు నెలల జీతభత్యాలు వెంటనే చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు అవునూరి లింగయ్య, బూడిద సాగర్, లింగయ్య, .బాపు, మల్లయ్య, మొగిలి, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్య కళాశాలలో శుద్ధజల ప్లాంట్ ప్రారంభం

-కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**.ఆసిఫాబాద్, జూన్ 3 (నినాదం న్యూస్):** జిల్లా కేంద్రానికి సమీపంలోని అంకుశాపూర్ గ్రామంలోని ప్రభు త్వ వైద్య కళాశాలలో విద్యా ర్థుల సౌకర్యార్థం శు ద్ధ జలాన్ని అందిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన శుద్ధ జల ప్లాంట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి ఉపయోగకరంగా శుద్ధ జల ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. అనంతరం ఇటీవల పొరుగు సేవల పద్ధతిలో ఎంపికైన వారి ధృవపత్రాలను పరిశీలించారు. వైద్య విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు




**.గోదావరిఖని జూన్ 03 (నినాదం న్యూస్):** రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్‌కి పుట్టిన రోజు సందర్భంగా అంతర్గాం మండల్ పొట్యాల తాజా మాజీ సర్పంచ్ నీరజ వెంక టేష్, రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, సీఐ కి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ప్రజల సేవలో నిరంతరం ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో , మడ్డి అనిల్, రమేష్ స్వామి, రమేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

-డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య



**వనపర్తి ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్):** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది జి. ఉత్తరయ్య అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదిక ప్రాంగణంలో ఖరీఫ్ సీజన్ కు రైతులకు నూతన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రైతులకు నాణ్యత ప్రమాణాలు కలిగిన విత్తనాలను అమ్మాలని, అదే విధంగా భూ తగాదాలు, రైతు సాగు చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. పేద రైతులు ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని, అందుకు టోల్ ఫ్రీ: 15100 కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కురుమయ్య, వ్యవసాయ శాస్త్రవేత్త భరత్ భూషణ్ రావు, గ్రామ రైతులు పాల్గొన్నారు

## బోయిన్ పేట అభివృద్ధి పట్ల అధికారుల నిర్లక్ష్యం



**.మంథని టౌన్ జూన్ 03 (నినాదం న్యూస్):** మంథని మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డ్ అయిన బోయిన్ పేటలోని అభివృద్ధి పనుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతన వేని క్రాంతి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న సంధాన బోయిన్ పేటకుసంబందించిన అభివృద్ధి పనులను కూడా అలాగే వదిలేస్తున్నారు అని అన్నారు.బోయిన్ పేట్ కు ప్రధాన రహదారిలా ఉన్న రెండు రోడ్లకు కలిపి ఉన్న రహదారి ని గత సంవత్సర కాలంగా నత్తనడకన పనులు చేస్తూ ఇటీవల రెండు నెలల క్రితం కంకర వేసి వదిలేసి ఇప్పటి వరకు దానిని చూసిన నాథుడే లేకపోగా ఆ వేసిన కంకర ఇటీవల కురుస్తున్న వర్షాలకుకొట్టుకపోయి గుంతలు పడి నీళ్ళు నిలిచిపోయి వాహనాలు వెళ్ళలేనిస్థితిలో ఉందని కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి వచ్చిందని తెలిపారు.అక్కడ వాహనదారులు అదుపు తప్పి పడిపోతే చాలా పెద్ద ప్రమాదానికి గురైయ్యే అవకాశాలు ఉన్న కూడా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ముందర వర్షాకాలం ఉన్నదన్న ఆలోచన కూడా లేకపోవడం అది వారి అసమర్ధతకు నిదర్శనం అన్నారు.వెను వెంటనే ఆయొక్క రహదారి పనులు పూర్తిచేసి బోయిన్ పేట్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. బోయినపేట అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయకుండా ఇలానే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బోయిన్ పేట్ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది హెచ్చరించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం






• మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య

**.సుల్తానాబాద్, జూన్ 03(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత నా ణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అ ని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య స్పష్టం చేశారు.మంగళవారం సుల్తానాబాద్ మండలం ఐ తరాజుపల్లి, గర్రెపల్లి,కాట్నపల్లి, చిన్న బొంకుర్, పెరకపల్లి, అశోక్ నగర్ గ్రామాల పాఠశాలలను ఎస్‌జిటియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జ యశంకర్ బడి బాట ముందస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య హాజరై బడిబాట కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించి, మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులతో విద్య బోధన చేస్తూ ఉచిత నాణ్యమైన విద్య ను అందిస్తున్నారని అన్నారు.అలాగే సకల సౌకర్యాలతో అత్యున్నత విద్యా ప్రమాణాలతో ఇం గ్లీష్ మీడియం విశాలమైన తరగతిగదులతో ఉన్న తంగా విద్య బోధన జరుగుతుందని ఆయన అ న్నారు. అనంతరం ఎస్ జి టి యు రాష్ట్ర అధ్య క్షులు కరి వేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, గు ణాత్మక మైన విద్యను అందించడానికి ప్రాథమిక విద్య బలోపేతం కావడానికి ఎస్జీటీ ఉపాధ్యాయు లు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. అ నంతరం మాజీ ఎంపీటీసీ దీకొండ భూమేష్ మా ట్లాడుతూ, అనుభవజ్ఞులైన అంకి త భావంతో పనిచేసే ఉపాధ్యాయులు గల మనబడిలో పిల్లల చేర్పించాలని కోరారు. పెద్దపల్లి ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల కిషన్, ముఖ్య కార్యదర్శి తుల సుధా కరరావు, సిరిసిల్ల అధ్యక్షులు రమణారెడ్డి జనరల్ సెక్రెటరీ గోనెస త్యం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి తో పాటు వివిధ పాఠశాలల హెచ్ఎం లు, ఉపాధ్యాయులు వివిధ తల్లిదం డ్రులు, విద్యాభిమానులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ

• ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు



**.సుల్తానాబాద్, జూన్ 03 (నినాదం న్యూస్):** పంట సాగులో నాణ్యమైన విత్తనం రైతన్న కు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుల్తానా బాద్ మండలం కాట్నపల్లి రైతు వేదిక సదస్సులో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ శాఖ వారు తయా రుచేసిన నాణ్యమైన విత్తనాలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు రైతు లకు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లా డుతూ, ఈ విత్తనాలు గ్రామీణ విత్తన సమృద్ధి కోసం తయారు చేయబడినవని, ఈ విత్తనాల ద్వారా వచ్చిన దిగుబడిని తోటి రైతాగంతో విత్తనాలు పంచుకోవాలని అన్నారు. ఏమైనా సమ స్యలు ఉంటే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని, లేదా వ్యవసాయ సిబ్బందికి కలిసి సమస్య వివరించాలని తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ వారు చెప్పే సూచనలు పాటి స్తూ అధిక దిగుబడి పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు, మండల వ్యవసా య విస్తరణ అధికారులు పి.పద్మ ఏ.రాజు డి. ప్రశాంత్ వై.రవితేజ ఆర్.స్వప్న ,సౌమ్య వివిధ గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చట్టాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు

• విలీన గ్రామాలకు 40 శాతం నిధులు కేటాయించాలి
• కలెక్టర్, ఎమ్మెల్యేను కోరిన అఖిలపక్ష ఐక్యవేదిక



**.వనపర్తి ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్) :** విలీన గ్రామాలకు 40 శాతం నిధులు కేటాయించకుండా మున్సిపల్ చట్టాలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని విలీన గ్రామమైన రాజనగరం అమ్మ చెరువు కట్టను అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చెరువుల పునరుద్దీకరణ పనులు చేపట్టిన ఇంకా పనులు పూర్తి కాలేదని, కట్టపై నుండి వెళ్లే దారిలో బ్రిడ్జి కావాల్సి ఉందని, వెంటనే పూర్తి చేయాలని కోరారు. కట్టపై టవర్ లైట్లు వెలగడం లేదని, మున్సిపాలిటీలోని ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. మున్సిపల్ అధికారులు కట్టపై శానిటేషన్ పనులు చేయడం లేదని, లైట్లు వెలగడం లేదని, మురికి తుమ్మ చెట్లు పెరిగి రాత్రిపూట వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లైట్లు వెలగక చీకటిగా ఉండటంతో పాముల సంచారం పెరిగిందని, ప్రయాణికులు విషయసర్పాలతో ఆందోళన చెందుతున్నారని ఆయన గుర్తు చేశారు. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని, అధికారులు కార్యాలయానికే పరిమితమయ్యారని ఆయన ఆరోపించారు. వెంటనే లైట్లను రిపేర్ చేసి వెలిగించాలని, మురికి తుమ్మ చెట్టును కొట్టేసి శానిటేషన్ చేయాలని, ఊరికి దూరంగా ఉన్న 12వ వార్డు రాజనగరం గ్రామాన్ని మున్సిపాలిటి అధికారులు పూర్తిస్థాయిలో పట్టించుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. విలీన గ్రామాలైన మర్రికుంట, శ్రీనివాసపురం, నాగవరం, రాజనగరం, జంగమయపల్లి వార్డులను అభివృద్ధి చేయాలని ఐక్యవేదిక తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రామస్వామి, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, కురుమూర్తి, శివకుమార్, గుంట్ల వెంకటేష్, రాజు, కృష్ణయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రైతు సదస్సులు



**.చింతపల్లి, జూన్ 3 (నినాదం న్యూస్) :** రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వము పకడ్బందీగా ఏర్పాటుచేసిన భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా నేటి నుంచి ఈనెల 18 వరకు నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని నెలవలపల్లి, వర్కాల గ్రామాల్లో మంగళవారం ప్రారంభించారు. ఈ సదస్సులను ఉదయం 9. 00 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్నారు. నెలవలపల్లి గ్రామంలో తాసిల్దార్ రమాకాంత్ శర్మ, వర్కాల గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ ఎండి అర్షద్ ల ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. సజావుగా జరిగిన సదస్సుల సందర్భంగా తాసిల్దార్ రమాకాంత్ శర్మ మాట్లాడుతూ రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్కాల గ్రామంలో 24, నెలవలపల్లి గ్రామంలో 23 దరఖాస్తుల ను స్వీకరించినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సునీత, రామారావు, రెవిన్యూ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి

-ఆర్డీవో సూర్యనారాయణ



**.కోదాడ (రూరల్), జూన్ 3(నినాదం న్యూస్):** భూ సమస్యలను పరిష్కరించేందు కే ప్రభుత్వం భూభారతి చట్టం అమల్లోకి తెచ్చిందని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో సదస్సుల్లో అధికారులకు అందించాలన్నారు. అర్జీలు పెట్టుకున్న రైతుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. కోదాడ మండలం లో వారం రోజులపాటు గ్రామ గ్రామాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట తాసిల్దార్ వాజిద్ అలీ, ఆర్ ఐ లు రాజేష్, జగదీష్, నాయకులు ఇర్ల సీతారాంరెడ్డి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, ఇర్ల నారపరెడ్డి, బండి చిన్నకోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జైలు



**.కోదాడ,జూన్ 3(నినాదం న్యూస్):** మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోదాడ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారా యణ ముందు మంగళవారం హాజరు పరచగా నలుగురికి జైలు శిక్ష. ఒక్కొక్కరికి 2000/- జరిమానా మరొక వ్యక్తికి 2,000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోదాడ పట్టణ సీఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం... డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా పట్టుపడ్డారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తుల మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి 2,000 జరిమానాలతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అదేవిధంగా కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు మద్యం చేయించి వాహనాలు నడుపుతున్న క్రమంలో వారిని పట్టుకొని కోర్టులో హాజరపరచగా ఇద్దరికీ ?2,000 జరిమానాలతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్టు తెలిపారు మరొక వ్యక్తికి ?2,000 జరిమానా విధించినట్టు తెలియజేశారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది



**.చింతపల్లి, జూన్ 3 (నినాదం న్యూస్):** దేవరకొండ బస్ స్టేషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్లకు చెందిన సుబ్బారావు 30 వేల రూపాయల విలువైన మొబైల్ ను పోగొట్టుకున్నాడు. ఆర్టీసీ బస్ స్టేషన్ లో స్వీపర్ గా పనిచేస్తున్న ముత్తమ్మకు దొరక గా డిపో అధికారులకు అందజేసింది. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదు లు విచారణ జరిపి మంగళవారం బాధితునికి డిపో కార్యాలయంలో మొబైల్ అందజేశారు.

# మహోన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు..

ప్రతి ఒక్కరికి రెండు గేదెలు

సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన పనిలేదు

ఇందిరా డెయిరీ ఏర్పాటుపై అధికారులతో సమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం/మధిర, జూన్ 3 (నినాదం న్యూస్):** మధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని, అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్‌తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధితో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ట కార్యాచరణతో ముందుకువెళ్లాలని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ సమీక్షలో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యుఓ విజయలక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్య చూపు సజీవం..

నేత్రదానంతో ఇద్దరికి చూపు...

అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...

నేత్రాలను సేకరించిన ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రి ల్యాబ్ టెక్నీషియన్ సతీష్



**జమ్మికుంట, జూన్ 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన ఎలిమిళ్ళ పుల్లయ్య (86) వృద్ధాప్య కారణాల వలన మృతి చెందడం జరిగింది. వారి కుమారుడైన ఎలిమిళ్ళ రాజేంద్ర ప్రసాద్ సమాచారం మేరకు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో కరీంనగర్ ఎల్వీపి ల్యాబ్ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన, కుమారుడు కోడలు రాజేంద్ర ప్రసాద్, శ్రీవాణి, ఎలిమిళ్ళ. సంపత్‌కుమార్ రవళి, కూతుల్లు, అల్లుల్లు కొమురవెల్లి అనురాధ-రాజమౌళి, తాడిశెట్టి శోభా రాణి భర్త కీర్తిశేషులు రాములుకు. సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్, చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్‌లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళి బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి

శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలి

పనులకు అనువైన భూములను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని, జూన్ 3 (నినాదం న్యూస్) :** మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పను లకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధం గా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంగులురు శివారు వద్ద రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టే శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణా నికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి, మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్ & బీ మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంగులూరు శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెచ్చుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని సర్వేయర్లకు ఆదేశించారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయన వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

భూభారతి చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 3 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శెడు ప్రాథమిక పాఠశాలలో, కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహనా సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలం సైదాపూర్‌లో, అన్ని మండల కేంద్రాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ప్రజల నుండి భూ సమస్యల అర్జీలు స్వీకరించామని అన్నారు. ఆయా సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇదే విధంగా జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నా మని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఆసిఫ్ నగర్, దుర్శెడు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, తహసీల్దార్లు ఎన్.రాజేష్, ఆర్.వెంకటలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

డీఈఓ, డిఐఈఓలకు టియుడబ్ల్యూజే (ఐజేయు) వినతి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 3 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్య సంస్థల్లో ఉచిత విద్యను అందించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ, డిఐఈఓ లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రావు, సీనియర్ పాత్రికేయులు ఊషన్నలు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ఏడాది అందించే విధంగా ఈ ఏడాది కూడా ఉచిత విద్యను అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్యను కలిసి జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతో పాటు రాయితీతో కూడిన విద్యను అందించే విధంగా సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. అనంతరం ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి వినోద్ కుమార్‌ను కలిసి ప్రవేట్ జూనియర్ కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ బి.రాజు, వార్త స్టాఫ్ రిపోర్టర్ విజయ్, ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ టి.అరుణ్ రాజ్, ఎన్టీవీ అంజి, 99టివి నరసింహ రాజ్, బిగ్ టీవీ అరుణ్, దాచ హరీష్, ఉర్దూ రిపోర్టర్ కమల్, 6టివి ముక్తర్, ఎన్ ఎం టివి జియా, మన తెలంగాణ రిపోర్టర్ సురేష్, ఫోటో గ్రాఫర్ మహేష్ సింగ్‌లు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## శేఖర్ కమ్ములకు పెన్ బహూరించిన చిరు




దర్శకుడు శేఖర్ కమ్ములపై చిరంజీవి ప్రశంసలు కురిపించారు. ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. పెన్నును బహుమతిగా ఇచ్చారు. తాను ఇండస్ట్రీక్రి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా శేఖర్ కమ్ముల ఇటీవల చిరంజీవిని కలిసిన విషయం తెలిసిందే. కలలను వెంటాడితే విజయం తప్పకుండా మనల్ని ఫాలో అవుతుందని నమ్మకం ఇచ్చిన వ్యక్తి చిరంజీవి అని.. తన 25 ఏళ్ల ప్రయాణాన్ని ఆయన సమక్షంలో చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆ ఫొటోలనే ఇప్పుడు చిరు షేర్ చేశారు. మీలాంటి అభిమానులు ఉండడం నాకూ ఆనందమే. మీ ప్రస్థానానికి నేను స్ఫూర్తినిచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ల జర్నీలో నేనూ భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు సందేశాన్ని జోడిస్తూ ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిల్మ్ మేకింగ్‌లో మీ కంటూ ప్రత్యేకతను క్రియేట్ చేసుకున్నారు. మీరు ఇలాగే మరో 25 ఏళ్లు జనరంజకమైన సినిమాలు తీస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాను అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక సినిమాల విషయానికొస్తే.. చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో బిజీగా ఉన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' విడుదలకు సిద్ధంగా ఉంది. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మా అఖిల్ పెళ్లికి రండి...

చంద్రబాబును ఆహ్వానించిన నాగార్జున



అక్కినేని అఖిల్ పెళ్లి పీటలు ఎక్కే సమయం ఆసన్నమైంది. జూన్ 6న అఖిల్ ఏడడుగులు వేయబోతున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో నాగార్జున తన కుమారుడి వివాహానికి పలువురు సెలబ్రిటీలని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. ఇటీవల తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించిన నాగార్జున తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కలిసారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి తన చిన్న కొడుకు అఖిల్ వివాహానికి రావాల్సిందిగా చంద్రబాబును స్వయంగా ఆహ్వానించి వివాహ పత్రిక అందజేశారు. ఇక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని కూడా నాగార్జున ఆహ్వానించనున్నట్టు తెలుస్తుంది. గతేడాది నవంబర్ నెలలో అక్కినేని అఖిల్, జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో నిశ్చితార్థం జరగగా,ఆ విషయాన్ని నాగార్జున తన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. ఇక పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో వారి వివాహం జూన్ 6న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలోనే జరగనున్నట్లు సమాచారం. గతేడాది హీరో నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల వివాహం సైతం అదే స్టూడియోలో జరిగిన విషయం విదితమే. గతంలో అఖిల్.. శ్రియా భూపాల్ అనే యువతితో నిశ్చితార్థం జరుపుకున్నాడు. కాని పలు కారణాల వలన వారి బంధం పెళ్లి పీటల వరకు వెళ్లలేదు. ఇక కొన్నాళ్లుగా సింగిల్‌గా ఉన్న అఖిల్ జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. కొంతకాలంగా ప్రేమలో ఉన్న వీరిద్దరు ఇప్పుడు పెద్దల సమక్షంలో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. జైనబ్ ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్జీ కుమార్తె. ఇక అక్కినేని అఖిల్ కొన్నాళ్లుగా మంచి హిట్ కోసం ఎదురు చూస్తున్నారు. లెనిన్ చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

### 16న రాజాసాబ్ టీజర్ విడుదల

ప్రభాస్ అభిమానులకు ఇక పండగే. త్వరలోనే శుభవార్త అంటూ వార్తలు వస్తున్నాయి. కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' భారీ అంచనాల మధ్య రానున్నది. ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణ సంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా టీజర్ జూన్ 16న రానున్నట్లు తెలిపింది. అలాగే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ దర్శకుడు మారుతీ పోస్ట్ పెట్టారు. 'మీ అందరికీ ప్రామిస్ చేసినట్లే మీరు కోరుకున్నట్లు ప్రభాస్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూస్తారు. ఆరోజు అభిమానులకు పండగే. మీలో జోష్ నింపేందుకు మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి' అని క్యాప్షన్ పెట్టారు. మారుతి ప్రభాస్ కాంబోలో వస్తోన్న తొలి చిత్రమిది. తమన్ ఇప్పటికే ఈ సినిమాలో నాలుగు పాటలు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. వైవిధ్యమైన థీమ్స్‌తో వీటిని డిజైన్ చేసినట్లు వెల్లడించారు.





# కన్నప్ప ట్రైలర్ లాంచ్‌కు ప్రభాస్

విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప కోసం బాగానే కష్టపడుతున్నారు. వరుసగా ప్రమోషన్లు చేస్తున్నాడు. అయితే ఈ మూవీలో నటించిన బిగ్ స్టార్లు మాత్రం ఇప్పటి వరకు ప్రమోషన్లకు రాలేదు. కనీసం ఒక ప్రెస్ మీట్ కూడా వీరంతా కలిసి పెట్టలేదు. ప్రభాస్, అక్షయ్, మోహన్ లాల్, కాజల్ లలో ఒక్కరు వచ్చినా మూవీ బజ్ అమాంతం పెరుగుతుంది. అందులోనూ ప్రభాస్ రాక కోసం అంతా ఎదురు చూస్తున్నారు. చూస్తుంటే ఫ్యాన్స్ ముందుకు అతి త్వరలోనే ప్రభాస్ రాబోతున్నట్టు తెలుస్తోంది. ఈ వారం చివరలో కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఇండోర్‌లో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వేడుకకు ప్రభాస్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే తెలుగులో ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా నిర్వహిస్తున్నారు. జూన్ 17న భారీ ఎత్తున ఈవెంట్ చేస్తున్నారంట. ఒకవేళ ట్రైలర్ లాంచ్ కు రాకపోయినా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు కచ్చితంగా వస్తున్నాడంట ప్రభాస్. దీని కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ప్రభాస్ వచ్చిన తర్వాత మూవీపై బజ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అటు అక్షయ్ కుమార్ త్వరలోనే మీడియాతో మీట్ నిర్వహించబోతున్నాడు. అలాగే మోహన్ బాబు, మోహన్ లాల్ కలిసి కొచ్చిలో ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నారు. కాజల్ కూడా జాయిన్ అయ్యే ఛాన్స్ ఉంది. మొత్తానికి కన్నప్ప కోసం అందరూ బాగానే కష్టపడుతున్నారు.

# అందాల ఆరబోతపై నెటిజన్ల ట్రోల్

### ఘాటుగా సమాధానం ఇచ్చిన మాళవికా మోహనన్



ఈ రోజుల్లో అందాల ముద్దుగుమ్మలు గ్లామర్ షో చేయడం మనం చూస్తూనే ఉన్నాం. సినిమా ఆఫర్స్ తగ్గిన సమయంలో నిత్యం అందాలు ఆరబోస్తూ రచ్చ చేస్తున్నారు. అయితే గ్లామర్ షో సమయంలో కొందరు దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ ముద్దుగుమ్మని దారుణంగా ట్రోల్ చేయడంతో ఆమె ఇచ్చిన సమాధానం అందరిని ఆశ్చర్యపరిచింది. నేను ఒక్క దానినే అందాలు ఆరబోయడం లేదు.. మిగతా హీరోయిన్స్ కూడా అదే చేస్తున్నారంటూ కామెంట్ చేసింది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మలయాళం, తమిళం, తెలుగు చిత్రాల్లో నటిస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మాళవిక మోహనన్ నెటిజన్ల ట్రోల్స్‌కు గట్టిగా సమాధానం ఇచ్చింది.

2011లో మలయాళ సినిమా ద్వారా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఇప్పటివరకు 60పైనే సినిమాల్లో కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఈ భామ నటించిన రెండు మలయాళ చిత్రాలు తంకమణి , వన్స్ అపాన్ ఏ టైమ్ ఇన్ కొచ్చి విడుదలై మంచి గుర్తింపును తీసుకువచ్చాయి. వరుస సినిమా ఆఫర్స్‌తో ఫుల్ జోరులో ఉన్న ఈ ముద్దుగుమ్మ అందాల వడ్డింపులో ఏ మాత్రం కాంప్రమైజ్ కావడం లేదు. తరచు తన గ్లామర్ షోతో రచ్చ చేస్తూనే ఉంటుంది. అయితే దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్ చేశారు. అవకాశాల కోసమే మాళవిక అలా తన బాడీ చూపించుకుంటుందని కొందరు కామెంట్స్ చేశారు. దీని గురించి తాజాగా స్పందించిన మాళవిక మోనన్.. నేను ఎప్పుడు కూడా ఛాన్స్‌ల కోసం గ్లామర్ షో చేయలేదు. అయిన అందాలు చూపించడంలో తప్పేంటి. మలయాళ చిత్రాలలో ఎక్స్‌పోజ్ చేసే ఛాన్స్ ఉండదు. తెలుగు, తమిళ భాషలలోనే అలా నటించవచ్చు. ముఖం చూపించకుండా సోషల్ మీడియాలో నా గురించి రాసే వారిని నేను పట్టించుకోను. అయిన నేను ఒక్క దానినే గ్లామర్ ఫొటోలు షేర్ చేయడం లేదు, చాలా మంది హీరోయిన్స్ అలానే చేస్తున్నారు అని పేర్కొంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741